REGD: NO. H. 18 విడిప్రతి 0-20 పై. 8-1-65 శుక్రవారం

ఉదయాదిత్య

నంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

నంపుటి 37] నంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [నంచిక 2



రవి ఫిలింస్‌వారి 'ఉక్కు-మనిషి' లో హిందీతార నిక్కీ.

చెర్వుగర్భంభూములసాగు

పట్టాలివ్వడమో, తొలగించడమో- ఏదో ఒకటి వెంటనేజరుగుతుందని రివిన్యూ మంత్రి

నెల్లూరుజిల్లాలో శ్రీ రామచంద్రారెడ్డిగారి పర్యటన



రెండు రోజుల పర్యటనానంతరం, రివిన్యూమంత్రి, 4 తేది వుదయం నెల్లూరులో, తన నందర్శనంలో ప్రజలుచేసిన విజ్ఞప్తులను, కోర్కెలనుగూర్చి కలెక్టరుగారిని దగ్గరపెట్టుకొని, వివిధ శాఖాధికార్లతో, విడివిడిగా చర్చలు జరిపారు. ఇంతవరకు జరుగుతున్నట్లుగా, అందరు మంత్రులవలె, స్వాగతపత్రాలను తీసుకొని చెత్తబుట్టలలో వేయడం, విజ్ఞప్తులను ఒక చెవితోవింటూ ఇంకోచెవినుండి బయటకు వంపడంకాకుండా, శ్రీ రామచంద్రారెడ్డి గారు వివిధప్రదేశాలలోప్రజలు, ప్రజాప్రతినిధులు చెప్పినవన్నీ ఒక కాగితంమీద వ్రాసుకొని, ఆకాగితం దగ్గరపెట్టుకొని, ఒక్కొవిషయ పరిష్కారాన్నిగూర్చి ఆయా శాఖాధికార్లతో ఓపికగా, సావకాశంగా చర్చించారు. అధికార్లతో చర్చలు పూర్తి అయిన పిమ్మట, పత్రికలవారిని కలసుకున్నారు.

చెరువుగర్భం భూములసాగు, వాటిపై విధించిన పెనాల్టీలు, వాటివసూలుకై జరిగిన ప్రైవేటజప్తులనుగూర్చిచెప్తూ; తామువధించెడ్డే అపరాధం విధించామని, ఇంకో మంత్రి (వారిపేరుకూడా చెప్పారు) ఇరవై రెట్లు విధించమన్నారని శ్రీ రామచంద్రా రెడ్డిగారన్నారు. పెన్న ప్రవాహం నమ్మకం లేనివని, అందువల్ల చెరువులుండడం అవసరమని, కావున చెరువు ఆక్రమణలను అనుమతించబోమని వారన్నారు. చెరువుగర్భం భూములు ఎఫ్. బి. ఎల్. కు లోపల వుండేది, పైనవుండేది వదిలేలింది నివేదికతయారుచేయవలసిందిగా పి. డబ్ల్యు. డి. అధికార్లను అదేశించామని, వారితో సహకరించవలసిందిగా రివిన్యూ ఇన్‌స్పెక్టర్లను కోరామని, వారినివేదిక వదిహేనురోజుల్లో తయారుకాగలదని; అనివేదిక వచ్చినతర్వాత ఎఫ్. బి. ఎల్. కు పైనవుండే ఆక్రమణలన్నిటికీ వట్టాలిచ్చి వేయగలమని, లోపలవుండే భూముల నుండి ఆక్రమణదార్లను తొలగించివేయగలమని, ఈవని వెంటనే జరిగిపోగలదని రివిన్యూమంత్రి ఖచ్చితంగా చెప్పివేశారు.

పి. డబ్ల్యు. డి. అధికార్ల నివేదికతయారయ్యేటప్పటికి పదిహేను రోజులకుపైగా వడుతుంది కాబట్టి, మొలగొలుకు కోతలు ఈలోగానే జరగవలసి వుంటుంది కాబట్టి, ఇప్పటికి జరిగిన జప్తులు విమవుతవి అని వత్రికా విలేఖరులు మంత్రిగారిని ప్రశ్నించారు. జప్తుచేసినంతమాత్రాన కోనుకోకుండా వుంటారా అనే భావంలో రివిన్యూ మంత్రినమాధానమిచ్చారు. ప్రక్కనేవున్న కలెక్టరుగారు, జిల్లా అధికారిగా వూరుకుండడం బాగుండదని కాబోలు, జప్తుచేసిన ప్రైర్లను ఎట్లా కోనుకోనిస్తాం అనిఅన్నారు. ఈచర్చ అంతటితో ఆగింది. కాని తర్వాత మాకు తెలియడంలో, జప్తుచేసిన ప్రైర్ల కోతను అధికార్లు నిరోధించకుండా కలెక్టరుకు చెప్పిపోగలరని తెలిసింది. ఆజీవణ లేనివాటికి వట్టాలివ్వడమో, మిగతావాటి నుండి సాగుదార్లను తొలగించడమో జరిగినప్పుడు, యిప్పుడు విధించబడివున్న అపరాధాలు ఏమవుతాయో తెలియలేదు.

పెనాల్టీలు విధింపబడివున్న ఆక్రమణ భూములు కేవలం చెరువుగర్భాలకు నంబంధించినవే కాదని, ఆజీవణలేని యితర ఆక్రమణలపైకూడా విధించబడి

—కొరవ 7.వ పేజీలో

ఆక్రమణలస్వభావం తేలినతర్వాత పెనాల్టీలవిషయంలో నిర్ణయం

వలుకుబడి కలవారుకాబట్టి నెల్లూరు మండలీయులు అదృష్టం పండినట్లేనా?

శ్రీ రామచంద్రారెడ్డిగారి పర్యటన జిల్లాలో అలజడికరంగావున్న ఆక్రమణలు-పెనాల్టీలు-ప్రైర్లజప్తు నమయంలో పీర్చాపైంది. అందువల్లనే వారి కార్యక్రమం కూడా భూములులేని పేదల నమావేశంతో ప్రారంభమైంది. దాలనంవత్సరాలుగా అన్యాన్యాయాన్ని, అణచివేతలో వుండిన అట్టడుగు లేబరులీడరు శ్రీ లేబూరు దంద్రారెడ్డి, తిరుగా రంగప్రవేశంచేసి, ఒకపెద్ద పేద వ్యవసాయదార్ల నమావేశాన్ని ఏర్పాటు చేశారు. చెరువులు, బంజరు ఆక్రమణదార్లను పెద్దనంఖ్యలో చేర్చారు. వారి నమస్యలను, వారి ఆందోళనను రివిన్యూమంత్రిగారి మనస్సుకు వట్టేట్టు చేశారు.

తర్వాత రెండురోజులు రివిన్యూమంత్రి కోవూరు, కావలి, విజమూరు, ఉదయగిరి, కనిగిరి, కందుకూరు, గూడూరు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 2 తేది పిరికోటి శ్రీ వి. సి. నుబ్బారెడ్డిగారుకూడా వర్యటించారు. ఈ కార్యక్రమానికంతా జంట నాయకులు శ్రీ ఆనం నంజీవరెడ్డి, శ్రీ నల్లవరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారలు అధ్వర్యం వహించి నిర్వహించారు.

తిమ్మారెడ్డి కాంగ్రెస్ అపకారట!

1 తేది నెల్లూరులో రివిన్యూ మంత్రి పాల్గొన్న వ్యవసాయకూలీ కాంగ్రెస్‌నభలో వుపన్యసిస్తూ శ్రీ ఆనం వెంకటరెడ్డి, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ తిమ్మారెడ్డిగారిని గూర్చి యిలా అన్నాడు-

"ప్రజల్లో చీవ్ పావులారిటీని నంపాదించడంకోనం అరాచకాన్ని రెచ్చకొట్టేవిధంగా బహిరంగంగా ప్రనంగిస్తూ, బాధ్యతగల తిమ్మారెడ్డి, ప్రభుత్వాన్ని బాధ్యతారహితంగా విమర్శించడంద్వారా కాంగ్రెస్‌నంస్థకే అపకారిగా వ్యవహరిస్తున్నారు"

ప్రదేశ్ కాంగ్రెస్‌అధ్యక్షుణ్ణి ఇంత తీవ్రంగా విమర్శించవలసిన కారణా లేమో తెలియదు.

మా మిత్రులకు - అభిమానులకు,
ఖాతాదారులకు

*** సంక్రాంతికి ***

మా హృదయపూర్వక
శుభాకాంక్షలు తెలుపుచున్నాము

* * * * * *

మీ వారు

పూర్ణా బిస్కట్ ఫ్యాక్టరీ

సుబేదారుపేట—నెల్లూరు

*** సంక్రాంతికి ***

ప్రత్యేకమైన సరికొత్త రకములు

శ్రీ సీతాలక్ష్మి హాల్

Phone : 568.

ట్రంకురోడ్డు (నర్మలకాపీ ఎదురుగా) నెల్లూరు

మా వద్ద జెనారన్ - కంచి - కతాన పట్టుచీరలు,
మెట్రోన ప్రింట్సు - బటిక్ ప్రింట్సు - హాలివుడ్
ప్రింట్సు - టిరోసిల్ ప్యారాగన ప్రింట్సు -
సిల్కుచీరలు

ఇంకా పలురకములు వచ్చియున్నవి

మీరు దయచేసి విచ్చేయవలసినదిగా కోరుచున్నాము.

గ్యారంటీ శిక్షణ! మంచి పలితములు!!

15 సంవత్సరాల దీర్ఘ ట్యుటోరియల్ అనుభవముతో నడుపబడుచున్న

శ్రీ వాణీ ట్యుటోరియల్ కాలేజి

51, మంచిపాలు - ఆచారివీధి,

నెల్లూరు

లో ఉత్తమ శిక్షణకై తక్షణం చేరండి.

ఈ సెప్టెంబరు - అక్టోబరు పరీక్షలలో తప్పిన

P. U. C., 7 వ ఫారం,

S. S. L. C., మెట్రిక్

విద్యార్థులు మా అనుభవముతో కూడిన అత్యుత్తమ శిక్షణను పొంది - యీ మార్చి పరీక్షలలో నిస్సందేహముగా విజయము పొందగలరు - ఈ సంవత్సరము వృథా చేయనవసరము లేదు.

హాస్టల్ - లాబొరేటరీలు గలవు.

బాలికలకు ప్రత్యేక తరగతులు.

Join at once for Sure Success.

డి. శ్రీనివాసరావు,
డైరెక్టరు.

డి. వెంకట్రావు, ఎం. ఎ.,
ప్రిన్సిపాల్.

కాకినాడ డి॥ ము॥ కోర్టులో

O. S. No. 21 of 1963.
E. P. No. 878 of 1964.

అన్నంరెడ్డి నారాయణమ్మ వగైరా
—డిక్రీహోల్డర్లు - వాదులు.

అన్నంరెడ్డి అప్పలస్వామి
—జె. డెట్టరు - ప్రతివాది.

ఈ నెంబరు డిక్రీబాకీక్రింద ప్రతివాది తాలూకు దిగువ ఆస్తి ఇస్తియారు షరతులకు లోబడి 19-1-65 తేదిన వదరు కోర్టులో పగలు 11 గం॥ లగాయతు వేలం కాబడును.

ఆస్తివివరం:- తూర్పు గోదావరి డి॥ తుని తాలూకా, తుని సబురిజిస్ట్రారులో చేరిన కొత్త నందూరు గ్రామం తాలూకు.

(1) జి. మెర్క, పట్టా నెం. 33 రు, సర్వే నెం. 356/2 రు, యె 8-06 ట్లలో పుత్తరం వయిపు యె 1-06 సెంట్లు. వాది కిమ్మతు రూ. 600/- లు. అమీనా కిమ్మతు రూ. 848/- లు.

(2) డిటో పట్టా సర్వే నెం. 383/3 రు, యె 0-14 ట్లు. వాదికిమ్మతు రు. 90/- లు. అమీనా కిమ్మతు రూ. 122/- లు.

(3) డిటో పట్టా సర్వే నెం. 383/4 రు, యె 2-31 ట్లు. వాదికిమ్మతు రు. 2000/- అమీనాకిమ్మతు రు. 2079/-

(4) డిటో పల్లం సర్వే నెం. 379/1 రు, యె 1-73 ట్లు. వాదికిమ్మతు రు. 3480/- అమీనాకిమ్మతు రు. 3860/-

—కుల్లు:- యె 5-24 సెంట్లు.

వదరు 1 to 4 అయిటములు భూములు అందలి నానావిధ ఫలవృక్షములు సహా.

—పద్మమాని వెంకటరమణ,
వాదు అడ్వకేటు.

బాపట్ల డి॥ ము॥ కోర్టులో

O. P. No. 50 of 1964.

(1) L. E. J. క్రిస్టాపరు (2) L B J. క్రిస్టాపరు - మైనరు తల్లి లింగం భాగ్యమ్మ ... —పిటీషనర్లు.

(1) L. స్టైపెన్ (వరఫ్) సోమయ్య (2) L. S. చంద్రకాంతయ్య—రెస్పాండెంట్లు.

వదరకా రైల్వేవారు పిటీషనర్లకు చెల్లించ వలసిన లేట్ L. డేవిడ్ గా॥ ప్రావిడెంటు ఫండు మొత్తం రూ. 3597-52 మైనరుకు సక్సెషన్ సర్టిఫికెట్టు ఇప్పించమని పిటీషన్ దాఖలు చేయగా రెస్పాండెంట్లకు నోటీసుల నిమిత్తం 20-1-65 తేదికి వాయిదా వేసినారుగాన, రెస్పాండెంట్లు వాయిదారోజున పై కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెయును.

—వి. సీతారామారావు-అడ్వకేటు.

వచ్చేవారం పత్రికరాదు

సంక్రాంతి శెలవుల మూలంగా 15-1-65 తేదిగల 'జమీన్ రైతు' వెలువడదు. 22-1-65 తేదిగల పత్రిక ఎప్పటివలె రాగలదు. —మేనేజరు, జ. రై.

జమీన్ రైతు

శ్రీ క్రోధి నామ పుష్య శుద్ధ పంచమి

శుక్రవారం 8-1-1965

ఆక్రమణలు: అపరాధాలు

ప్రభుత్వభూములు, ముఖ్యంగా చెరువు గర్భాల ఆక్రమణ, సాగు; దానిపై పదిరెట్ల పెనాల్టీలవిధింపు; పైస్థలప్తు-మున్నగునవన్నీ నెల్లూరుజిల్లాలో అలజడిని కలిగిస్తున్నవి. ఇంతవరకు కేవలం కమ్యూనిస్టులసమస్యగావున్న ఈ ఆక్రమణలు-అపరాధాలు, కాంగ్రెస్ దృష్టిని కూడా ఆకర్షించి, సానుభూతిపూర్వకమైన పరిష్కారానికి ఎదురు చూస్తున్నవి. మొన్న రివిన్యూమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డిగారు నెల్లూరుకు వచ్చినపుడు ఈ పేదసాగుదార్ల పక్షంగా స్థానిక కాంగ్రెస్‌నాయకులు గట్టిగా వాదించారు; వారికి సహాయపడవలసిందిగా అభ్యర్థించారు. ఇలాంటివిషయాల్లో కమ్యూనిస్టులది ప్రదర్శనాడంబరంతప్ప, అసలు ఫలితం పూజ్యంగా వుంటుంది. కాంగ్రెస్ ప్రమేయం సత్ఫలితాన్ని కలిగిస్తుందికాని, ప్రచారం లోపిస్తుంది. ఈసారి జిల్లా కాంగ్రెస్‌నాయకులు దీటిరెంటినీ సాధించగలిగారు. పేద వ్యవసాయదార్లకు సంబంధించిన సమస్యను కూడా చేపట్టి, వారికి సహాయంచేస్తున్న జిల్లాకాంగ్రెస్ నాయకులు నిజంగా అభినందనీయులు.

ఈ ఆక్రమణలు– అవి చెరువులలోకాని, గుంటలలోకాని, రోడ్డుపోరంపోకులలో కాని– ఈరోజు ఒక్కసారిగా జరిగినవి కావు. గ్రోమోర్‌ఫుడ్ పేరుతో ప్రారంభమై, యుద్ధకాలంలో పరాయిప్రభుత్వంచే ప్రోత్సహించబడి, కాంగ్రెస్‌ప్రభుత్వంచే యిన్నిసంవత్సరాలూ సహించబడి, గట్టిగా పాతుకొనిపోయిన హక్కుభుక్తాలకు సంబంధించిన సమస్యయిది. ఆక్రమణ అక్రమమో, సక్రమమో, ఈ ప్రభుత్వబంజర్లకు సంబంధించి యిన్నేళ్ళుగా యెన్నో లావాదేవీలు జరిగాయి. భూములు పట్టామాగాణీవలె తీర్పబడినాయి; ఎందరో చేతులుమారాయి; వేల వేల ధరలు పలికాయి; ఎన్నోకుటుంబాలకు అన్నం పెడ్తున్నాయి. అలాంటి ఆక్రమణలమీద మనప్రభుత్వం ఒక్కసారి యుద్ధం ప్రకటిస్తే, అది యెంత అలజడికి దారితీస్తుంది? ఎంతమందిని క్రుంగదీస్తుంది? ప్రభుత్వ వ్యతిరేకులకు యెంతగా ఆస్కారం కల్గిస్తుంది?– ఆలోచించండి.

రివిన్యూమంత్రిగారు ఈసమస్యను చక్కగా గ్రహించారు. పేదలకు సహాయపడవలసిన అవసరాన్నికూడా గమనించారు. అయితే, పెన్నానదిప్రవాహం నమ్మకం లేనిదికాబట్టి, వ్యవసాయానికి చెరువులు చాల అవసరమని, అందువల్ల ఎఫ్. టి. ఎల్. కు లోపలవుండే సాగును నమ్మతించలేమని, మిగిలినవి పట్టాలకివ్వ బడుతవని శ్రీ రామచంద్రారెడ్డిగారు చెప్పారు. వీరి యీ వైఖరి సముచితమైనదని వేరుగా చెప్పనవసరంలేదు. ఏ మంత్రీ యింతకంటే న్యాయంగా యీ సమస్యను పరిశీలించలేడు, ఇంతకంటే వుత్తమమైన పరిష్కారాన్ని సూచించలేడు.

అయితే వున్న చెరువులన్నీ వుపయోగకరం కాదు. కొన్ని చాల అవసరంకావచ్చు; కొన్నిఅనవసరమై, ఈపాటికేమాగాణిగా మారిపోయివుండవచ్చు. అదీగాక ఎఫ్. టి. ఎల్. లోపలవున్న భూములేవి, పైనవున్న భూములేవి అనేదికూడా లెక్కలనుబట్టి నిర్ణయించతగినదికాదు. ప్రత్యక్షంగాచూచి నిర్ణయించవలసివుంటుంది. సాంకేతికంగా ఎఫ్. టి. ఎల్. లోపలవున్నా, వుపయోగకరంకానివి యెన్నోవుంటవి; అలాంటివాటి సాగువల్ల కలిగే నష్టమేమీలేదు. అందువల్ల యీ లెవల్సుతీయడంలోకాని, సాగుచేసివున్న భూములు ఆక్షేపణీయమైనివా, కాదా అని నిర్ణయించడంలోకాని సానుభూతిపూర్వకమైన, సహాయదృక్పథం అవసరం. క్రిందిఅధికార్లుకాని, ప్రభుత్వంకాని ఈ వైఖరినే అవలంబించగలదని ఆశిస్తాము.

ఇక ప్రస్తుతం ఈ భూములపై పెనాల్టీల విధింపు చాలదారుణంగావున్నది. ఎకరాకు రెండువందలరూపాయలు అపరాధం విధిస్తే చెల్లించగలవాడెవడు? ఈ అపరాధం వసూలుకు పైర్లు జప్తుచేయడం ఎంత ఘోరం? ఇవి వసూలవుతాయా? జప్తులు అమలు జరుగుతాయా? ఇలాంటి కఠిన చర్యలద్వారా ప్రభుత్వం అలజడిని, అసంతృప్తిని కోరితెచ్చుకోవడంతప్ప, మరే విధంగానైనా ప్రయోజనముంటుందా? ప్రభుత్వం ఎటూ ఆక్షేపణీయమైన ఆక్రమణలను తొలగించి; అనాక్షేపణీయమైన భూములకు పట్టాలిచ్చివేయదలచిందికాబట్టి–ఈ పెనాల్టీల విషయంలోను, జప్తుల విషయంలోను వుదారంగా, విశాలహృదయంతో వ్యవహరించవలసిందిగా కోరుతున్నాము.

ఈ చెరువుగర్భాలు, బంజర్లు, అనాధీనాల ఆక్రమణకు సంబంధించి–ఈ సమస్య యికముందు తలెత్తకుండా, శాశ్వతంగా పరిష్కరించి వేయవలసిందని; ఇకముందైనా ఆక్షేపణీయమైన ఆక్రమణల విషయంలో ప్రారంభంలోనే కఠినంగా, నిర్దాక్షిణ్యంగా వ్యవహరించి, తర్వాత నేటివలె అదొక సమస్యకాకుండా చేయవలసిందని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము.

——

ఈవారం విశేషాలు

మనంవట్టి అమాయకులం. పాకిస్థాన్ అధ్యక్షఎన్నికల్లో మిస్ ఫతిమా జిన్నా ఎన్నికకావచ్చుననీ, ఆమె యెన్నికైతేనైనా కొంత బాగుంటుందేమోననీ మనలో కొంతమందిమి లోలోన అనుకొన్నమాట నిజం కావచ్చుకాని కడకు విజ్ఞుల అంచనా ప్రకారమే అయూబ్‌ఖానుగారే ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల సందర్భంగా అక్కడజరిగిన, జరుగుతున్న కొట్లాటలు, అల్లర్లు, కాల్పులు చూస్తున్నాంగదా. ఆయన పాకిస్థానులో తయారుచేసింది యెట్లాంటి ప్రజాస్వామ్యమనుకొన్నారు? అయినా ఫతిమాకు ఆ బేసిక్‌డెమాక్రట్లలోనే 36 శాతం వోట్లు లభించాయంటే అయూబ్‌ఖానుకు పాకిస్థానులో యెంతటి సంపూర్ణమైనబలం వున్నదో కొంతైనా వూహించుకోవచ్చు. ఎట్లయితేనేం ఇప్పట్లో ఇండో–పాక్ సమస్యలు సవ్యంగా పరిష్కారమవుతాయా? ఆయన మనపైచేసే దుర్మార్గపు ప్రచారం తగ్గుతుందా? అంతే ఎందుకు తగ్గుతుంది? ఇంకా ఎక్కువే అవుతుంది - అని సమాధానం చెప్పుకోవాల్సి వుంటుంది.

• • •

అమెరికాను సందర్శించవల్సిందిగా రష్యన్ నాయకులకు ప్రెసిడెంట్ జాన్సన్ వారి ఆహ్వానంపంపారు. జాన్సన్ మొన్న ఆగ్నేయాసియాకు కమ్యూనిస్టు ప్రమాదాన్ని గూర్చిప్రస్తావిస్తూ, ఆసియన్, యూరపియన్ కమ్యూనిజమ్‌ల మధ్యగల తేడాను పేర్కొన్నారు. ఈ ప్రస్తావన చైనా విస్తరణ కాంక్షను దృష్టిలోవుంచుకొని అన్నమాటేనా? ఇప్పుడు రష్యన్ నాయకులను అమెరికా యీ విధంగా ఆహ్వానించడంలో అర్థం విషయజ్ఞులకు తట్టడంలేదా? రష్యన్ నాయకులుకూడా మన ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రి ఆహ్వానాన్ని అంగీకరించినట్లుగానే జాన్సన్ ఆహ్వానాన్నీ అంగీకరించి యీ రెండుదేశాల్లో పర్యటిస్తారా?



పాకిస్థాన్ అధ్యక్షుడుగా ఎన్నికైన అయూబ్ ఖాన్



అయూబ్ నిరంకుశాధికారాన్ని కాదనూహించి, ఓడిపోయిన అయూబ్ ప్రత్యర్థి జిన్నా సోదరి

• • •

ఇండొనీషియా తిక్కమరీ తారస్థాయిని చేరుకున్నది. మలేషియాకు భద్రతా సంఘంలో సభ్యత్వంకల్పించినందుకు – ఐక్యరాజ్యసమితినుంచి మేము తప్పుకొంటున్నాం–అని బెదిరించడానికి పూనుకొన్నది ఇండొనీషియా. ఇండొనీషియాకు డచ్ వారికీమధ్య యుద్ధవాతావరణాన్ని తగ్గించి, ఇండొనీషియాకు వేగంగా స్వాతంత్ర్యాన్ని యిప్పించిన భద్రతాసమితి పైననా ఇండొనీషియా బెదిరింపులు? ఇంతకూ రష్యా అంగీకారంతోనేకదా మలేషియాకు యీ సభ్యత్వం ప్రాప్తించింది. మరి అట్లాంటప్పుడు ఇండొనీషియా యింత అనాగరికంగా అరవడమెందుకు? ప్రక్కనున్న చైనా తత్వం బాగావంటపట్టిందేమో బహుశః. గతంలో పోర్చుగల్, బెల్జియం, ఫ్రాన్సు, రష్యాలు సమితిలో యిట్లాంటి బెదిరింపులే చేయకపోలేదు. మరుక్షణమే జ్ఞానోదయాన్నిపొంది బెదిరించడంమానారు. ఇండొనీషియాసోదరులకుకూడాజ్ఞానోదయమై ప్రపంచాభిప్రాయాన్ని మన్నించే నాగరికధోరణి అలవడగలదని ఆశిద్దాం.

• • •

కేరళలో ఎన్నికలు ఫిబ్రవరి 15 తేదిన గాకుండా మార్చి మొదటివారంలో జరుగుతాయట. ఇందుకు సంబంధించి పరిపాలనా నిర్వహణలో కొన్నిచిక్కులున్నవని ఆ గవర్నరుచేసిన సూచననుసరించి యీ వాయిదా జరిగినట్లున్నది. మనంకూడా మరికొంత తాపీగా అందనాలు వేసుకోవచ్చు.

• • •

కేంద్ర ప్రభుత్వోద్యోగులకు జీతాలు (కరువుభత్యం) పెంచారు. మంచిదే. ఈ అదనపు జీతాలు మొన్న అక్టోబరునుంచి వర్తింపజేశారుకూడా. మరీ మంచిదే. 21 లక్షలమంది వుద్యోగస్తులకు యీ అదనపు జీతభత్యాలు లభ్యమవుతాయి. ఏటా అదనంగా మరో 30 కోట్ల రూపాయలు కేంద్రానికి ఖర్చవుతుంది. రు. 110 లోపు జీతం వచ్చేవారికి రు. 20-50 పై నుండి 28 రూపాయలకు పెంచారు. 150 లోపు జీతగాళ్లకు రు. 25-50 పైనుండి 42 రూపాయలు పెంచారు. 210 లోపువారికి 42 నుంచి 54 కు పెంచారు. ఇట్లా పెంచుకుంటూ 400–600 లోపువారికి 20 రూపాయల నుంచి 70 రూపాయలకు పెంచారు. పై తరగతివారికి ఇంత యెక్కువగా పెంచడంఅవసరమా? అదీగాక యేటా అదనంగా 30 కోట్ల చొప్పున యీ వుద్యోగులకు పెట్టించేదానికన్నా మరేదైనా పారిశ్రామిక, వాణిజ్యరంగాల్లో వినియోగించి, వుత్పత్తిని పెంపుదలచేసుకొని ద్రవ్యోల్బణపు వత్తిడిని తగ్గించుకోవచ్చునని కొందరువాదిస్తున్నారు. అంతా బాగానేవుందికాని కేంద్రంపాటికి కేంద్రం జీతాలు పెంచుకుంటూపోతే రాష్ట్రోద్యోగుల పరిస్థితి యేమికావాలి? కేంద్రంనుంచి వారికేద్వారానైనా ముట్ట

—కొరవ 12-వ పేజీలో

మీ కొలతలలో – కోరిన దుస్తులు

సంక్రాంతి పండుగకు

అన్నీ కొత్తరకాలే –

ఫోన్: 444.

సిటీ డ్రెసెస్

ట్రంకురోడ్డు — నెల్లూరు

ప్రపంచం లోకసంచారి

నూత్న వత్సర శుభారంభం

వియ్యానికైనా, కయ్యానికైనా నమస్కారములు కావలెను. ఇది అక్షరాలా నిజం. ఇందుకు పాశ్చాత్యం నూత్ననంవత్సర శుభారంభం.

అమెరికా అధ్యక్షుడు రష్యా ముఖ్యునికి పంపిన నూత్ననంవత్సర సందేశంలో ప్రపంచానికి ఆశాజ్యోతి అధికమైనది. దీనికితోడుగా, దక్షిణవియత్నాం రంగమందలి వ్యవహారకాండను అమెరికా నూత్నంగా నమీక్షించే విధానం, కాంగోలో ఆరాస ద్వారా పరిష్కారానికి అమెరికా ఒడంబడినైనం ఎన్నదగిన సంఘటనలు.

ఇకపోతే క్యూబా ఒకటున్నది. ఎర్ర చైనాను అదుపులోవుంచే నిమిత్తం పసిఫిక్‌లో అమెరికా వుంచిన అణ్వస్త్ర బలాంతర్గామి సమస్య ఇంకొకటున్నది. ఇండోనిషియా-మలేషియా పేచీ ఒకటున్నది.

• • •

కయ్యం వదలి విద్యమందాం రమ్మని స్పష్టంగా తానున్ కోసిగిన 'కాయి'ని పిలిచినాడు – గత్యంతరంలేదు గనక. అంటే? అందులోనే వున్నది మర్మమంతా.

ప్రపంచంలో వ్యక్తులను లేక బృందాలను లేక రాజ్యాలను (వ్యక్తి సమూహాలను) ప్రేరేపించేవి రెండు శక్తులుః స్పర్ధ-మైత్రి. మానవుడు సంఘోపజీవిగనక సహకారం లేనిది మనలేడు. అందువలన మైత్రికి ప్రాముఖ్యం కలిగింది. మహాత్ములు, లోకోద్ధారకులు దానినే అతిశయంగా మనకందించినప్పటికీ మనం మర్త్యజీవకాశమున్నవ్యక్తులు లోజనం చేసి కూర్చోరు. మానవం విరసిస్తుంది.

నంపూర్ణంగా ఆ మహాత్ముని ఆర్థిక-సామాజిక-రాజకీయ తత్వాన్ని అనుసరించి ఈ ప్రపంచం యివ్వటికో నడవడం అనంభవం. ఎవ్వటికైనా నడుస్తుందా అనే విషయం ఎవరైనా ప్రశ్న చెయ్యగలిగిందే గాని మా లోంట్లు సాహసించి పీమి అనలారు. ఐనప్పటికీ మహాత్ముని మైత్రి నందేశం-అహింసా పరమోధర్మః అన్నట్టి బుద్ధవచన వునఃప్రవచనం – తక్షణమే అనుసరించవదగినవైనవి. ఇవి ఆదర్శాలు కావు;అవసరాలైనవి. ఎందుచేతనంటారా, వినండి.

రష్యా చలుకుబడిలోకి తూర్పుయూరప్ వగైరా సీమల ప్రజల విమోచనంకోసం అమెరికా స్పర్ధసాగించింది. అమెరికా చలుకుబడిలోని లాటిన్ అమెరికా సీమల ప్రజల విమోచనంకోసం రష్యా స్పర్ధ సాగించింది. ఈ స్పర్ధలలో పరమార్థంతో బాటుగా స్వార్థం లేకపోలేదు. ఎదటి శక్తి



ఐక్యరాజ్యసమితినుండి తెగతెంపులజేసుకున్న ఇండొనిషియాను దారికితెచ్చి, మలేషియా యుద్ధాన్ని నివారించగల సమర్థుడు, ఐక్యరాజ్యసమితి కార్యదర్శి

శ్రీ యూ థాంట్

స్పర్ధతో సాధింపు నారంభించిన అగ్ర రాజ్యాలకు మైత్రితో పని కలిగింది!

శారీరకంగా కోశ్కెలు పెరుగుతవి. అవికాసాన్ని పొందడంలో కోశ్కెలను పెంచుకోవడంలో ఎవరివారితో పోరు వడక తవ్వడంలేదు. ఈ పోరాటాన్ని అర్థంజేసుకుని, అందరి కోశ్కెలు తీరే మార్గాన లో కాన్ని నడిపించి, స్పర్ధను తగ్గించి, మైత్రిని పెంచడం నేటి మానవ కోటి హితైషుల కర్తవ్యం. అదియే గాంధీ బోధ.

మొత్తం ప్రాబల్యాన్ని తగ్గించి తన ప్రపంచ ప్రాబల్యాన్ని (చలుకుబడిని) అధికం చేసుకోవలెననే తాపత్రయం లేకపోలేదు. కడకు ఈ మిశ్రమవిధానం సఫలంకాలేదని ఉభయులు గ్రహించారు.

ఉదాహరణానికి హంగరీ విప్లవాన్ని అమెరికా నెగ్గించలేకపోయినది. క్యూబా విప్లవాన్ని యివ్వటికి నిర్భయంగా రష్యా జేయలేకున్నది. ప్రపంచయుద్ధ భీతివలన హంగరీ దిమోచనానికి అమెరికా పూనుకోలేదు, ఆ కారణంవలనే రష్యా క్యూబా నుంచి తన మారణాస్త్రాలను పునఃసంహరించుకున్నది.

ఇంతలో మూడవప్రపంచం ప్రాకవచ్చింది. ఇందులో ఉభయులకు యిష్టులైన యుగోస్లావియా, ఇండియావంటి రాజ్యాలు చేరివున్నవి. అలీనవిధానాన్ని అధికంగా వాంఛించేసీమలసంఖ్య ఇందులో అధికంగావున్నది. ఇవన్నీ వృద్ధికివచ్చే దేశాలు. సాయం పొందవలసిన – పొందదగినరాజ్యాలు. పోటాపోటీలుపడి అగ్రరాజ్యాలు రెండూ ఈ సీమలను అర్థికంగా ఉద్ధరించవలెను. కల్యాణకార్యక్రమంలో ఎంత పోటీవచ్చినా ప్రమాదంలేదు. విపరీతది, సాయంపొందే రాజ్యాలకు, ఉభయతారకం అవుతుంది. కాగా సాయంచేసే రాజ్యాలు దస్తావేజుల ద్వారాగారున్నా, ఆచరణలో ఒక అగ్రిమెంటుకురాకతప్పదు. ఇండియా అందుకు నమూనా.

—కొరవ 10 వ పేజీలో

లెఫ్టిస్టులు మార్క్సిస్టులా?

చైనా పార్టీవారిని బట్టి బందింది నందుకు ప్రతిపక్షాల నాయకులనేకులు హర్షాన్ని వెల్లడించినట్లు తెలిసింది. అవును, దేశానికి ముప్పుతెచ్చిపెట్టే పార్టీ నాయకులను భద్రపరిస్తే, అంతా నంతోషిస్తారు-పాలించే పక్షం, ప్రతిపక్షం అనే భేదాలు ఇందులోవుండవుగా! ఈ చైనాపార్టీ మాజీ కామ్రేడ్లు సైతం 'లోలోన 'పీడ విరగడయిందిరా!' అని తలంచడంలేదా?-పైకి, లాంఛనప్రాయంగా డాంగే ప్రభృతులు ఆడిపిస్తే పిమైనట్లు?

నంబూద్రిపాద్‌మాత్రం తమ పార్టీ చైనాపార్టీకాదని వాదిస్తూనే వున్నాడు. పూర్వం తన సహచరి, ప్రస్తుతం తన ప్రత్యర్థియైన రైటిస్టు కమ్యూనిస్టు అచ్యుతమీననున్ను కూడా ఈకారణమేమీపై, లోగడ అరెస్టుచేసి వదలినారట. కాగా, 'విశ్వాసపాత్రులు కానివారిని' పట్టడానికి నందా



పెకింగుదర్శలనుండి దేశానికి ఉపద్రవం తప్పించిన ప్రాంతమంత్రి శ్రీ గుల్జారిలాల్ నందా

పూనుకున్నాడుగనక ముస్లింలీగ్ కూడా దెబ్బతినవచ్చునట. ఎవరైతేనేమయ్యా! దేశంపట్ల ఎవరి అభిప్రాయం సంశయాస్పదమవుతుందో వారిని పట్టివేయడం నందా స్వధర్మం. తన పార్టీగుట్టును కాపాడుకోవడం నంబూద్రిపాద్ స్వధర్మం. ఈ పార్టీ చైనావారి సాయంతో కొత్తగా 'తెలంగాణా పోరాటం' చేయదలచిన రహస్యాన్ని వెల్లడిచేయవలసిందని నందాను కోరడం నంయుక్తసోషలిస్టుపార్టీ నంయుక్త కార్యదర్శియైన ప్రేమ్‌భాసిన్ స్వధర్మం.

ఇంతకూ నంబూద్రిపాద్ మామ ఇన్ని దొంకతిరుగుళ్ళు తిరక్కపోతే, దేశాన్ని దురాక్రమించిన శత్రువును దించిచెండాడెదమని వల్కరాదా?

ఆంధ్రలో అరెస్టయిన నంబూద్రిపాపతువారి భార్యల విజ్ఞప్తి వింతగా వున్నది. ప్రజాసేవజేయడమే తమ భర్తల అపరాధమైనదని చెప్పి, పత్రికల కార్యాలయాలకు వెళ్ళి, అర్థించి, తమ విజ్ఞప్తులను ప్రజాసీదానికి అందజేసినారు. ఇది వారి స్వధర్మం!

• • •

అదబ్బా వుంచండి. ఈ చైనాపార్టీ వారిని 'మార్క్సిస్టు' అంటున్నారే, పీ అర్థంపీది? ఈ పార్టీవారు తమ్మునాము అవిధంగా వర్ణించుకుంటున్నారు గనక పీరిని లోకం అవిధంగా చిత్రిస్తున్నది. మార్క్స్ అత్మకి శాంతిలేదు.

ఆ మహానుభావుని పుణ్యామాయని కార్మిక – కర్షకజనానీకమందు లోకమంతా ఒకగొప్పచైతన్యం కలిగింది. దానిని పురస్కరించుకుని లోకంలో మంది-చెడ్డ లెన్నో జరిగినవి. తనపేరిట జరిగిన అత్యాచారాలను సహింపలేక ఆయన (మార్క్స్) సూక్ష్మశరీరం హడిలిపోయి వుంటుంది. అటువంటివాటిలో మనయీ 'మార్క్సిస్టుల' వింతచైఖరి కొకటి.

మార్క్స్‌చేసింది బోధ. అదివొక పిచ్చి మతంకాదు, పిడివాదంకాదు. 'దేవుని' మతం ప్రజలకు నల్లమందువంటిదని మార్క్స్ అన్నాడు; కాని తనవాదాన్నే ఒక మూర్ఖపునిద్ధాంతంగా మార్చి, అందులో మడిగట్టుకున్నవారిని, మైల పడినవారిని భేదాలు పెంచుకుని మార్క్సిస్టులనేవారు నానాగర్జంతూ చేయడం మరి మార్క్స్ సూక్ష్మశరీరం ఆశ్చర్యపడివుంటుంది.

ఈమధ్య 'నీవా లెనినిస్ట్ నేనా?' అనే వాదం కమ్యూనిస్ట్ ప్రపంచంలో బయలు దేరింది. ఈ చైనాపార్టీవారు తామేశుద్ధ లెనినిస్టులమని చెప్పుకుంటారు. మరి 'కమ్యూనిస్ట్‌పార్టీఆఫ్ ఇండియా (లెనినిస్ట్)' అనక, లోకను 'మార్క్సిస్ట్'గా మార్చడంలో అంతరార్థం? గంగోత్రి మార్క్స్ బోధగనక ఆపేరే పెట్టుకోవడంలో పావిత్ర్యం వుందని అభిప్రాయం కాబోలు! తాతపేరుగదా మనుమలకు పెట్టుకునేది, అందుపలన సంప్రదాయసిద్ధంగానే వుంది ఈ నామకరణం.

రామచంద్రమూర్తి అనే పేరు పెట్టుకున్నవాడికి మతిపోయింది; పిచ్చయ్య అనే పేరుగలవ్యక్తి మహా వివేకియై వర్ధిల్లినాడు. పేరుపెట్టుకుంటే సరిపోయిందా?

మనం సాధింపవలసిన నూత్న మానవ వ్యవస్థకు అందరి మహానుభావుల బోధనలు అవసరమే. మహాత్ములందరికీ, అదార్యులందరికీ, ప్రపంచాన్ని కదిలించి నూత్నతేజాన్ని కలిగించిన భావుకులందరికీ మనం వారసులం. మనం మార్క్సిస్టులం, లెనినిస్టులం, గాంధిస్టులం, బుద్ధిస్టులం వాదిని శీర్షంచేసుకుని ముందుకుపోవలెను. అందువలన 'ఇస్టు' లంతా తమ సంకుచిత వాదాలను కట్టిపెట్టి ఈదారికి త్వరగారండి. ధన్యులు కండి.

• • •

ఈ 'మార్క్సిస్టుల'కు చుక్కెదురు 'ఇస్టులు' ఇంకొకరున్నారు. వీరు కొంప నమ్మితే, వారు కొంపముంచే బాపతు. ఈ ఉభయులు ఒకర్నొకరు నంహరించుకుని దేశానికి శాంతినిప్రసాదిస్తే మనం ధన్యులం.

—కొరవ 8 వ పేజీలో

ధారాళం... ధారాళం...
దేశద్రిమ్మరి

అడ్వర్టయిజుమెంటు అంటే
పట్టి అతిశయోక్తిఅని అంటుంటారు!
కాని యీ జాబుమాబేమిటంటారు మరి?
''అయ్యా 'హోటల్ నవయుగ'నారూ!
''మొన్ననేకదూ నేనూ, నా మిత్రుడూ మీ మద్రాసు హోటల్ 'నవయుగ'లో దిగాం. వ్యశాంతమైన వాతావరణంమధ్య మీ హోటల్ ఆతిథ్యం మర్చిపోలేనిది, మరువరానిది. ముఖ్యంగా మీ మాంసాహార భోజనం యెంత కమ్మగా వుండిందని! మీ కూరలరుచి - భోజనంపది యెంత బ్రహ్మాండంగా వుండిందంటే - కఠోర శాకాహారి అయిన మా మిత్రుడుకాస్తా మీ హోటల్ 'నవయుగ' భోజనం రుచిమూళాడో లేదో శాశ్వత మాంసాహారిగా మారిపోయాడు. మళ్ళీ వెళ్దాంవడ, 'నవయుగ'లో దిగదాంవడ - అని నన్నొకటే వేధిస్తున్నాడు.....''
ఇదీ అబాబు - అసామాషీగా మా హోటల్లో రెండుకోజులుండి వెళ్ళిన కొటసారి బృందంవారిబాబు. స్వయంగా మీరు దాఖలా కావాలంటే ఒకసారి మా హోటల్ 'నవయుగ'కు దయచేయండి.
ఇందులో అతిశయోక్తి యేమాత్రం లేదని మీకే తెలుస్తుంది.....
మీ వాడు - కేతిరెడ్డి పెంకురెడ్డి
హోటల్ నవయుగ
(న్యూ ఈడ్లాండ్సును ఎదురుగా)
నెం. 1, బిషప్ అవెన్యూరోడ్ - మైలాపూరు,
మద్రాసు - 4.

పిండిమిషన్ అమ్మబడును

నెల్లూరు కార్పొరేషన్‌లో వున్న నా తాలూకు పిండిమిషన్ అమ్మబడును. మిషన్ పూర్తిగా - యావత్తు సామానులతో యివ్వబడును.

నుండాల సుబ్బమ్మ,
ఆనుపత్తిరోడ్డు — నెల్లూరు

నెల్లూరు సబ్ కోర్టులో

E. P. 38 of 64. O. S. 9 of 56.

నగళ్ళ లక్ష్మయ్య —వాది.

(1) యరబోలు బయమ్మ (7) పాశం బుజ్జమ్మ ... —ప్రతివాదులు.

1, 7 ప్రతివాదులకు సేలునోటీసు ఈ నెంబరున వాది మీ కాయాకు స్థిరాస్తిని వేలమునకుకోరి దరఖాస్తు దాఖలు చేసుకున్నందుకు యేలం షరతులు నిర్ణయించుటకు 15-1-1965 తేదికి వాయిదా వేయబడి యున్నది.

—R. V. గోవిందరావు, అడ్వకేటు.

అనంతపురం డి॥ ము॥ కోర్టులో

S. C. No. 328 of 1963

వి. వుట్టయ్య ... —వాది.

ఎ. వెంకటస్వామి —ప్రతివాది.

ప్రతివాది ఇతరులతోపాటు 13-12-61 తేదిన వాదిపేరుమీద దావా తెచ్చియున్నందున నీవు ఖుద్దునగాని, వకీలుద్వారాగాని 12-1-1965 తేదిన ప్రైకోర్టుకు హాజరు కావలయును.

—హోమూరు కేదార్‌నాథ్,
వాది అడ్వకేటు.

కొవ్వూరు డి॥ ము॥ కోర్టులో

E. P. No. 583 of 1964.

S. C. No. 668 of 1962.

శ్రీ విశాల పురుషోత్తం —వాది.

శ్రీ గండికోట వెంకటేశ్వర్లు—ప్రతివాది

ఈ నెంబరు డిక్రిదారీకిగాను ప్రతివాది తాలూకు ఈ దిగువ స్థిరాస్తిని ఈ కోర్టు వారి వేలన 27-1-1965 తేదిన వగలు 11 గంటలకు యాలము చేయబడునని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

అస్తిని వరము:-

పశ్చిమ గోదావరిజిల్లా, కొవ్వూరు తాలూకా కొవ్వూరు నమూరి. కొవ్వూరు పంచాయతీ పరియాలో వేసిన కొవ్వూరుగ్రామం 8-వ వార్డులోని ప్రతివాది తాలూకు ప్రతివాదికి సంక్రమించిన హక్కుబిత్తమునగల స్థలము, యిండ్లకు హద్దులు:- ఉత్తరకి యింటి నె. 12-1-51 గు గంది:- [తూ] రోడ్డు [ద] L. F. బంగాళాస్థలం [ప] 2-వ ప్రతి యిల్లు [వ] రాజపిడి. యీ మధ్య పుమారు చ. గ. 500 లు స్థలం. ఇందలి డాబాయిల్లు, ఖాళీస్థలం, అందలి తల్పులు, ద్వారబంధములు, గోడలు, ప్రైవ్యు వగైరాలు నహా. 25-10-54 తేదిన ప్రతివాది కొవ్వూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకివారి పేర రూ. 1000/- లకు తెల 1-కి 100-కి రూ. 0-8-4 లు చొప్పున వడ్డితో యిప్పుటకు వ్రాయించి యిచ్చిన అస్వాధీన వుతనకు పత్రము తాలూకు బాకీకి లోబడి యీ యిల్లము కాబడును. నడకు బాకీలోబడి సర్కారుపాటు రూ. 1500/- లు.

2-వ ప్రతి: యింటి నె. 12-13-1 గు గంది:- [తూ] 1-వ ప్రతి [ద] L. F. బంగాళాస్థలం [ప] మర్రా వెంకటప్పయ్య గారి స్థలము-యిల్లు [వ] రాజపిడి. యీ మధ్యలమధ్య పుమారు 1000 చ. గ. లు స్థలము. యిందలి డాబాయిల్లు, తాటియాకుల వంటషెడ్డు, నుయ్యి నడకు కట్టడముల యొక్క తలుపులు, ద్వారబంధములు, గోడలు, ప్రైవ్యు వగైరాలుసహా. సర్కారుపాటు రూ. 6000/- లు.

—మాచాప్రగడ శ్రీరాములు,
వాది అడ్వకేటు.

ఉన్నాలూరు —

యథార్థవాది

*** వి. సి. గారి ధర్మదర్శనం ** కొద్దిమంది పెకింగీయుల అరెస్టువల్ల ప్రమాదం పూర్తిగా తొలగిపోతుందా? *** సుందరయ్య – ఆంధ్రప్రభుత్వం హైదరాబాదుపత్రిక ప్రస్తావన **** కీర్తిశేషులైన భర్తలస్థానంలో భార్యలు**

మొన్న మంత్రి శ్రీ వి. సి. సుబ్బారెడ్డి గారిని రాజపాళెం నివాసంలో చూడడానికి పోయినవ్వడు, ఎందువల్లనో తటాలున తిరుపతి గుర్తుకొచ్చింది. అయనుండేది కొండమీద; ఈయనుండేది మేడమీద. అయన అవధూతవ్వలవాడు; ఈయన ఆశ్రితవత్సలుడు. అయనదర్శనానికి భక్తులు విరగబడివస్తారు; ఈయనను చూడడానికి కార్యార్థులు అసంఖ్యాకంగా చేరుతారు. అందుకే రాజపాళెంలో వి. సి. నందర్శనా దృశ్యం నాన్నురణను నేరుగా తిరుపతికి తీసుకపోయింది!

ధర్మదర్శనం అనేమాట తిరుపతిది. రాజకీయాలకు సంబంధించి శ్రీ వి. సి. దాన్ని తన స్వంతంజేసుకున్నారు. అసలు అమాట అనకపోయినా, ఈ ధర్మదర్శనం వద్దతిని ప్రవేశపెట్టింది వి. సి. గారి 'గురువు' స్వర్గీయ కళా వెంకట్రావుగారు. వెంకట్రావుగారూ ఈ వద్దతిని పూరకే అనుసరింపలేదు. అసంఖ్యాకంగా కార్యార్థులై తన వద్దకువచ్చే వారి బాధనుండి విముక్తి పొందుటకు ఈ 'ధర్మదర్శనం' వుత్తమ మార్గమనుకున్నారాయన. అందువల్లే అది యిల్లు కాని, లేక మంత్రిగారి కార్యాలయంకాని, వెంకట్రావుగారివద్ద ఎవ్వడూ 'భక్తులు' కిటకిటలాడుతుండేవారట. అందరితో ఒక్కో మాటమాట్లాడుతూ, తనప్రైళ్లుకానుతిరిగేను కుంచేవారట వెంకట్రావుగారు. వచ్చిన వాళ్లు తక్కినవాళ్లు పోయినతర్వాత మంత్రిగారితో ఏకాంతంగా మనవి చేసుకోవచ్చునుకుని, కామకొని కూడునేవారట. ప్రతి ఒక్కరూ అవిధంగానే అనుకునేవారు; అందువల్ల ఎవ్వరూ పోయేవారుకాదు, ఒక్కరూ అడిగేవారుకాదు. వెంకట్రావుగారి ప్రాణానికిమాత్రం హాయిగా వుండేదట. మంత్రులపాలిటి వరప్రసాదినిఅయిన వెంకట్రావుగారి ఈ 'ధర్మదర్శనం' వద్దతిని వారి ముఖ్యశిష్యులైన కారణంగా శ్రీ వి. సి. యదాతథంగా స్వీకరించారు, అనుసరిస్తున్నారు.

మొన్న వి. సి. గారి మేడమెట్లతలుపు బిగించివుండడంచూచి వద్దతిమార్చేశారనుకున్నాను. తలుపువేసివున్న కారణంగా, వచ్చిన వారందరూ క్రింద చేచివున్నారు– తలుపువంక మెడలు ఎత్తిచూస్తూ.తొమ్మిదో, తొమ్మిదన్నరో అయింది. అంతవరకు గదిలోవలవున్న వి. సి., భక్తవత్సల-హరిశ్చంద్ర పరివేష్టితుడై వరండాలోకి వచ్చి ఆసీనులయ్యారు. తలుపులు తెరచుకున్నవి. ముందు ఒకరిద్దరు ఆఫీసర్లు పోయారు. ఒకరైనతర్వాత ఒకరు పోతారనుకున్నారు. అందరూ ఒక్కసారిగా దూరారు. అయన్ను చుట్టుముట్టేశారు; వున్నట్లుండి అంతా ధర్మదర్శనమైపోయింది; మంత్రిగారు అవధానిగా మారిపోయ్యారు. ఇది అనాదిచిత్యం!

వి. సి. కపటికాదు. అయనకురహస్యమంటూవుండదు. ఇతరులకుకూడా వుండదని, వుండకూడదని వారివుద్దేశ్యం. అందుకే ఈ ధర్మదర్శనం. అయితే హైదరాబాదులో మాత్రం ఈపద్ధతిలేదు. వి. సి.ఇల్లారులో ప్రజానాయకుడు, హైదరాబాదులో బాధ్యతవహించుగల మంత్రికదా!

* * *

చైనాఅభిమానులైన ఖాతరకమ్యూనిస్టు నాయకులను వట్టివేసింది ప్రభుత్వం. వీరి దేశద్రోహవుచ్చిరి బట్టబయలైనతర్వాత కూడా వీరిని యింతకాలం బయటవుంచినందుకు ప్రభుత్వాన్ని ప్రశ్నించవలసివుంటుందేకాని, అరెస్టుచేసినందుకు అడిగేవాడుండడు. అట్లని అడిగేవారులేరనికాదు; వున్నారు. వారుఎవరోకాదు–ఇంకాబయట మిగిలిపోయిన పెకింగు భక్తులు, తమవంతూ ఒకనాడు వస్తుందేమోననుకునే మాస్కోశిష్యులు, వీరిఅండిన నాలుగు కాసుననటసీట్లు సంపాదించుకుందామనుకునే కేరళ సంయుక్త సోషలిస్టులు – ఈ విధంగా అడిగేవారు కొందరున్నారు. మావో వధాన్ని పూజించేవాళ్లు, గాంధీజీ హంతకులను గౌరవించేవాళ్లువున్న మన దేశంలో వీరి అరెస్టులను ప్రశ్నించేవారుండడంలో అబ్బురంలేదు. అయితే, వీరిని అరెస్టుచేయడం అక్రమమనేవాళ్లు బహు స్వల్పం. ఆప్పటికైనా మంచిపనిచేశారు అని ప్రభుత్వాన్ని అభినందించేవాళ్లే ఎక్కువ.

ఈ పెకింగు భక్తులను ఒకసారిఅరెస్టు జేసి వదలి, వారు తమతో ఏకీభవించని కమ్యూనిస్టులనుండి వేరై వేరేపార్టీపెట్టుకొని, పెకింగుకు చర్కని మార్గం నిర్మించుకొనుటకు అన్నివిధాల్లు పూర్తిచేసుకున్నపిమ్మట, వారిని తిరుగా యిప్పుడు జైళ్లలో పెట్టినందువల్ల పూర్తిప్రయోజనం కలుగుతుందా అని ఈ 'యథార్థవాది' నందేహం. వీనాడైనా తమను ప్రభుత్వం బయట వుండనివ్వదని గ్రహించిన ఈ అతివాద కమ్యూనిస్టునాయకులు, తాము లేకపోయినా, తమ కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగే ఏర్పాట్లుచేసుకోకుండా వుంటారా అనేదికూడా అనుమానమే. వీడు వందలమంది నాయకులు జైళ్లకుపోతే, వారు నిర్దేశింది, నిర్ణయించిపోయిన కార్యక్రమాలను అమలుజరుపుటకు ఎన్నోవేల మందిసేవకులు బైటవుంటారు. అందువల్ల

—కొరవ 8.వ పేజీలో



కామ్రేడ్ వి. ఎ. పి. రెడ్డి

శ్రీ వేణుంబాక అచ్యుతప్రసాద్‌రెడ్డి, గత మే నెలలో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌వారు నిర్వహించిన నేషనల్ డిఫెన్సు అకాడమీ ప్రవేశపరీక్షలలో యావద్భారతదేశంలో సైనిక – నావిక – వైమానిక శాఖలకు సంబంధించి ద్వితీయ స్థానంపొంది నెల్లూరుకు కీర్తి తెచ్చిన యువకుడు. పరీక్షలలో ద్వితీయుడుగావచ్చినా, ప్రథమస్థానంలోవచ్చిన యువకుడు వైద్యపరీక్షలో నెగ్గనికారణంగా, అచ్యుత ప్రసాద్‌రెడ్డి ప్రథముడుగా పరిగణింపబడినట్లు తెలుస్తున్నది.

శ్రీ అచ్యుత ప్రసాద్‌రెడ్డి హైదరాబాదు న్యాయవాది శ్రీ వి. వెంకటరమణారెడ్డి–డాక్టరు సుశీలరెడ్డిగారల పుత్రుడు; నెల్లూరు తాలూకా తాళ్లపూడి స్వస్థానీయుడు.

పదిహేనేళ్లలో బహ్మాండమైన సంస్థగా అభివృద్ధిచెందిన

జాతీయ కార్మిక కాంగ్రెస్

హైదరాబాదులో అఖిలభారత మహాసభ

భారతజాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు మహానభ 15 వ వార్షికోత్సవం రాష్ట్ర రాజధానిలో గతవారం చాలా వైభవంగాజరిగిందని చెప్పవచ్చును. పదిహేను వందల ప్రతినిధులు దేశం నలుమూలల నుంచివచ్చి యిం దు లో పాల్గొన్నారు. విశాలమైన నిజాం కాలేజి గ్రౌండ్సులో ప్రత్యేక పందిర్లువేశారు. అక్కడే ప్రిరికంతా భోజనాలు ఏర్పాటుచేశారు. సమావేశాలు రూడా అక్కడే జరిగాయి. లేజిస్లేటర్సు హాల్సులోను, పతేమైదాన్ క్లబ్‌లోను ప్రతినిధులకు, ప్రత్యేకాహ్వానితులకు నివాసాలు ఏర్పాటుచేశారు. కేంద్రరాష్ట్ర కార్మిక మంత్రులు, విదేశపరిశీలకులు, ప్రపంచ కార్మికసంస్థల (వుభయ కూటములకూ చెందిన) ప్రతినిధులు హాజరయారు.

ప్రధానమంత్రి లాల్‌బహదూర్‌శాస్త్రి, ఈ మహానభ ప్రారంభోత్సవం చేస్తారని అనుకొన్నారు. కాని అయన రారని పదిరోజుల క్రితమే తెలిపోయింది. అయినా పోస్టర్లలో అయన వస్తారని వేశారు. నిజానికి క్రితం మే నెలలోనే ఈ సభలు జరగవలసింది. అప్పుడుకూడా అన్ని ఏర్పాట్లు చేశారుకాని నెహ్రూగారి నిర్యాణం సంభవించింది. ఆ తరువాత భా. జా. ట్రే. యూ. కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ అంబేకర్ మరణించారు. అందుకని ఈనాటి వరకు ఈ సభలు వాయిదా పడ్డాయి.

స్వర్గీయ నర్దార్ వల్లభాయివటేల్ పౌరవ నిమిత్తమున్నందున 1949 లో భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు పిర్పడింది. అరోజుల్లో కమ్యూనిస్టు దేశమంతటా అరాజకాన్ని సృష్టించే కార్యక్రమంలో నిమగ్నులై వున్నారు. అప్పటికే 20 సంవత్సరాల క్రితం స్థాపింపబడిన అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు కమ్యూనిస్టుల హస్తగతమైపోయి, కార్మికుల వున్నతికంటే, కమ్యూనిస్టు రాజకీయ ప్రయోజనాలకు సాధనంగా వుపయోగపడసాగింది. కార్మికులను కమ్యూనిస్టుల ప్రభావంనుంది తప్పించే ప్రధాన ోద్దేశంతోనే - భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు, 1949 లో నర్దార్ వటేల్ అధ్వర్యాన నాగపూరులో జరిగిన కార్మికసమ్మేళనంలో అవతరించింది. ఈ పదిహేను సంవత్సరాలలో ఇది ప్రపంచమైన సంస్థగా అభివృద్ధిచెంది, ఈనాడు దేశంలోని మూడు కేంద్రకార్మిక సంఘాలన్నింటిలోకి బలవత్తరమైనది. వ్యవస్థీకృతులైన కార్మికుల్లో అత్యధిక సంఖ్యాకులు ఇందులో వున్నారు. రెండవస్థానం అ. భా. ట్రేడ్ యూనియన్ కాంగ్రెసుది. మూడవస్థానం సోషలిస్టుల స్వాధీనంలోవున్న హింద్ మజ్దూర్ సభది.

మా హైదరాబాదు విలేఖరి

ఐతే, ఈ మూడు సంస్థలూకూడా మూడు రంగాల్లోకి పాకుకొనిపోయాయి. జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసుకు ప్రైవేటు రంగం పరిశ్రమల్లో చలనంలేని వలుకుబడి పిర్పడింది. తాతా-బిర్లాల ప్యాక్టరీలలో 'వర్కుషాపు'లలో యితరభారీ పరిశ్రమల్లో కార్మికులు పిరిఅండనవున్నారు. ఇందుకు కారణం యజమానులు కాంగ్రెసు ప్రభుత్వాన్ని సంతృప్తిపరచేటందుకు, భా. జా. ట్రే. యూ. కాం. ప్రారంభించినప్పటి సంఘాలను ప్రోత్సహించి, వారి వలుకుబడి కార్మికుల్లో యినుమడింప జేసేటందుకు తోడ్పడ్డారని చెబుతారు. ఇది నిజమైనా కావచ్చును. యజమానులతో తగాదాలు వచ్చినప్పుడు భా. జా. ట్రే. యూ. కాం.కు చెందిన కార్మికసంఘాలు సమ్మెల దాకా సాగదీసిన సందర్భాలు బాలా తక్కువ. ఏదోవిధంగా రాజీ యేర్పడుతూ వుండడం చూస్తున్నాం. ఇందుకు ప్రభుత్వ పక్షపాతికూడా కారణం కావచ్చును. అదే కమ్యూనిస్టులుకానీ సోషలిస్టులుకానీ చాలా న్యాయమైన కోరికలపై అందోళనచేసినా యజమానులు జాతరుచేయకపోవడం, ప్రభుత్వంకూడా యజమానులవక్షం వహించినా వహించకలేకపోయినా, కార్మికులను మాత్రం బలవరచకపోవడంకూడా జరుగుతూవుంటుంది.

ప్రభుత్వం, యజమానులు అవలంబిస్తూ వచ్చిన కారణంగా, భా. జా. ట్రే. యూ. కాంగ్రెసు దినదినం బలవడడం, మిగతావి ప్రైవేటు రంగానికి సంబంధించినంతవరకు బలహీనపడడం జరిగింది. కాని ప్రభుత్వ రంగం పరిశ్రమల్లోమాత్రం యిలా జరగలేదు. ప్రైవేటు రంగంలోకంటే ప్రభుత్వ రంగంలోవున్న, వరిశ్రమల్లో, ముఖ్యంగా భారీ పరిశ్రమల్లో, వేతనాలు హెచ్చుగా వుంటాయి; కార్మికులకు సౌకర్యాలుకూడా హెచ్చుగా వుంటాయి. అక్కడ విద్యావంతుల సంఖ్య కూడా హెచ్చుగానే వుంటుంది. వారికి జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసువారు "మేనేజిమెంట్ అనుకూలురు" అన్న నమ్మకం బాగా స్థిరంగా వుండడం కారణం కావచ్చును. వారంతా కమ్యూనిస్టుల నాయకత్వంక్రింద వుండాలని అభిలషిస్తారు. కాగా ప్రభుత్వరంగం పరిశ్రమల్లో దేశమంతటాకూడా కమ్యూనిస్టులదే పైచేయి. ప్రభుత్వరంగం పరిశ్రమల నిర్వాహకులకుకూడా, మంత్రులకు నన్నిహితంగావుండే కాంగ్రెసు కార్మిక నాయకులకంటే యితర్లే వాంఛనీయులు కావడంలోకూడా యీ వాది పరిస్థితుల్లో విన్యాయకరంకాదు. ఇక హింద్ మజ్దూర్ సభవారు హెచ్చుగా రైల్వే పోస్టల్ అండ్

—కొరవ 8-వ పేజీలో



* పరికుంటపాడు అగ్నిప్రమాదంలో ఒకవృద్ధుడు, ఒక పసికందు దుర్మరణం
* చెంగాళమ్మ ఆలయ సత్రనిర్మాణ కృషి
* కనిగిరిలో తిరుగా బియ్యంకు కటకట
* కోడిగుంపల ఆస్పత్రి వివాదం

పరికుంటపాడు దహనం

8 తేది అగ్ని ప్ర మా ద ం సంభవించి వాలంగిట్లు కాలిపోయినవి. వ్యవసాయ దినాలు కాబట్టి రైతులందరూ పొలాలలో వున్నందువ, న మ యా ని కి మంటలను ఆర్పలేకపోయారు. ఒక యింటిలో దిక్కు మున్న ఒవ వృద్ధుడ్డి, ఒక రెండేళ్ల ఆడ పిల్లను రక్షించుటకు ప్రాణాలు లెగించి ప్రయత్నించారుకాని, వుపయోగం లేక పోయింది. రెండు ప్రాణాలు అహుతి అయినవి. రెండు పశువులు, రెండు మేకలు కూడా చచ్చాయి. అస్తినష్టం 5 వేల రూపాయలుంటుంది.

కరవులో అధికమానమన్నట్లు, అక్షితో అల్లాడే ఈరోజుల్లో ఈనష్టంకూడా నగభవించింది. విజయమారు నమితి అన్ని విధాల నహాయపడాలె. —రాజు

సూళ్లూరుపేట సత్రం కృషి

శ్రీ కాళంగి రాజగోపాల్‌గారు చెంగాళమ్మ, ఆలయ మేనేజింగ్‌ట్రస్టీ అయింది మొదలు, అ ఆ ల యా ని వృ ద్ధి కి, యాత్రికులకు సౌకర్యాలు కల్గించుటకు అత్యంత శ్రద్ధాసక్తులతో పనిచేస్తున్నారు. గత సంవత్సరం బ్రహ్మోత్సవాలను చాల వేడుకగా జరిపించారు; వేలాది ప్రజలను ఆ క ర్షి ం చా రు. ఇప్పుడు ఆలయంవద్ద, ఒయిట ప్రదేశాలనుండి వచ్చే యాత్రికుల కొరకు ముప్పై నలభైవేల రూపాయలతో ఒక న త్రా న్ని నిర్మింపజేయుటకు కృషి జేస్తున్నారు. ఈసత్ర ని ర్మా ణా ని కి ప్రముఖులతో ఒక కమిటీని ఏర్పాటు జేసారు. ఆ కమిటీ సమావేశం 17 తేది జరుగబోతున్నది.

చెంగాళమ్మ దర్శనార్థం భక్తులు రాత్రిం బవళ్లు వస్తున్నారు; పూ జలు జరిపిస్తు న్నారు. తిరువతికివచ్చే ఉత్తరాది యాత్రికు లందరూ, సూళ్లూరుపేటకు కూడా వ చ్చి, చెంగాళమ్మను సే వి స్తు న్నా రు. వీరికి

కొచ్చర్లకోటలో పార్వతీపరమేశ్వరుల విగ్రహాలు

దర్శితాలూకా కొచ్చర్లకోటలో గత 25 తేది మట్రం గురవయ్య అను నిరుపేదరైతు కోటదిబ్బ అను ప్రదేశాన్ని త్రవ్వుతుండగా వంచ లో హా ల తో తయారుచేయబడిన, 17 అంగుళాలు ఎత్తుగలిగిన పరమే శ్వరుని విగ్రహము, 12 అంగు ళాల ఎత్తుగల పార్వతి ప్రతిమ బయల్పడినవి. అతి సుందరంగా వున్న ఈ విగ్రహాలను ప్రజలు తండోప తండాలుగావచ్చి చూచి పోతున్నారు. ఇవి మేళతాళాలతో గ్రామంలోకి తీసుకపోబడి శివా లయంలో భద్రపరుపబడినవి. ఈ వి గ్ర హా లు ఏకాలంనాటివో నిర్ణ యించ లేకున్నాము.

—తడికమల్ల సుబ్బరామయ్య

అలయంవద్ద తగినవసతి కల్గించవలసిన అవసరం ఎంతైనావున్నది. ఈ అవస రాన్ని గమనించి, ఆర్కిషికి గడంగిన శ్రీ రాజగోపాల్ అభినందనీయుడు. వుదారు లైనదాతలు వీరికృషికి ప్రోత్సహించి, నత్ర నిర్మాణానికి తోడ్పడగలరని ఆశిస్తాము.

, , ,

అల్లారుకు బదలీఅయిన పంచాయతీ ఎగ్జిక్యూటివ్ అఫీసరు శ్రీ జయగోపాల్‌కు, శ్రీ కాళంగి రాజగోపాల్ అధ్వర్యంలో, విద్యార్థులు అల్పాహార అభినందన విందు జరిగింది. జయగోపాల్ అందరితో నయో ధ్యతగా మెలగి, పంచాయతీ కార్యక్రమా లను చక్కగా నిర్వహించాడని వక్తలు ప్రశంసించారు. క్రొత్త అఫీసరు శ్రీ రామ కృష్ణయ్యకూడా జయగోపాల్‌వలెనే పాపు లర్‌గా వుండగలరనే ఆశాభావాన్ని వ్యక్తీక రించారు. —వి. కృష్ణయ్య

కనిగిరి వార్తలు

కనిగిరిలో బియ్యం పూర్తిగా అయిపో య్యాయి. 30 తేది, 20 డిపోలకుగాను 15 ఐస్తాల బియ్యంమాత్రం నిల్వవున్నవి. ప్రజలు వానా యిబ్బందులకు గురియవు తున్నారు. బి. ఎన్. ఓ. గారు అప్పటికి

—కొరవ 12 వ పేజీలో

కూనిరాగాలు *

*** 'లోకలిస్టు'

*మునిసిపల్ పీరుడు **క్రొత్తసంవత్సరం గ్రీటింగ్సు ***మంత్రులకు గుమాస్తాల పూల మాలలా?

ఇన్నాళ్లకు వొక మునిసిపల్ పీరుడు అవతరించగలిగాడు. అందుకే అతన్ని అభినందిస్తున్నాను. మున్సిపల్ పీరుడంటే అర్థం? వా దృష్టిలోమాత్రం – నెల్లూరు రోడ్డ వరమ వొర్రాగ్యపు పరిస్థితిమీద యా పేటీలోని ప్రైవవున్న ఆ కార్టూ గీసారే, ఆ వ్యక్తి! అతను మున్సిపల్ పీరుడుగాకపోతే మరెవరౌతారు? కేపలం వొక దిన్న కార్టూ అనే చిరుకత్తితో పరమ వొర్రాగ్యమైన వరిపాలనను ప్రసా దిస్తున్న మన నెల్లూరు మున్సి పా ల్టీ ని నోరెత్తనీకుండా దీల్చి చండాడిన వ్యక్తి పీరుడుగాక మరేమవుతాడు? ఓ అజ్ఞాత కార్టూనిస్టుగారూ! వొక్కగీతలో నెల్లూరు మున్సిపాల్టీ బండారాన్ని బట్టబయలుచేసిన ఓ కార్టూనిస్టుగారూ!అందుకోండి లోకలిస్టు అభినందనలు!

మేము రాతగాళ్లం, మీవు గీతగాడివి. మా సంపాదకీయాలు, మా విమర్శలు, వ్యాఖ్యలు,మాకూనిరాగాలు,చెప్పలేనినంగ తిని మీ కార్టూన్ గీతలు చెప్పగలిగాయి, మరింత తీక్షణంగా చెప్పగలిగాయి.

నెల్లూరు ముద్దపైన మున్సిపాల్టీ పై లోకలిస్టు కూనిరాగాలు రాని,రాని రంపాన పెట్టినా లాభంలేకపోయింది. రోడ్లు, పారి శుద్ధ్యం పరిస్థితులు బాగుపడలేదుగదా మరింత అధ్వాన్నమయ్యాయి. ఇక ఇప్పుడు యీ కార్టూన్‌ను చూసైనా వారికి జ్ఞానో దయం కల్గుతుందో లేదో, యీ కార్టూన్ లోని వొక్కగీతైనా వారిలోని జడత్వాన్ని గ్రుద్ది వారిని కార్యోన్ముఖులుగా ఈ కొత్త సంవత్సరం చేస్తుందోలేదో చూద్దాం.

, , ,

కొత్తసంవత్సరం గ్రీటింగ్సుఅంటే నాకో చిన్న విషయం జ్ఞాపకానికొస్తున్నది. అదంట జానకిరామ్‌గారని మీరు తెల్సే వుంటుందను కొంటాను. క ళా జీ వి గా, స్నేహశీలిగా, ఆత్మీయమైన రచయితగా అందర్నీలు జ్ఞానకమించుకోదగిన వ్యక్తి. ఐదేళ్లక్రితం నా తరుణహృదయాన్ని ఎంత గానో ప్రభావితంచేసినవాడు, స్నేహానందే శాన్ని విన్నిందిన మిత్రప్రాయులు శ్రీ జానకిరామ్‌గారు. అయనకు వూవులన్నా, వూబోడులన్నా యెంతోయిష్టం.

ఒక కొత్తసంవత్సరంరోజు వొక దంప తులయింటికెళ్లి, నూతన సంవత్సర శుభా కాంక్షగా వారికి కొన్నివూలు బహూకరించి వచ్చారట. వూలు మరు క్షణమే వాడి పోయేవే అయినా, అదంవతులు మరు సంవత్సరం వుగాదివాడు తమకు తెచ్చి యిచ్చిన వూల పరిమళాలు యింకా తమ హృదయాల్లో గు బా శి స్తూ నే వున్నా యన్నారట. ఆ బహూకరించిన వ్యక్తిలో యెంత సంస్కారంవుందో, ఆ స్వీకరించిన దంవతుల్లోను అంత సంస్కారంవుంది. అట్టా గుబాళించే రీతిగా, చిరకాలం ఆత్మీ యంగా పదిలపర్చుకొనే విధంగా వుండాలి నూతన సంవత్సర శుభాకాంక్షల పత్రాలు.

అయితే క్రొత్తసంవత్సరం గ్రీటింగ్స్ వంపడమంటే సజంచెప్పొద్దూ నాకు మహా చిరాకు, అయినా వాటిని అందుకోవడంలో మాత్రం ఆనందం అనుభవిస్తాను. ఈ సంవత్సరం మా కార్యాలయానికి చేరిన వాన్ని 'గ్రీటింగ్స్'ను గురించి వ్రస్తావించ వలిదాను.

—కొరవ 12.వ పేజీలో



ఆఫ్రికాదేశాలలో గుంటూరు పొగాకుకు మంచి గిరాకి

ఒంగోలు సభలో శ్రీ చక్రారెడ్డి వివరణ

గుంటూరుజిల్లా పొగాకు వుత్పత్తి వినియోగదార్ల సహకారసంఘ అధ్యక్షుడుగ శ్రీ కాటివర్తి చక్రారెడ్డి, కార్యదర్శిగా శ్రీ పోతుల వెంకటనరసయ్యగారలు గత 31 తేది జరిగిన సమావేశంలో ఎన్నుకో బడినారు.

ఈ సందర్భంలో జరిగిన స భ లో, ఇటీవల శ్రీ చేబ్రోలు హనుమయ్య, శ్రీ గుంటూరు నరహరి ప్రభృతులతో ప్రతినిధి వర్గంలో సభ్యుడుగా ఈతిబ్బ, ఐవరీకోస్టు, ఘన వగైరా ఆఫ్రికా దేశాలలో పర్యటిం చిన శ్రీ చక్రారెడ్డిగారు తన అనుభవాలను గూర్చి వివరిస్తూ, మన పొగాకును కొను టకు అప్పటి వ్యాపారులు ఆసక్తిని చూపా రని, దిగుమతి లైసెన్సులు యిచ్చేట్లుంటే 1964 పొగాకును కొనుటకు వారు తమ సంసిద్ధతను తెలియజేసారని చెల్లడించారు.

, , ,

ఒంగోలు తాలూకాలో ప్రముఖ వైనా వర్గ కమ్యూనిస్టు నాయకుడైన శ్రీ కొంగర కోటయ్యను పొలిస్ అరెస్టుచేసింది.

, , ,

టవుజాలో మహమ్మది ఎక్కువగా వున్నది. గతవారంలో 5 మంది మరణించారు; 12 మందికి సోకివున్నది. మునిసిపాలిటీ స్పెషల్ ఆఫీసరు శ్రీ సి. సీతారామయ్య,



ఆరోగ్యశాఖ సిబ్బందితో, తీవ్రంగా నిరో ధక చర్యలు తీసుకుంటున్నారు,

, , ,

పాలలో 82 శాతం నీళ్లుకలిపాడని కసాల వెంకటేశ్వర్లుకు రూ 500 లు; పాలలో 47 శాతం నీళ్లుకలిపి, తనది

—కొరవ 11 వ పేజీలో



అవునా? ఆంతే. నిజం. కాని, శేర్లు, పాన్లు అంటూ తూనికలలో మీరు బేరాలు సాగించినపు డల్లా మీరు చేసేది ఇదే.

ఇవి ఇప్పుడు న్యాయ,చట్ట విరుద్ధమైన తూని కలు. వీటినుపయోగించే వ్యాపారి శిక్షార్హుడు. కాని. మీరు తక్షణమే శిక్ష పొందగలరు. అదే మంటే మీ డబ్బుకు రావలసినంత సరుకు రాకపోవడమే.

కిలోలలో మాత్రమే కొనండి

DA 64/372

నెల్లూరు ముచ్చట్లు
విమర్శకుడు

డాక్టరు సుశీలానయ్యర్

కేంద్ర ఆరోగ్యమంత్రిణి డాక్టరు సుశీలానయ్యర్, 20 తేది క్షయానువత్రి కార్యక్రమంలో పాల్గొనుటకు, 19 తేది రాత్రికే నెల్లూరు రానున్నారు. 20 తేది క్షయానువత్రిలో క్రొత్తవార్డుల ప్రారంభోత్సవము తదితర కార్యక్రమాలున్నవి.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆరోగ్య మంత్రి శ్రీ శివరామప్రసాద్, మంత్రి పి. సి., డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి ప్రభృతులుకూడా పాల్గొనగలరు.

ఎ. సి. కార్యక్రమం

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిగారు 20 తేది నెల్లూరు వస్తారు. 21, 22, 23, 24 తేదులలో తన నియోజకవర్గంలో పర్యటిస్తారు; 25, 26, 27 తేదులలో నెల్లూరు కార్యక్రమాల్లో పాల్గొంటారు; బహుశా 28 తేది తిరుపతికిపోవచ్చు.

రాపూరు నియోజకవర్గంలో వారి కార్యక్రమం:- 21 తేది దేవరవేమూరు వంపింగుస్కీము; మధ్యాహ్నం భోజనం చలిచేడు; సా. రాపూరులో సమితిసమావేశం, తనఖా బ్యాంకు ప్రారంభోత్సవం, రాత్రి పొదలకూరు, 22 తేది పొదలకూరులో రైతుల విన్నపాలు, సమితిసమావేశం, సాయంకాలం తోడేరు విద్యుత్ప్రారంభం; 23తేది దామూరు, పెనుబర్తి, గోనుపల్లి, పెంచలకోన (భోజనం), సా. వేల్పూర్లలో రైతుల విన్నపాలు, బహిరంగసభ; రాత్రి కలువాయి మకాం; 24 తేది పెన్న - బద్వేలుకాల్వ శంకుస్థాపన, కలువాయిలో రైతుల విన్నపాలు, బహిరంగసభ, రాత్రి నెల్లూరు.

షానవాజ్ ఖాన్

నేతాజీ ఐ. ఎన్. ఏ. వీరుడు, కేంద్ర ఉపమంత్రి అయిన శ్రీ షానవాజ్ ఖానును 23తేది నెల్లూరులోజరుగు రైతుమహాసభకు ఆహ్వానించివున్నారు. బహుశా వారూ రావచ్చు.

27 తేది ఆంధ్రమంత్రివర్గం మంత్రివర్గమే నెల్లూరులో వుంటేట్లున్నది!

లెప్రొసోరియం

నెల్లూరులో కుష్ఠురోగుల ఆస్పత్రికి లక్ష రూపాయలివ్వగలనని శ్రీ తిక్కవరపు రామరెడ్డిగారు అప్పటి కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ కర్మార్కర్ సమక్షంలో వాగ్దానంచేసి ఆరేళ్లు కావస్తున్నది. కొంతకాలం ఆస్పత్రిని ప్రభుత్వం తీసుకొనేవిషయంలో, కొన్నిరోజులు ఆస్పత్రిస్థలం విషయంలో వుత్తరప్రత్యుత్తరాలు, ఆక్షేపణలు, విలంబనలు జరిగి, రామరెడ్డిగారి ఔదార్యం కార్యరూపం ధరించకుండాపోయింది. ఒడిదుడుకులులేని దాతకాబట్టి, తనవాగ్దానాన్ని శ్రీ రామరెడ్డిగారు వుపసంహరించుకోలేదు.

మొన్న ఆర్థికమంత్రి డాక్టరు చెన్నారెడ్డిగారు నెల్లూరుకు వచ్చినప్పుడు, ఈ విషయం ప్రస్తావనకు వచ్చింది. ఇప్పుడు స్థలం తగాదాలేదని, ప్రభుత్వం సమ్మతిస్తే భవనాల నిర్మాణం ప్రారంభంకాగలదని క్షయానువత్రి డాక్టరు బి. ఎ. రామచంద్రారెడ్డి, శ్రీ రేబాల లక్ష్మినరసారెడ్డిగారలు చెప్పారు. నెల్లూరులో కుష్ఠురోగులఆస్పత్రి అవసరమైతే ప్రభుత్వం సమ్మతించడానికి కాని; భవనాలనిర్మాణానికి కొంత వ్యవధి వున్నదికాబట్టి, ఆస్పత్రి నిర్వహణ నిధులు కేటాయించడానికిగాని యిబ్బంది ఏమీ వుండబోదనిచెప్తూ, ఈ విషయంలో ప్రభుత్వంతో చర్చించుటకు హైదరాబాదుకు రావలసిందిగా డాక్టరు చెన్నారెడ్డిగారు చెప్పారు. శ్రీ రేబాల లక్ష్మినరసారెడ్డి, డాక్టరు బి. ఎ. రామచంద్రారెడ్డిగారలు ఈరోజే హైదరాబాదు పోతున్నారు.

20 తేది క్షయానువత్రి కార్యక్రమంతో పాటు; ఈకుష్ఠురోగుల ఆస్పత్రి శంకుస్థాపనకూడా జరుగుతుందని ఆశిస్తాము.

అమ్మ పెట్టదు- అడుక్కతిన్నివ్వదు!

టవునులోని డిపోలకు ప్రభుత్వం బియ్యం సరఫరాచేయడం మానేసింది, మార్కెటింగుసొసైటీవారు తమకున్నపాత స్టాకును బిల్లుచేయించి యింతవరకు కొద్దిగానో గొప్పగానో నడ్డారు. ఇప్పుడు వారి వద్దా అయిపొయ్యాయట. ఇక ఈ డిపోలన్నీ మూతబడవలసిందే.

పాత మొలగొలుకులు పుట్టి రూ 520 లట! ప్రభుత్వం నిర్ణయించిన చిల్లరధరకు అమ్మవలసివస్తే, ఏ వ్యాపారికీ గిట్టదు. అందువల్ల బజారులోకూడా మొలగొలుకుల బియ్యంలేవు. అక్కళ్లవంటి అధ్వాన్నపు రకాలు కొద్దికొద్దిగా అమ్మబడుతున్నవి. అంటే సంక్రాంతి పండుగలను నెల్లూరు పౌరులు అర్థాకలితో, అసంతృప్తితో గడపవలసి వుంటుందన్నమాట. ఆహారధాన్యాల సరఫరాకు సంబంధించి ప్రభుత్వప్రమేయం "అమ్మ పెట్టనూపెట్టదు, అడుక్క తిననివ్వదు" అన్నట్లుగా తయారైంది.

ప్రభుత్వ ధరలనిర్ణయం ఏ విధంగా విఫలమవుతున్నదో ఈ సంవత్సరం ప్రత్యక్షంగా రుజువైంది. మొలగొలుకుల పుట్టి రూ 400 లుగా ప్రభుత్వం నిర్ణయిస్తే, అది రూ 520 ల వరకు పెరిగింది. దీనివల్ల ఈ సంవత్సరం ఏరైతూ ముందుగా తన ధాన్యాన్ని రూ 400 లకు యివ్వబోడు. ప్రభుత్వ ప్రమేయంలేని గత సంవత్సరం జనవరిలో రూ 400 లకు మించలేదు. ఈ లోపం ఎక్కడున్నదంటారు? ముమ్మాటికీ లోపభూయిష్ఠమైన ప్రభుత్వ విధానంలోనే నని మా అభిప్రాయం. ఈసంవత్సరమైనా ధాన్యం రాష్ట్రందాటి పోకుండేంత వరకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసి; స్థానికంగా స్వేచ్ఛనిస్తే ఈ పరిస్థితి కలుగదు. అమలు జరపలేని నిర్బంధాలతో ప్రజలను అల్లాడించవద్దని ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

విందు

ఆర్థికమంత్రి డాక్టరు చెన్నారెడ్డిగారికి శ్రీ దొడ్ల సుబ్బారెడ్డి 6 తేది రాత్రి చిన్న విందుచేసారు. ఆహారాదులు బహు పరిమితం; పదార్థాలు బహుళసంఖ్యాకం. విందును సుబ్బారెడ్డిగారు ఎప్పుడూ 'విందు' అనరు; 'భోజనం' అంటారు-దాల నిరాడంబరంగా!

చక్కెర విడుదల

నెల్లూరు టవునుకు డిప్టికలెక్టరుగారు 720 బస్తాల తెల్లచక్కెర, 75 బస్తాల

—8 రవ 7.వ పేజీలో

సమితి జీప్ ప్రమాదంలో వి.ఎల్.డబ్ల్యు. దుర్మరణం

ఉలవపాడు సమితి జీపు (ఎ.పి.ఎన్. 1205) 6 తేది సాయంకాలం శింగరాయకొండకు పోతూ ట్రంకురోడ్డుమీద బోల్తాకొట్టగా, పెదపవని వి. యల్. డబ్ల్యు. శ్రీ కె. కృష్ణారెడ్డి దుర్మరణం పాలయ్యాడు. జీపులోని మరొక ముగ్గురికి దెబ్బలు తగిలాయి. చనిపోయిన కృష్ణారెడ్డియువకుడు, కావలి తాలూకా సోమవరప్పాడువాసి. డ్రైవరుతప్పు ఏమీలేదని, ప్రమాదవశాత్తు సంభవించిన విషాద సంఘటనేనని ప్రయాణీకులుకూడా చెప్తున్నారట. —మా ఆ. వి.

లారీక్రింద మనిషిచావు

నెల్లూరు తాలూకా నారాయణరెడ్డిపేట వద్ద, రెండెద్దులబండి తోలుకొని వస్తుండిన వేగూరువాసి చల్లా శ్రీనివాసులు, బండిని నిలిపి, మూత్రవిసర్జన చేస్తుండగా, ఆ దారిన వచ్చిన ఒకలారీ అతనిమీదఎక్కి, అతడు మరణించాడట. అతని వయస్సు 22 సంవత్సరాలట. —ఆ. వి.

చిరమనబాలిక చావు

5 తేది ఆత్మకూరు తాలూకా చిరమన గ్రామం మధ్యలో, ఒక 9 ఏళ్ల బాలిక రోడ్డు ప్రక్క కంకరగుట్టమీద నిల్చొని వుండినదని; ఆదారినవచ్చిన బస్సు కొంతభాగం ముందుకు సాగినతర్వాత, కంకరదొర్లి ప్రమాదవశాత్తు ఆ అమ్మాయి బస్సు వెనుకచక్రాలక్రింద పడిందని, వెంటనే నెల్లూరు పెద్దాస్పత్రికి తీసుకొచ్చి చేర్చగా, ఆస్పత్రిలో మరణించిందని తెలుస్తున్నది. ఈ ప్రమాదాన్నిగూర్చి డ్రైవరే ఆత్మకూరు పోలీసుకు రిపోర్టుచేశాడట. ఇందులో

కోలగట్లు శవం

6 తేది వుదయం ఒక పశువుల కొట్టంలో, అనుమసముద్రంవాసి కలికి కామిరెడ్డి శవం పడివుండగా కనగొనబడిందట. 5 తేది జరిగిన అగ్నిగుండం వుత్సవం చూచుటకు కామిరెడ్డి కోలగట్లకు వచ్చాడని, వుత్సవం చూచిపోయి పడుకున్నాడని, 6 తేది వుదయం అతని సోదరుడు ఆతనిని పిల్చుటకుపోగా, కొట్టంలో శవం పడివుండినదని; అతనినోట్లో ఎండ్రిన్ కలిపిన అన్నం పెట్టబడివుండినదని తెలుస్తున్నది. కామిరెడ్డికి ఆ గ్రామంలోకొందరు విరోధులున్నారని, వారు అతనిని హత్యజేసి వుండవచ్చునని అనుమానింపబడుతున్నది. పోలీస్ దర్యాప్తుచేస్తున్నది. ఇంతవరకు అరెస్టులేమీ జరగలేదు. —మా ఆ. వి.

గూడూరు మరణం


2 తేది సాయంకాలం గూడూరులో అక్కుర్తిదామోదరం అను వడ్రంగియువకుడు నిల్చివున్నగూడ్సుబండినిదాటబోయి, అది కదలగా, అతనిశరీరం నడుమువరకు రెండుతుంటలైపోయింది.

ఇలాంటి ప్రమాదాలు యెన్ని జరుగుతున్నా, నిల్చివున్న రైలుబండ్లగుండా దూరిపోయే దురలవాటు పోవడంలేదు.

—— -మా గూ. వి.

ముందు : సంక్రాంతి అభినందనలు వుచ్చుకోండి.

తర్వాత : మీ తృప్తికొరకు. మీ అభిమానమును పొందుటకు, శ్రమను లెక్కచేయక ఎన్నో క్రొత్తక్రొత్త డిజైనులు తెచ్చాము.



★

కంజీవరం -
ఔరంగాబాద్ -
ధర్మవరం -
బెనారస్ -
లక్నో ఎంబ్రాయిడరీ
టాంటాం -
పటోలా -

అన్ని రకాలూ వచ్చియున్నవి.
దయచేసి వచ్చి చూడండి

★

వందనములు:

సిల్కు ప్యాలెస్

ట్రంకురోడ్డు (Tel : 52) నెల్లూరు.

సులభమైనపద్ధతిపై రూ. 15 లకే

రేడియో పొందండి

స్కీము ప్రారంభం 1-2-65 తేది.

నెలకు రూ. 15/- ల వంతున 20 నెలలలో మీరు ఒక AKKORD లేక J. R. C. 6 వాల్వులు - 3 బ్యాండ్లు Pure A. C. రేడియో గాని లేక పోర్టబుల్ ట్రాన్సిస్టర్‌గాని లేక 'టేబుల్ ట్రాన్సిస్టర్ రేడియోగాని పొందగలరు - ప్రతినెలా ఒక బహుమతి యివ్వబడును. బహుమతి పొందినవారు మిగతా సైకం చెల్లించనవసరము లేదు.

త్వరపడువారు 4 వాయిదాల సైకం చెల్లించిన తరువాత రూ. 100/- లు డిపాజిట్టుకట్టి తగిన పూచీద్వారా రేడియో పొందవచ్చును.

పూర్తివివరములకు:-

శ్రీనివాసా రేడియో ఎలక్ట్రికల్స్,

3/2. మెయిన్‌రోడ్డు — స్టోన్‌హౌస్‌పేట,

నెల్లూరు-2.

కోట పంచాయతీ సమితి - టెండరునోటీసు

కోట బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరువారిచేత ఈ దిగువ కనపరచిన పనికి 16-1-1965 తేది సాయంత్రం 3 గంటలకు టెండర్లు తీసుకొనబడును. ధరావతు చెల్లించని టెండర్లు - నకాలములో రాని టెండర్లు నిరాకరించబడును. నకాలములో వచ్చిన టెండర్లన్నియు 16-1-65 తేదిన సాయంత్రం 5 గంటకు హాజరైన కంట్రాక్టర్ల సమక్షమున తెరువబడును. పూర్తి వివరములు ఆఫీసు పనిచేయుకాలములో తెలిసికొనవచ్చును. 15-1-65 తేదిన సాయంత్రం కోట పంచాయతి సమితికి రూ. 2—04 పైసలు చెల్లించి 5 గంటల లోపల టెండరు ఫారములు ఆఫీసునుండి పొందవచ్చును.

పనివివరం:	ఎస్టిమేటు మొత్తం	చెల్లించవలసిన ధరావతు	టెండరుఫారం ఖరీదు
కోట సమితి ప్రాథమిక పాఠశాలలకు ఫర్నిచరు ఎక్విప్‌మెంటు సప్లయి చేయుట.	రూ. 16,100/-	రూ. 800/-	రూ. 2—04

—ఇ. బాబురావు
బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు - కోట.



ఫోరం ఫార్ ఫ్రీ థాట్

ఫోరంఫార్ఫ్రీథాట్‌వారి ఆధ్వర్యాన 6 తేది సాయంత్రం వుండాపీనుభవనంలో శ్రీ ప్రైదా సుబ్బారామయ్య అధ్యక్షతన జరిగిన సభలో ఆర్థికమంత్రి డాక్టరు చెన్నా రెడ్డిగారు ప్లానింగ్‌నుగూర్చిప్రసంగించారు. మామూలు పూశదంపుడు పు ప న్యా స ం కాదిది. ప్లానింగ్‌రంగంలో వివిధ వాద ప్రతివాదాలు, మ న ం యెదుర్కొంటున్న సాధకబాధకాలు అకడమిక్ స్థాయిలో చర్చించారు. వ్యవసాయరంగంలో విద్యుత్తు, ము ఖ్యం గా సెకండరీవిద్యకు ప్రముఖ స్థానం వుండడమేగాక, విద్యను వేగాత్మక దయానికి ఒక మౌలికమైన సాధనగా మరమ్మత్తుచేసి మలిచేందుకు పథకాలు రూపొందుతున్నాయని చెప్పారు.

'నెహ్రూ' వారి నాటకాల హోరు

'నెహ్రూ' అంటే తమాషా అనుకొన్నా రేమో. నెల్లూర్లో వారి రూ ట మి వారు యింతటి నాటకోత్సవ నందడిని కల్పిస్తా రని ఎవరూ ముందు అనుకోలేకపోయారు. ఇంతకూ 'నెహ్రూ' అంటే వివరం తెల్సు గదూ, నెల్లూరు ఫిలింఆర్కైవ్‌స్టుల ఆసోసి యేషన్‌కు 'లఘు' నామధేయం!

6 తేదినుంది 11 తేది దాక-నాటిక-నాటక-ఏకాంకాత్రయ పో టీ ల ని బృహత్తరమైన యేర్పాట్లు చేశాడు. పోటీ మనస్తత్వంతో అంధ్రదేశం నలుమూలల నుంచేగాక ప్రవాసాంధ్ర దూరతీరాలనుంది కూడా 'నాటకాల రాయుళ్ళు' వచ్చారు. వారందరికీ తగినయేర్పాట్లు నమకూర్చ డమే పెద్దపని.

6 తేది మంత్రి డా. చెన్నారెడ్డిగారు వచ్చి ఈపోటీలకు ప్రారంభోత్సవంచేశారు. రేబాల లక్ష్మీనరసారెడ్డిగారు అధ్యక్షిం చారు. మంత్రిగారు ఆలస్యంగా రావడంతో సాయంత్రం 5½ కు జరగాల్సినది రాత్రి 8½ గంటలకు ప్రారంభం కావల్సివచ్చింది. ఇంత ఆలస్యంగా ప్రారంభమైనందువల్ల మాట్లాడవల్సినవక్తలు అనం నంజీవరెడ్డి, మరుపూరు కోదండరామరెడ్డి, ఇంటూరి వెంకటేశ్వరరావుగారలుమాట్లాడకుండానే, లేడీస్ ఫస్ట్ కాబట్టి శ్రీమతి రేబాల దమయంతిదేవిగారొక్కరే మాట్లాడారు.

మంత్రి చెన్నారెడ్డిగారు మాట్లాడినంత వరకు గడుసుగానే మాట్లాడినారు. నెల్లూరువారు నాటకరంగంలో నుప్రసిద్ధులుగా అనేకమందిప్రఖ్యాతిగడించారంటూ, ఉదాహరణకు ఫస్ట్‌డార్లరు చంద్రశేఖరాన్ని పేర్కొన్నారు. రాజధాని నగరమైన హైదరాబాద్‌లో నాటక-సినిమా-సాంస్కృతిక వాతావరణాన్ని కల్పించేందుకు ప్రభుత్వం కొన్ని నగదు బహుమానాలు మొదలైన వసుపాయాలు కల్పిస్తే "నెల్లూరుజిల్లాలో వొక ముఖ్యమైన పెద్ద మనిషి" ప్రభుత్వానికేదో విన్నవిట్టినట్లు న్నదని విమర్శచేశారన్నారు. (ఇంతకూ ఆపెద్దమనిషి యెవరోమరి?)

మంత్రిగారు చేసిన ప్రసంగంలో మరో ముఖ్యమైన విషయం వుంది. రాజధానిలో 'బాలభారతి' పేరిట 15 ఎకరాల స్థలంలో వొక సుందరమైన భవనాన్ని, ప్రదర్శన శాలను నిర్మించనున్నారట. అట్టనే ప్రతి జిల్లాకేంద్రంలో వొక థియేటరును నిర్మిం చేందుకు వొక పథకం తయారైందనీ, ఆ వ. వారు శ్రద్ధతీసుకొని ముందుకొస్తే ప్రారంభనిధిక్రింద లక్షరూపాయలందాక మంజూరు చేయగలమనీ, ఈ యేర్పాట్లన్నీ వచ్చే బడ్జట్‌లోనే వుండేటట్లున్నాయనీ చెప్పారు. మంత్రిగారు సంతోషకరమైన వార్తనే చెప్పారు మొత్తానికి. మంత్రిమొదటి నాటకం 'భయం' అయినదాక వుండినారు.

ఇక పోటీలసంగతి: కోజా వొకటి రెండు నాటకాలు, వొకటి రెండు నాటికలు, రెండు మూడు బహుపాత్రాభినయ ప్రదర్శనలు పెట్టారు. ఇవన్నీ అయ్యేటప్పటికి వేకువజాము 3, 4 గంటలవుతున్నది.

అ ఖరుగా వొ క దిన్న విషయం గూ డూ రు సంస్కృతి సమ్మేళనంవారు నాటకపోటీల్లో గూడూరువారిని కొందరిని జడ్జీలుగా నియమించారని నానా కాకిగోల చేసిన ఈ ఫిలింఆర్కైవ్‌స్టులు యిపోటీలకు యిద్దరు నెల్లూరువారిని నియమించడం కాసుందా? అని నిలదీసి అడుగుతున్నాను. ఎవరికైనా తమదాక వచ్చేవరకు తెలియదు లేండి!

మీరాబాయి

నాటకరంగంలో అనుభవమూ, అభినివేశమూవున్న శ్రీ యం. విశ్వనాథరెడ్డి-చంద్రబాల - కొండేటి - రామనుబ్బారెడ్డి బృందంవారు న్యర్థీయ కవికోకిలగారి 'మీరాబాయి' నాటకాన్ని ప్రదర్శించారు, టౌన్‌హాల్లో. 2 తేది రాత్రే రెండుప్రదర్శనలు- ఒకటి ప్రత్యేకంగా స్త్రీలకు, మరొకటి పురుషులకుఇచ్చారు రాత్రి 3 గంటల దాక. ఇంత అలుపెరుగనిశ్రమ తీసుకొన్నందుకు వారినిఅభినందించాలి. నిజంచెప్పాలంటే దురదృష్టవశాత్తు నేను నాటకం చూడలేదు. అయితే నేను సేకరించిన క్రిటికల్‌అభిప్రాయంప్రకారం నాటకాన్నిఅంత రక్తికట్టించలేకపోయారనే చెప్పాలి. నాటకాన్ని బాగా కుదించివేసి, పాటలు బాగా చేర్చినట్లున్నారు. వదినంవత్సరాలవితల ప్రదర్శనకునోచుకోని 'మీరాబాయి'ని తీసుకొని ప్రదర్శించడంమాత్రం శ్రీ విశ్వనాథ రెడ్డిగారి నాటక కళాభియదికి దర్పణం.

నాటకం - నాటిక

3 తేది టవున్‌హాల్లో ప్రగతిఆర్టుథియేటర్సువారిచే శ్రీ ఎ. సుందరరామయ్య దర్శకత్వాన న్యర్థీయ 'ఆవసరాల'వారి నాటకం 'వంజరం' ప్రదర్శించారు. నాటకము ఎట్టావుందంటున్నారుకదూ! అసాంతము చూడలేక మధ్యలోనే వచ్చేశాను. నటబృందంలో హాస్యపాత్రధరించిన ఒక్క సుందరరామరెడ్డిగారుమాత్రం బాగా నటించి తనుక్కుమనిపించారు.

4 తేది యంగ్ ఆర్టిస్టు బృందం వారిచే ఖాదర్ దర్శకత్వాన 'దేవాంగపిల్లలు' నాటికను ప్రదర్శించారు. నాటిక కాల దోషంపట్టించే. పేరుమాత్రం ఎబ్బెట్టుగా వుంది. కాని నటనలో, నిర్వహణలో నత్తా లేకపోలేదు. ఖాదర్, పి. వి. రమణారెడ్డి గారలుమాత్రం నిండుగా, హుందాగా నటించారు. మద్రాసు నటీమణి అట 'యమున' నటన చప్పగావుంది ప్రధాన లోపంగా వరిణమించింది. నాటకానికి ముందు ఎన్. ఎన్. కృష్ణమూర్తి, రేబాల దమయంతిదేవి, బండి గురవారెడ్డి ప్రభృతులు వుపన్యసించారుకూడా.

రివిన్యూ మంత్రి

(మొదటి పేజీతరువాయి)

వున్నవని ఒక విలేఖరి మంత్రిగారి దృష్టికి తెచ్చారు. అలాంటివి వున్నట్లు తనకు తెలియదని చెప్తూ, పరిశీలించవలసిందిగా కలెక్టరుగారిని కోరారు.

రివిన్యూమంత్రిగారి పత్రికావిలేఖరుల గోష్ఠిలో పెల్లుబైన మరొక ము ఖ్యమైన విషయం, ఇనాందారులకు రక్షణకల్పించే విషయంలో వారు బాల వూనికతో వున్నారని, సాధ్యమైనంతత్వరలో ఎస్టేటుల్యాండు ఆక్టు 3 (2) ది సెక్షన్‌కు సవరణ తేగలరని అర్థమైంది. అయితే చట్టం సవరిస్తే పాతవన్నీ తిరుగతోడబడే చిక్కున్నదని, వివిధంగాచేస్తే ప్రస్తుతం నిల్వవున్న ఇనాములలోని రైతులకు సహాయం జరుగుతుందా అనేది అలోచిస్తున్నామని మంత్రిగారన్నారు. చట్టానికి ప్రస్తుతం నిల్వలో వున్న ఇనాంగ్రామాలను షెడ్యూలుగా చేర్చడం ప్రయోజనకరంగా వుండగలదేమోనన్న సూచన వారి ఆలోచనలో వున్నట్లున్నది. ఈ ఇనాందారుల సమస్య విశాఖ, నెల్లూరు జిల్లాల్లో తప్ప మరే జిల్లాలో లేదని; శ్రీ బెజవాడ గోపాలరెడ్డి గారు కనవడినవుటలా ఇనాందారుల విషయం ఏమిచేశావని తనను ప్రశ్నిస్తున్నారనికూడా శ్రీ రామచంద్రారెడ్డిగారన్నారు. విశాఖజిల్లాలో 15, నెల్లూరుజిల్లాలో 45 ఇనాం గ్రామాలు వున్నవన్నారు.

(జిల్లాలో మంత్రిగారి సందార వివరాలు మరువారం) —మా. వి.

నెల్లూరు ముచ్చట్లు

(6-వ పేజీ తరువాయి)

గోధుమ, 75 బస్తాల రవ్వ, 150 బస్తాల మైదా విడుదలచేశారు. చక్కెర కార్డుకు మామూలు 3 కిలోలే యిస్తారట. సంక్రాంతి సంగతి?

శ్రీరాములు విగ్రహం

నెల్లూరు మాలపేటలో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి క్రిందివిధంగా దాతలు విరాళాలు యిచ్చినట్లు శ్రీ తుమ్మల వెంకట్రామారెడ్డిగారు తెలియజేస్తున్నారు.

బీదెల్ల కోశయ్యశ్రేష్ఠి రూ 116 లు; పినుగ పట్టాభిరామరెడ్డి రూ 100 లు; మహమ్మద్ ఇబ్రహీంసాహెబు రూ 50 లు; కాంతిస్టోర్సు రూ 30 లు; పూర్ణచ్యాంటీ, ఎం. డి. నద్దూన్‌సాహెబు, ఇ. పద్మనాభ రెడ్డి తలా రూ 25 లు; ఎతిరాజ్‌స్టూడియో, నుంకు వెంగన్న చెరి రూ 20 లు; డాక్టరు జె. శేషారెడ్డి, మధు పిజన్సీ, పొణకా రామచంద్రారెడ్డి, పి. వి. రమణారెడ్డి తలా రూ 10 లు; వై. వీరారెడ్డి, ఆర్. నరసింహులుశ్రేష్ఠి చెరి రూ 5 లు-ఇంత వరకు విరాళాల మొత్తం రూ 834 లు.

కలరా

పొదిలి, (ఒక గ్రామం), కందుకూరు (7 గ్రామాలు), కనిగిరి (ఒక గ్రామం) తాలూకాలలో 2 తేదితో అంతమైన వారంలో 24 మందికి తగిలి 10 మంది మరణించారు.

నెల్లూరు బజారు

మొలగొలుకులు		485-00 నుండి 520-00 వరకు
క్రొత్త జి. వి.		385-00
కేనర్లు		320-00
చిత్తనాలఉలవలు	42 కి.(తూ1-కి.)	48-00
	2 వరకం	44-00
చిత్తనాల పిల్లిపెనలు	,,	40-00
వెంపలి	,,	20-00

బనగానిపల్లె డి॥ ము॥ కోర్టులో

I. A. 371 of 64 O. S. 119 of 64

కొవ్వల వెంకటరెడ్డి వగైరా —అర్జీదార్లు.

అంబటి పెద్దిరెడ్డి —రెస్పాండెంటు.

పై దావాను వాదులు తమ తరవున యున్నూ, చింతలాయపల్లె గ్రామప్రజల తరవునయున్నూ దాఖలు చేయుటకుగాను అనుమతికొరకు సి. పి. సి. ఆర్డరు 1 రూలు 8 క్రింద (Representative Cpaacity) ప్రైకోర్టులో అర్జీని దాఖలు చేసియుంటున్నారు. సదరుఅర్జీ 18-1-65 తేదికి వాయిదావేసియున్నది. కాన ఆపేవ ణలున్నవారు ప్రైకోర్టులో తెలుపుకొనవచ్చును.

—ఆవుల కొండారెడ్డి, అడ్వకేటు.

యేలూరు డిస్ట్రిక్టు మునసబ్ కోర్టులో

E. P. No. 200 of 1963. O. S. No. 128 of 1962.

(1) మొబవర్తి బుజంగరావు (died) L. Rs. Sons యా. రఘునాథరావు అండ్ కో., —వాదులు.

నరివల్లి కనకాంబరం ... ... —ప్రతివాది.

ఈ నెంబరులో ప్రతివాది తా॥ ఈ దిగువ స్థిరాస్తిని 25-1-1965 తేదిన వగలు 11 గంటల లగాయతు ప్రై కోర్టువారిచలన వేలము చేయబడును.

అస్తివివరము:- పశ్చిమ గోదావరిజిల్లా, పిలారు తా॥ ఫీమడోలు సబ్ డి. లో చేరిన నానిగూడెం గ్రామంలోని ప్రతివాది, వాడికి అస్వాధీన తనభా వుందినట్టిన్ని, యాంము రావలసినట్టిన్ని తనభా అస్తివిపరము:-

(1) సర్వే నె. 445/1 కు నరైన రివిజ్ సర్వే నె. 226/6 రు, య 0-47 ట్లు

(2) నె. 481/20 రు డిటో నె. 225/3 రు, య 0-48 ట్లు

(3) నె. 445/25 రు డిటో నె. 232/2 రు, య 1-06 ట్లు

—మొత్తము:- య 2-01 ట్లు

అప్లాండు శిరాయితి పల్లం భూమిన్ని.

(4) ప్రతివాది కత్తుల వీరమ్మ అనే శాంతమ్మవల్ల క్రయం పొందిన పల్లం సర్వే నె. 445/1 రు, య 2-35 ట్లలో, య 0-70 ట్లుకు హద్దులు:- [తూ] ప్రతివాది తాలూకు భూమి [ప] కంచర్ల వరదయ్య భూమి [ప] బెజవాడ రామయ్య భూమి [వ] ప్రతివాది తా॥ పై నెంబర్లభూమి. 1 to 4 items Value D. H. Rs. Value Rs. 1000 Subject to mortgage 9-4-59. Upset price Fixed Rs. 2000. Subject to mortgage 9-4-59. Encumbrance Certificate Obtained 1-1-51 to 29-3-63.

(1) Vol. 500. Page 493- Doct. 1314/59, 9-4-59 తేది వాదిపేర ప్రతివాది రూ. 200/- లకు వ్రాసిన్ని అస్వాధీన తనభా యిది వాదిపేర ప్రతివాది వ్రాసిన అస్వాధీన తనభా దస్తావేజు అయియున్నది.

(2) 502. 401. 1315/59, 9-4-59 తేది ప్రతివాదిపేర కత్తుల శాంతమ్మ వ్రాసిన సేల్‌డీడు. యిది ప్రతివాదియొక్క ప్రైటిల్‌డీడు అయియున్నది.

(3) 524. 128. 1615/60, 9-6-60 తేది రూ. 300/- లకు వాదిపేర ప్రతివాది వ్రాసిన అస్వాధీన తనభా యిది దావా తనభా దస్తావేజు అయియున్నది.

(4) 540. 289. 2-12-60 ప్రతివాది గవర్నమెంటుకు వ్రాసిన లోను.

(5) 546. 291. 1615/60, 2-12-60. డిటో

Subject to mortgage 9-4-59 తేది యాలము కావలెను.

4, 5 బకుములు లోన్ను దావా తనభాదర్మిలాను వ్రాసినంపన లోబడనక్కరలేదు.

—సి సీతారామయ్య, వాదుల అడ్వకేటు.

అతిత్వరలో మద్రాసులో మరో మంచి హోటల్

హోటల్ ఆనంద్

67, సర్ ఉస్మాన్‌రోడ్డు - టి. నగర్ - మద్రాసు - 17.

(మాంబళం బస్‌స్టాండువద్ద)

సింగిల్ రూములకుకూడా అటాచ్డ్ బాత్‌రూములతో, స్ప్రింగ్ మంచాలు, మొసాయిక్ ఫ్లోరింగ్ వంటి నవీన వసతులతో, అలంకరణలతో ఆహ్లాదకరమైన వాతావరణంలో, సౌకర్యవంతమైన ప్రదేశంలో నెలకొల్పబడుతున్నది.

శుచి, రుచులతోకూడిన శాకాహార గృహ భోజనం మా ప్రత్యేకత

మద్రాసుకు వచ్చినపుడు మా హోటల్‌లో తప్పక విడిదిచేయండి

—కేతిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, ప్రొప్రయిటరు.

ఉత్తమ గ్రంథములు

మానవల్లి వారి శ్వవారి భారత భాగవత రామాయణాది సంస్కృత ఆంధ్ర గ్రంథము - వేదమువారి శృంగార నైషధాది ప్రబంధములు. ఇంకను హిందీ - ఇంగ్లీషు పుస్తకములు లభించును. ఏ పుస్తకములు కావలసినను సరస్వతీ గ్రంథమాల పుస్తకములు తెప్పించి ఇవ్వగలము.

శ్రీ చదలవాడ జయరామశాస్త్రిగారి రచనలు:-

1. గణపతి శతకము రు. 0-25
2. విక్రమసింహపురి రామాయణం బాలకాండ, నిర్వచనము 1550 పద్యాలు 4-50
3. ననత్సుజాతీయము, శంకర భగవత్పాద భాష్య సహారము టీకా తాత్పర్యము 3-50
4. దేవీప్రశస్తి లలిత, చండి, దేవులచరిత్రము భావనోపనిషత్తు సభాష్యము 2-00
5. భీష్మస్తవరాజము టీకా తాత్పర్య సహితము 1-50
6. సరస్వతీ ప్రసాదము 16 కథలు 0-75
7. నందనవనంతము 4 కథలు 0-75
8. „ 2.వభాగం 5 క. 0-87
9. గోమహిమాను దర్శనం గోసూక్తము 0-75
10. శ్రీహర్షుడు నైషధకర్త చరిత్రము 0-50
11. బాలభారతి 0-62
12. స్తోత్రపంచకము 1-00

చదలవాడ జయరామ శాస్త్రి అండ్ సన్స్,
ట్రంకురోడ్డు—నెల్లూరు.

నారసింహ ట్యుటోరియల్ కాలేజి
(నాలిచీధి- బ్రాహ్మణపున్‌పేట)
నెల్లూరు-2.

గడచిన సెప్టెంబరు - అక్టోబరు పరీక్షలలో మా ఫలితములు చూడండి.
7-వ ఫారం 75% మెట్రిక్యులేషన్ 75%
P. U. C. 65% S. S. L. C. 68%
రిజల్టులు రాగానే వివరములు ప్రకటించెదము - చాలా తక్కువ ఫీజుతో అన్ని సబ్జక్టులలో — అన్ని తరగతులతో బోధన జరుగుచున్నది.
వెంటనే మా కాలేజీలో చేరి విజయము పొందండి.

సి. వి. యల్. యన్. రావు,
M. A. B. Ed.
ప్రిన్సిపాల్.

In the Court of the District Munsiff of ELURU.

E.P. 89 of 61. O.S. 236 of 59.
The State of Andhra Pradesh —Decree Holder.
Sri Kalidindi Subba Raju —Judgment Debtor.

The Garden land mentioned in the schedule shown here under will be sold in public auction by the court on 11-1-65. SCHEDULE:-

Garden land situated in Kavagunta, Eluru Tq., west Godavari Dt., Ac 4—68 cents in R.S. No. 1 bounded in the.

East: Punta, South; Ghanta Rama Kotamma, West. Joint way, North: Ghanta Rama Kotamma Upset price Rs. 1600/-
—M. Venkatarao, Advocate.

కాలం.. కాలం..
కేశవమూర్తి

(3 వ పేజీ తరువాయి)

ఇప్పుడీ ఇంకో 'ఐస్టుల' మహానియంత ఒకపెద్ద పథకంవేశాడు. ప్రపంచంలో వుండే ఏక హిందూ ప్రభువును పిల్చి, నాగపూర్‌లో ఆయన చేత రాష్ట్రీయ స్వయంసేవక సంఘసమావేశాన్ని పెద్ద సంరంభంగాఆవిష్కరింపదలచుకున్నాడు. ఈ 'హిందూ ఇస్టుల' తాత్పర్యం?

మరాఠ మత పీఠాధికారి+రాజ్యాధికారి అయిన 'పెద్ద' వచ్చి దేశంలో గావు సంరంభం జరిపిందితే, ఆనందంతో దానిని ఆహ్వానించిన మన 'లౌకిక' ప్రభుత్వం దీనికేమంటుందో చూదామని ఒక అభిప్రాయం గావచ్చును. రెండవది, హిందూ సార్వభౌముడు సాటి 'హిందూ' (అత్యధిక హిందూజనాభాగల) రాజ్యాన్ని విరోధించే ముస్లింరాజ్యం నియంతతో ఏవిధంగా 'పొత్తు' కుదుర్చుకొనెనో తెలుసుకుందామనే అభిప్రాయమూ గావచ్చును. ఏమైనప్పటికీ ఈ 'హిందూయిస్టుల' మూలాన నేపాళం మనకు చేరువై, నేపాలనరేంద్రుడైన మహేంద్రునిమూలాన ఈ 'హిందూ ఇస్టులు' మరింత బాధ్యతగల్గి ప్రవర్తించగల్గితే, దేశానికి రెండువిధాల లాభం కలుగుతుంది.

* * *

ఎర్రచైనా వుపకారం మనం యెన్నటికీ మరువలేము. పొరపాటునగూడా మరపురాకుండా, ఎప్పటికప్పుడు మనకు అది మేల్కొల్పు పాడుతూవుంటుంది.

దానికిప్పుడు సిక్కింలో త్రోవదొరికింది. అనేకసార్లు సరిహద్దులను వుల్లంఘించింది. దీనివిషయమై యిక మనం చేయవలసిందేదో చేస్తామనుకోండి.

ఈ రంగంలో మునుపు మనందూపిన అశ్రద్ధనుగూర్చి, 1964 అక్టోబర్‌లో ఆ ప్రాంతాలు పర్యటించివచ్చిన డాక్టర్ రామ్ మనోహరలోహియా ('కరెంట్' 1964 డిసెంబర్ 19 సంచికద్వారా) తెలియజేసిన విషయాలు గమనింపదగినవి. తప్పులెంచడం ఈయన పరిపాటిగనక, ఈయన యేంచెప్పినా లక్ష్యపెట్టగూడదనే వైఖరి ప్రమాదకరం. లోహియా విమర్శతో మనం ఏకీభవించినా, ఏకీభవించకున్నా ఆయనవ్యాఖ్యను మనం గమనించక తప్పదు. ఇక వింటారా?

లో. ఉవాచ: "సిక్కిం నేను వెళ్ళినప్పల్లా నన్ను నేనొకప్రశ్న వేసుకుంటాను—ఇది టిబెట్టునాక్రమించిన ఎర్రచైనా దొక్కలో బల్లెమా లేక ఇండియాలోకి ప్రవేశించే ఎర్రచైనాసేనకు దారిలోగల నల్లయి స్థావరమా?

"ఈసారి నా సిక్కిం యాత్రలో నాకు నిరాశ నిండింది. చైనా ఈ ప్రాంతాన్ని కబళించదలచుకుంటే, కొన్ని గంటల్లో అది సాధ్యమవుతుంది. ఇండియా ప్రభుత్వాన్నిబూచి ఎర్రచైనా భయపడడంలేదు. అంతర్జాతీయ పరిణామాలకు భయపడి ఎర్రచైనా జంకుతున్నది."

ఇప్పుడిక అభయంకూడా పోతున్నదాయేమి?

ఇండియా ప్రభుత్వంపై లోహియా గావించే విమర్శతో మేము ఈషణ్మాత్రం అంగీకరించం. ఐనా విందాం, ఈయన యాత్రామకీవాలను:

"నేపాల్, భూటాన్, సిక్కిం ప్రాంతాలలో పలుకుబడి గలవారంతా-ప్రభుత్వాలు, తదితరులు ఇండియా—చైనాల మధ్య అతీనంగా వుంటున్నారు. ఇది అక్కడ అవరించిన పెద్దజాడ్యం. ఆలీన విధానాన్ని ఇంత ప్రమాదకరంగా త్రిప్పి అక్కడ అచరిస్తున్నారు. ఇది చాల అపాయకరం.

"ఈపద్ధతిలో తమకు ఇండియా-చైనా-రెండుదేశాల పద్ధసం చీ పోటాపోటీగా సాయం దొరుకుతుందని వారి అభిప్రాయం.

"అక్కడి ప్రజల మానసం మెత్తటి బెండువలె వున్నది. దానిని గట్టిపరచి, స్వేచ్ఛ-ప్రజాస్వామికం - పారస్వత్వాలు-నియంతృత్వంపై ద్వేషం-ఇత్యాది గుణగణంతో పదిలపరచవలసియున్నది. లేకుంటే ఆశాలేశం లేనేలేదు.

"ఉదా:- సిక్కింలో 1962 నుంచీ ఒక బహిరంగసభలేదు. చైనా దండయాత్ర తదుపరికూడా ఒక్కసభ జరగలేదు. అక్కడి రాజకీయ జీవనం ఎటువంటిదో ఇందుమూలంగా తెలుస్తున్నది. అక్కడ ప్రజాహితజీవనమనేదానిని ప్రోత్సహించడానికి ఇండియా ప్రభుత్వం ఏమీచేయదు. సిక్కింవల్ల ఎన్నోబాధ్యతలు మనకున్నవి. ఐనా ఇండియాప్రభుత్వం పట్టించుకోదు. మనం ఏంచేయగలం? — అనే నిస్సహాయతను వెల్లడిస్తుంది. సాయం (Aid) లభ్యంచేసి ఆప్రజల సానుభూతిని పొందడం సాధ్యమని ఇండియా ప్రభుత్వపు అభిప్రాయం.

"ఐతే, సిక్కింలో నాకనిపించేదేమంటే, అమెరికన్ల సాయంపొందిన దేశాలలో ఎట్లా వుంటుందో, ఇక్కడా అట్లే వున్నది. ఇచ్చినదానిని పుచ్చుకున్నవాడు కృతజ్ఞత వెల్లడించక, ఇంకా కావాలంటాడు. ఆకోర్కె తీరిస్తే సరిపోతుందని దాతభావిస్తాడు. ఎంతటి అశ్రద్ధ-నిర్లక్ష్యం?

"సిక్కిం అంటే నాకు నాదేశంగదా! అటువంటప్పుడు ఇండియా-సిక్కిం మైత్రి సంఘాలవంటి సంస్థల విషయంవిని చిరాకువుడుతుంది. సిక్కిం ఏ రాజకీయస్థాయిలోనైనా వుండనీయండి. ఏమైనాసరే సిక్కిం-ఇండియా వేర్వేరు కావుగదా! నేపాల్, భూటాన్, సిక్కిం, ఇండియా-ఇవన్నీ ఒకదానిలో ఒకటి కలిసివుండేవి. ఇందులో ఏ భాగమైనా ఇండియా-చైనాల మధ్య ఆలీనంగా వుండడం మనస్సుకు బాధ కలిగిస్తుంది."

ఈ ధోరణిలోనే లోహియా ఇంకా కొన్ని వ్యాఖ్యానాలను ఆ ప్రకటనలో చేశాడు. ఈ వరస మాకు నచ్చలేదు. ఇండియా ప్రభుత్వ విధానాన్ని విమర్శించవలసింది అట్టిదృష్టి కోణంతోగాదని మా అభిప్రాయం.

ఐనప్పటికీ, ఒక సుప్రసిద్ధుడు గావించిన వ్యాఖ్యను చదువరులకు సమయాని కందించే సంకల్పంతో దానిలోని కొన్ని భాగాలను ప్రస్తావించాము.

—

ఉన్నమాట—

(4 వ పేజీ తరువాయి)

కొద్దిమంది పెకింగీయుల అరెస్టువల్ల దేశానికి వారి ప్రమాదం పూర్తిగా తొలగలేదని మాత్రం గట్టిగా నమ్మవలసివుంటుంది.

స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ రంగాగారు, కొంతమందిని అరెస్టుచేయడంకాదు, ఆ పార్టీనే నిషేధించాలని సూచించారంటే, అదేమీ విపరీతమైన సూచనకాదు. చేతులు కాలినతర్వాత ఆకులుపట్టుకున్నా పాకజే, పట్టుకోకపోయినాపాకజే!

* * *

ఒక హైదరాబాదు ఇంగ్లీషు వారపత్రిక ఒక సముచితమైన విషయాన్నే ప్రస్తావించింది. దేశభక్తిని శంకించి కారాగారవాసానికి పంపించిన శ్రీ పుచ్చలపల్లి సుందరయ్యను ఆంధ్రప్రభుత్వం ఇంకా అభిమానించడం, ఆదరించడం అన్యాయమని ఆ పత్రిక విమర్శ. చైనాదండయాత్ర సమయాన్నుండి వీరి వైఖరి, విధానం సువ్యక్తమైనా సుందరయ్యగారిని రాష్ట్రపరిపాలనా సంస్కరణ సంఘంలో సభ్యుడుగా నియమించడం, ఒకవేళ నియమించినా అరెస్టు తర్వాత యింకా అట్లనేవుంచడం అన్యాయమని ఆ పత్రిక అభిప్రాయం. నిజమేకదా!

అది రాజకీయపుపెత్తగడో, లేక వ్యక్తిగత అభిమానమోకాని, కాంగ్రెస్‌లోని శ్రీ నీలం సంజీవరెడ్డిగారి వర్గము, కమ్యూనిస్టుపార్టీలోని శ్రీ పుచ్చలపల్లి సుందరయ్యగారి వర్గముమధ్య ఒక విధమైన స్నేహానుబంధం చాలకాలంగా వుంటున్నది. అది కేవలం స్నేహానుబంధమేకాదు, అది ఇచ్చిపుచ్చుకునే వ్యవహారంగాకూడా అభివృద్ధి చెందింది. దీనినే రాజకీయజ్ఞులు తమ పరిభాషలో లాలాదీ అంటారు. సుందరయ్యగారంటే శ్రీ సంజీవరెడ్డిగారికి అభిమానం; సంజీవరెడ్డిగారంటే శ్రీ సుందరయ్యగారికి గౌరవం. ఇది సుందరయ్యగారిపట్ల సంజీవరెడ్డిగారి ప్రభుత్వవైఖరిలో, సంజీవరెడ్డిగారి ప్రభుత్వంపట్ల శ్రీ సుందరయ్యగారి సంబంధంలో ప్రతిబింబిస్తూ వుండేది. శ్రీ సంజీవరెడ్డిగారు సుందరయ్యగారిని ఏదో ఒక చిన్నపదవితో గౌరవిస్తే, సుందరయ్యగారు సంజీవరెడ్డితో సహకరించేవారు. ఈ నాయకులిరువురి ఈ పరస్పరానుబంధం గత జనరల్ ఎన్నికలలో బాగ పనిజేసింది; జిల్లా జిల్లాలకు వ్యాపించింది. కొన్నిచోట్ల కాంగ్రెస్‌ను తేల్చింది; కొన్నిచోట్ల ముంచలేక తేల్చలేక విఫలమైంది. ఈ అనుబంధం వల్ల ఎవరు ఎవరికి ఎక్కువ వుపయోగపడినారో, ఎవరు యెవరిచేత యెక్కువగా మోసపోయారో, సమష్టిఫలితం యేమిటో అంచనావేయగల 'సరకు' నావద్దలేదు. అందువల్ల ఆ విషయం వదిలేస్తాము.

సంజీవరెడ్డి-సుందరయ్యగారల మధ్య వుండి, బ్రహ్మానందరెడ్డిగారి హయాంలో కూడా కొనసాగిన ఈ స్నేహ సత్సంబంధాలు, ఎందరెన్నసుకున్నా, ఇంతవరకు చెల్లాయి, చెలామణయ్యాయి. అతివాద కమ్యూనిస్టులు దేశభద్రతకు ప్రమాదకారులని కేంద్రం భావించి, శ్రీ సుందరయ్యను కూడా అరెస్టు చేసినప్పుడు, వారికిచ్చిన స్వల్పపదవులను తీసివేయమని ఎవ్వరూ ఆంధ్రప్రభుత్వాన్ని కోరవలసిన అవసరం వుండకూడదుగదా!

* * *

భర్తల స్థానాలకు భార్యలు వారసులవుతున్న రోజులుగా వున్నవి ఇవి—ముఖ్యంగా ప్రజాప్రాతినిధ్య పదవులకు సంబంధించి.

సింహళంలో బండారునాయకే హత్యకు గురికాగా, ఆయన అర్థాంగి శ్రీమతి సిరిమావో ఆ ప్రధానిత్వానికి అర్హురాలైంది. ప్రపంచంలో ఇటీవల మనకు తెలియవచ్చిన యిలాంటి సాదృశ్యం యిదొక్కటే.

మనదేశంలో మాత్రం ఈ సంప్రదాయం సర్వసాధారణం. కాంగ్రెస్ అగ్రనాయకులందరి అభిమానాన్ని చూరగొని ఆకస్మిక అకాలమరణానికి గురియైన కాంగ్రెస్ కార్యదర్శి రాజగోపాలంగారి స్థానంలో, రాజ్యసభకు ఆయన సతీమణి ఎన్నుకోబడింది. మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా మధ్యలోనే మరణించిన కన్నంవార్ అర్థాంగి పార్లమెంటు సభ్యత్వాన్ని పొందింది. ఇవి నిన్న మొన్నటి సంఘటనలు. లోగడ ఆంధ్రలో, స్వర్గీయ సత్యనారాయణరాజుగారి ధర్మపత్ని శాసనమండలికి ఎన్నుకోబడింది. ఇంకా ముందు కీర్తిశేషుడు సిరుకొండ రామారావుగారి భార్య ఆయన స్థానంలో శాసనసభ్యురాలైంది. ఇలాంటి సాదృశ్యాలు దేశంలో యింకా ఎన్నో వుండవచ్చు.

అర్హతుంటే ఇలాంటివాటికి ఆక్షేపణ వుండవలసిన అవసరంలేదు. నెహ్రూ చెల్లెలని శ్రీమతి విజయలక్ష్మిపండిట్ పార్లమెంటుకు అనర్హురాలని అనగలమా? కీర్తిశేషులమీద ప్రేమ గౌరవాలుంటే, వారి కుటుంబాలకు మరేవిధంగానైనా సహాయపడవచ్చు. అంతేగాని, అర్హతలేనివారికి పదవీ ప్రదానాలు జరగడం ప్రజాస్వామ్యానికి మంచిదికాదు. తమపట్లవున్న ప్రజాభిమానాన్ని, తమ పార్టీకున్న ఎదురులేని బలాన్ని కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ సంస్థ ఈ విధంగా వుపయోగించుకోకుండడం ధర్మం.

—

హైదరాబాదులేఖ

(4 వ పేజీ తరువాయి)

పెల్కిగాప్ ఉద్యోగుల్లో కార్మికుల్లో బలంగా వున్నారు.

హా. టా. ప్రే. యూ కా. మహాసభ తీర్మానాలు పరిశీలిస్తే ఒక విషయం స్పష్టపడుతుంది. వారుకూడా అందరివలె రేషనింగ్ కోరారు. ధరలను అరికట్టాలన్నారు. చౌకడిపోలద్వారా ధాన్యం సరఫరా చేయమన్నారు. కాని పారిశ్రామిక పాలసీల గురించిమాత్రం వారు నిర్దుష్టంగా ప్రభుత్వపు సోషలిస్టు విధానాన్ని బలపరుస్తున్నట్టుగాకూడా కనపడడంలేదు. "యజమానులు ఎవరైనప్పటికీ" అనే ధోరణిలోనే వారి తీర్మానాలన్నీ వ్రాసారు. ఈ మహాసంస్థ నాయకులలో ఎవరో కొందరుతప్ప రాష్ట్రాలస్థాయిల్లో విద్యావంతులు రాజకీయ చైతన్యవంతులు బహుస్వల్పం. వీరంతా బిర్లాలాంటి పెద్ద పారిశ్రామికవేత్తల కీలుబొమ్మలుగా చలామణి అవుతారు. వీరికి కార్మికుల్లోవున్న పలుకుబడికి కారణం ఒకటే. కార్మికులకు కష్టం లేకుండా ఏవో కొన్ని కోరికలు అంతో ఇంతో సాధించి పెడ్తారు. కనీసం సాధించగలరన్న ఖ్యాతి వీరికుంది. అయితే వీరిలోమినహాయింపు లేకపోలేదు. కొందరు నిజాయితీపరులైన కార్మిక నాయకులు వున్నారు. కాని కార్యకర్తలలో అధికసంఖ్యాకులు, వారు కార్మిక నాయకులో, యజమానుల యేజంట్లో నిర్ణయించడం కష్టం.

—

చిత్రజగత్

(9 వ పేజీ తరువాయి)

సౌలభ్యాల దృష్ట్యాకాని హైదరాబాద్‌లో కాకుండా యితరచోట్ల షూటింగ్ (స్టూడియోల్లోనైనా) జరుపుకోవచ్చు. జనవరి 1964 నుంచి మార్చి 1966 వ సంవత్సరం లోగా నిర్మితమైన చిత్రాలు పై నిబంధనల దృష్ట్యా బహుమతికి అర్హమైనవిగా ఉంటవి. 1964 వ సంవత్సరంలోనే యిక్కడ నిర్మించే చిత్రాలకుమాత్రం - హైదరాబాద్‌లోనే రిజిస్టర్డు కార్యాలయం ఉండాలనే నిబంధన వర్తించదు.

'ఫిలింకాలనీ' నిర్మాణానికై హైదరాబాద్-బొంబాయిరోడ్‌లోనున్న మంజీరా వాటర్‌వర్క్సు ప్రాంతాల 200 ఎకరాల స్థలనిర్ణయం జరిగింది. దీనిని 20 ఎకరాల యూనిట్‌గా విభజించి గృహనిర్మాణానికి, స్టూడియోనిర్మాణానికి, సినిమావారికి కొద్ది నామమాత్రధరకే ఇవ్వబడుతుంది. రెండు మూడునెలల్లో ఈ ప్రాంతానికి సిటీబసు సాయము, ఎలక్ట్రిసిటీ సదుపాయాలు కూడా కలిగించబడుతవి. ఇప్పటికప్పుడే స్టూడియోనిర్మాణానికి అయిదు లక్షల రూపాయల అప్పుకు రెండు అప్లికేషనులు వచ్చాయి.

కథాచిత్రాలకు, విద్యావిషయకచిత్రాలు, బాలలచిత్రాలు, డాక్యుమెంటరీచిత్రాలలోని ఉత్తమచిత్రాలకు మొత్తం యాభైవేలరూపాయల విలువగల బహుమతులు యివ్వటానికి ప్రభుత్వం నిర్ణయించింది. తొమ్మండుగురు సభ్యులతోకూడిన ఒక కమిటీవారు యేటా ఉత్తమచిత్రాలను ఎన్నికచేస్తారు.

ఉత్తమ కథాచిత్రానికి పదివేల రూపాయల బహుమతి లభిస్తుంది. ద్వితీయ బహుమతిగా అయిదువేలు, తృతీయబహుమతిగా మూడువేలు యిస్తారు. ఈ దర్శకులకు 5 వేల రూపాయలు; 3 వేల రూపాయలు యిస్తారు. తృతీయ బహుమతి వచ్చిన దర్శకునికి యోగ్యతా పత్రాన్నిస్తారు.

—

చిత్ర జగత్

★ ★ ★ కొలను: బ్రహ్మానందరావు ★ ★ ★

★ ఆసియాలో అపురూపమైన నాగిరెడ్డి గారి స్టూడియో, రీ రికార్డింగు థియేటరు
★ రామేశ్వరం యాత్రనుండి క్షేమంగా తిరిగివచ్చిన సావిత్రి కుటుంబం
★ 'ఆకాశరామన్న'— ఎంతబాగుంది పేరు!

విజయ గార్డెన్సులో రికార్డింగ్ థియేటర్

నాగిరెడ్డిగారు ఒక రాత్రిలో విశ్వామిత్ర సృష్టిని చేసేస్తారు! అయినా, ఆయనకుటుంబమూ సరదాగా, జలాసాగా కాలక్షేపం చెయటానికని విజయ గార్డెన్సును సృష్టించారు. ఆ గార్డెన్సులోనే కూరగాయలు పండిస్తున్నారు. కోళ్ళను పెంచుతున్నారు. ఇంకా యింకా ఎన్నోరకాల కోళ్ళున్నాయి. ఆ గార్డెన్సులోనే ఒక థియేటరును నిర్మించారు. కొన్నాళ్ళు దానిని ప్రివ్యూలకు యిచ్చారు. దానిమీద కొంతడబ్బు వచ్చేది. తర్వాత ఆ వ్యాపారం మానేశారు.

ఇప్పుడాథియేటరును రికార్డింగ్ థియేటర్ క్రిందమార్చేశారు. వాహినీ స్టూడియోలోని పరికరాలనుకొని, ఈ థియేటరును అపురూపంగా తయారుచేశారు. ఇంత పెద్దరికార్డింగ్ థియేటరు, ఆధునాతన పరికరాలతోకూడినది ఆసియాలోనే లేదనే పేరువచ్చింది. ఈ థియేటర్‌లో మొట్ట మొదటిసారిగా మాధవీవారి 'పాండవ వనవాసం' చిత్రం రీరికార్డింగ్ జరుగుతోంది.

నాగిరెడ్డిగారిస్టూడియో, ఈ రీరికార్డింగ్ థియేటరూ—రెండూ — ఆసియాలోనే అపురూపమైనవి!

ధనుష్కోటినుంచి సావిత్రి

సావిత్రి, జెమినీగణేశన్, కుమార్తె విజయ వారికుటుంబ వైద్యులు, మిత్రులు తీర్థయాత్రకని రామేశ్వరం వెళ్లారు. గతవారం ధనుష్కోటిని సముద్రుని ధాటికి తట్టుకోలేక పోయిన విషయం మీకెరిగినదే. ఆ పెను తుఫానులో సావిత్రి బృందం కూడా చిక్కుకుపోయింది. ధనుష్కోటి ప్రమాదం వినగానే ఈనటి ఏమైనదా అని యిక్కడ అందరూ ఆతృతతో ఉన్నారు. ఆ విలయాన్ని కళ్ళారాచూచిన ఆ దంపతులు క్షేమంగా డిసెంబరు 26 వ తేదీన తిరిగివచ్చారు.

ఆకాశ రామన్న!

విశాలాంధ్ర అడుగుజాడల్లో పుంభానుపుంఖంగా చిత్రాలను నిర్మిస్తున్న భావనారాయణ 'గోటలోపిల్ల కోటలోరాణి' తర్వాత 'ఆకాశరామన్న' అనే చిత్రానికి గోల్డెన్‌స్టూడియోలో ప్రారంభోత్సవం జరిగింది. నటీనటులు, టెక్నీషియనులు మిగతా బృందమంతా మామూలువారే.

ఆంధ్ర ప్రభుత్వ నిర్ణయాలు

హైదరాబాద్‌లో ఫిలింపరిశ్రమాభివృద్ధికి ఆంధ్రప్రభుత్వం శ్రీయుతులు బి. ఎన్. రెడ్డి, చక్రపాణి, సి. వి. ఆర్. ప్రసాద్, ఎల్. వి. ప్రసాద్, పి. పుల్లయ్యలతో ఒక కమిటీని నియమించింది. ఈ కమిటీవారు హైదరాబాదులో సమావేశమై ప్రభుత్వానికి కొన్ని సూచనలను చేశారు.

ఈసూచనలప్రకారం-హైదరాబాదులో రిజిస్టరు చేయబడిన యే సంస్థఅయినా, మూడువంతులు షూటింగ్ కార్యక్రమం హైదరాబాద్‌లో జరిపి, మిగతాభాగాన్ని ఎక్కడ షూట్‌చేసినా, ఏ భాషలోతీసినా యిత్తైపెలరూపాయలు సబ్సిడీ యిస్తుంది. 'ఫిలింకాలనీ'గా వృద్ధిచెందేందుకు గృహనిర్మాణానికి స్థలసేకరణ జరిగినదని, హైదరాబాద్‌ను ప్రధాన ఫిలిం నిర్మాణ కేంద్రంగా రూపొందించేందుకు పై కమిటీవారు ప్రభుత్వానికి సూచనలను చేశారని తెలుస్తోంది. ప్రభుత్వనిర్ణయాలుకూడా త్వరలోనే వెలువడవచ్చు.

మూడువంతులు షూటింగ్ హైదరాబాద్‌లో జరుపుకుని, ఒకవంతు ఔట్‌డోర్ షూటింగ్‌కుగాని, లేదా యితర సాంకేతిక

—తరువాయి 8-వ పేజీలో



'పాండవ వనవాసం'లో పాంచాలిగా శ్రీమతి సావిత్రి

ప్రశ్నోత్తరాలు

కృష్ణమూర్తి — శానాయపాళెం

ప్ర: పౌరుషానికి మారుపేరైన వెంగళరాయుడిపాత్రను చెత్త చెత్తగా నటించాడు డైరెక్టర్ సీతారామ్. దీనికి మీరేమంటారు?

జ: నేను మీతో ఏకీభవించటానికి అభ్యంతరంలేదు.

పి. పెంచలరెడ్డి — అల్లూరు

ప్ర: 'నాదీఆడజన్మే' చిత్రనిర్మాత, నటుడు ఎస్. వి. రంగారావు ఒకరేనా?

జ: ఒకరే.

వి. వి. సుబ్బారావు — నెల్లూరు

ప్ర: సినిమా వాల్‌పోస్టర్సులో నటీనటుల క్వాలిఫికేషన (డిగ్రీ) వేయరేమి?

జ: నటీనటులుకోరితే వేస్తారు.

పి. రాజయ్య — వెంకటగిరి

ప్ర: 'మంచిమనిషి' చిత్రంలో "ఆశించేది అందకపోవటం, అందనిదిఆశించటం" అదే జీవితమని వాసు అంటాడు. దీనిపై మీ అభిప్రాయం?

జ: మరి అంతేగా!

కె. రుక్మిణమ్మ — వెంకటగిరి

ప్ర: ఏచిత్రంలోనైనా జంకకుండా నటించే రామారావు 'వివాహబంధం'లో తేలిపోయారేమి?

జ: 'వివాహబంధం' చిత్రంలోని పాత్ర పోషణ అటువంటిది. దానికి తగ్గట్టుగానే ఆయన నటించారు.

మహబూబ్‌బాషా — వాకాడు

ప్ర: 'రామదాసు'చిత్రంమధ్యలో కన్నాంబ చనిపోయిందికదా! ఆమె పాత్రను యెలాపూర్తిచేశారు?

జ: చిత్రం విడుదలైంది. ఎలా చేశారో చూడండి.

సి. ప్రభాకరరావు — నెల్లూరు

ప్ర: 'వివాహబంధం'లోని భారతి—చంద్రశేఖర్‌లలో తగవులకు కారకులెవరు?

జ: గతంలో పాఠకుల చర్చావేదికను చూచేవుంటారు. దానిపై మీరూ ఒక అభిప్రాయానికి వచ్చివుంటారుకూడా. నా అభిప్రాయాన్నికూడా తెలియచేస్తాను.

భారతి విద్యావంతురాలు. సంస్కృతి వరురాలు. భర్తను అర్థంచేసుకున్నది. తనను పూర్తిగా భర్త అర్థంచేసుకోలేకపోయాడేనని కుమిలిపోతుండేది. దీనికి సమిధగా తల్లిమాటలు ఇంకా ఆమెను కలతపరిచినవి.

ఈ ఆందోళనలోనున్న భార్యను భర్త అర్థంచేసుకోలేకపోయాడు. అతనిలో ఒకరకమైన 'ఇజాపీరియారిటీ కాంప్లెక్సు'బయలుదేరి అతన్ని దహించివేస్తుంది. దానినికూడా ఆయన గ్రహించలేక, తన వుద్యోగమూ, కాలేజీవ్యవహారాల్లోనే మునిగిపోయి, భార్యవిషయమే ఆలోచించలేకపోయాడు. అతనిలో వివేచనాశక్తి వుండివుంటే, భారతిని సవ్యంగా అర్థం చేసుకునేవాడు. ఆమె తల్లిమాటలనూ అవగాహనచేసుకునేవాడు. ఆమాత్రం ఆలోచనకుకూడా తావివ్వనందువల్లనే ప్రతి చిన్నవిషయాన్ని అపార్థంచేసుకుని జీవితాన్ని అవహాస్యంచేసుకున్నాడు.

> **ప్రశ్నలను**
> ఈ క్రింది చిరునామాకే పంపాలి.
> శ్రీ కొలను బ్రహ్మానందరావు,
> 69 లేక్‌వ్యూరోడ్, మాంబలం,
> మద్రాసు—33.

చంద్రా—జగన్ — జి. పాళెం

ప్ర: నాగేశ్వరరావునటించేచిత్రాల షూటింగ్ మద్రాసులో జరుపుతారా లేక హైదరాబాదులోనా?

జ: మద్రాసులో జరిపేట్లయితే యింక తగాదాలేమున్నాయి!

భాషా — వాకాడు

ప్ర: దర్శకుడు ప్రత్యగాత్మ స్వంతంగా చిత్రం తీస్తున్నారా? నాయకీనాయకులెవరు?

జ: నిజమే. ఇంకా వివరాలు బయటకు రాలేదు.

వెంకట్రామయ్య — గుడిపల్లిపాడు

ప్ర: 'బొబ్బిలి యుద్ధం'లో విజయరామరాజుకు మొదటినుండి మీసంవుంది. కాని, పాపారాయుడుచే చంపబడేటప్పుడు లేదేమి?

జ: పాపారాయుడు పీకేసివుంటాడు!

టి. వెంకటేశ్వర్లు — కందుకూరు

ప్ర: సావిత్రి జెమినీగణేశన్‌ను వివాహమాడుటకు కారణం— తెలుగులో అటువంటినటుడులేడనా?

జ: ఆయన నటనాశక్తినిచూచి సావిత్రి పెళ్ళిచేసుకున్నదనా మీ అభిప్రాయం!

—తరువాయి 11 వ పేజీలో

చిత్రసమీక్ష

సెల్యులాయిడ్ భక్తిరససామ్రాజ్యం
నాగయ్యగారి 'రామదాసు'

బం. గో. రె.

బం. గో. రె. యేదో పాశ్చాత్య వ్యామోహంలో పడిపోతున్నాడని దయవుంచి మీరనుకోకుండావుంటే వొకమాట చెప్పాలనివుంది ముందుగా. మద్రాసు 'పైరైజు'లో 'క్లియోపాత్ర' చూసొచ్చింతర్వాత, ఆ వెంటనే నెల్లూరు 'లీలా'లో "ది గ్రేట్ ఎస్కేప్" చూసినతర్వాత మన యెదుగూ బొదుగూలేని తెలుగు సినిమాలు చూడాలంటే, నిజంచెప్పొద్దూ, అరికాలిమంటంత వచ్చేది.

కాని నాగయ్యగారిమీద అభిమానం కొద్దీ ఆ వెంటనే 'రామదాసు'కు వెళ్లాను. ఉమర్థ్యపద్ధిగ, వస్తున్న నానా వానిరకం తెలుగు సినిమాలను వరసపెట్టి బండబూతులు తిట్టిన బం. గో. రె. వొక్కసారిగా 'రామదాసు' భక్తుడైపోయాడు. నాగయ్యగారిమీద భావితో అంటున్నమాట కాదిది. అందులోవున్న కళామాహాత్మ్యాలను దృష్టిలోవుంచుకొనే, వళ్ళుదగ్గరుంచుకొనే అంటున్నాను— నాగయ్యగారి 'రామదాసు' చాల మంచి చిత్రమని.

ముందుగా వొకటి రెండుమాటలు. నెల్లూర్లో పూర్వం బళ్లారి రాఘవగారు 'భక్తరామదాసు' నాటకాన్ని ప్రదర్శించినప్పుడు—ఆయనరామదాసుగా 'అడియన్ను' లో ముంది నడిచివచ్చి రంగంమీద దర్శనమిచ్చాడట. బళ్ళారి రాఘవ "ఒరిజినల్ థింకర్"గదా; నాటకప్రయోగంలో, నటనలో యెన్నో మౌలికమైన ప్రజ్ఞావిశేషాలను ప్రతిపాదించి పాత్రలకు ప్రాణం పోసిన మహానటుడుగదా! ఏమిటి దీని భావమని అప్పట్లో నెల్లూరు నాటకప్రియులు తలలుపట్టుకొని చర్చించినవారు.

రట. నాగయ్యగారి రామదాసు చూసిన తర్వాత అనాడు బళ్లారి రాఘవగారు చేసి చూపినదాంట్లో గొప్పఅర్థం యిమిడివుందని అర్థమయింది—అంటే 'రామదాసు' అడియన్నులో యెవరైనా కావచ్చు, నేను కావచ్చు, మీరు కావచ్చు, యింకెవరైనా కావచ్చు. వొక సామాన్యుడు, సర్వసామాన్యుడు—అయినా భక్తివల్ల, కేవలం భక్తివల్లనే తన జన్మను సార్థకం చేసుకొని సాయుజ్యాన్ని పొందగలిగాడని రాఘవగారు అనాడుచేసిన ఆ చిన్న సూచన ద్వారా చూపగలిగాడనిపించింది.

భక్తిఅన్నా, మతంఅన్నా బం. గో. రె. కు అంతగా విశ్వాసంలేదు. మతం మత్తు మందన్నాడుమార్క్సుమహాశయుడు. కానిఆయన పుట్టిన దేశంలోను, మెట్టినదేశాల్లోను మతం ఛాదులు, ఆధ్యాత్మికోద్యమాలు మటుమాయం కాలేదుగదా, యింకా అవి వేళ్లపాతుకునేవున్నాయి. ఎంత నాగరికత బలిసినా ఆ దేశీయుల హృదయాల్లో మతవిశ్వాసాలు, భక్తిభావాలు చోటు చేసుకొనేవున్నాయి.

కాని మతం అంటే—కర్మద్వారా, జ్ఞానంద్వారా జన్మసార్థకం చేసుకోవచ్చుననే వాణ్ణికాని, భక్తిపట్ల నాకంత నమ్మకం లేదు యెందువల్లనో. నాకు నమ్మకంవుంటేనేం, లేకుంటేనేం, మన జాతిజీవితంలో, సంస్కృతిలో భక్తితత్వం యెంతో దట్టంగా

—తరువాయి 11.వ పేజీలో

అశోకా శాండల్‌వుడ్ టాల్కం—
ఫేస్—ఆల్బ్యూరస్ పౌడర్లు

శ్రీచందనముయొక్క విశిష్టతను గురించి మనపూర్వులనాటినుండి శుభకార్యములయందును, దైవకార్యములయందును, వర్ధిల్లినఆతిథ్యములను చందనంతో సత్కరించుచుండిరి. నేటికిని దీనినేఅనుసరించు చున్నారు.



చందనములో వరిమళమే గాక, ఉష్ణతాపమునుతగ్గించుట, శరీరమునువర్చస్సుగానుంచుట, మొటిమలు వగైరాలు, చర్మవ్యాధులను నివారించుట మొదలగు సుగుణములు గలవు. శ్రీచందనముతో నవీనపద్ధతులను మేళవించి పై పౌడర్లు తయారైనవి. ప్రతిదినం ఉపయోగించిన చాలా మంచిని పొందగలరు.

విజయా కెమికల్స్ - మద్రాసు-7

స్టాకిస్టులు:- శ్రీ రామా ఏజన్సీస్ - నెల్లూరు.

జిమ్మీరైతు

సంవత్సరం చందా రు. 10-00
6 నెలలకు „ 6-00
అంతకు తక్కువకాలమునకు చందాలేదు.

నెల్లూరులో స్థలం అమ్మకం

నెల్లూరుటవున నుపేదారుపేట రోడ్డు కవుకమహల్‌కు దక్షిణంవైపు నిమెంటు కాంక్రీటుపనులు చేయబడుచున్న పురాతన 86 అంకణముల స్థలీకరణ అమ్మబడును. వివరములకు:-

N. S. మూర్తి,
C/o N. A. రాజారావు,
కనకయ్య గార్డన్సు – నుపేదారుపేట,
నెల్లూరు.

మీరు ప్రతి నిత్యమూ
నమ్మకంగా వాడతగినది
నేషనల్
కాఫీపొడి
వక్కపొడి
అన్నిషాపులలోను
లభించును.
* * *
నేషనల్
కాఫీ వర్క్స్,
స్టోవ్‌హాన్‌పేట–నెల్లూరు

పనిరికలు – కావెలెర్లు

భయపడపనిలేదు

*

డాక్టరు సి. రామయ్యంగారు.
రంగనాయకులపేట—నెల్లూరు

In the Court of the Estates Abolition Tribunal (District Judge) CHITTOOR.

O. P. No 103 of 1964.

(1) J. Gangadhara Daveji (2) J. Nanasankar Daveji (3) J. Ravisankar Daveji (4) J. Chendrasekhara Daveji (5) J. Govinadasankara Daveji (6) J. Radhabayamma (7) B. Ganga Bai (8) Meenakshi Bai (9) Kalavathi Bai, minor by mother and next-friend J. Radha Bai (10) Sridhara Daveji —Petitioners.

Please take notice that the above petition filed by the petitioners under Section 42 of The Madras Estates Abolition Act. 26 of 1948, for recognition of their claims for final compensation amount of Rs. 8412—90 P. deposited by The Government in The Estates Abolition Tribunal (District Judge), Chittoor, in respect of Thimmaraju Palli Estate in Puttur Taluk, in Chittoor District, is posted to 19-1-65 at 11 A. M. for hearing. Persons having objections if any, may represent the same to the court.

—V. VENKATASUBBAIAH.
Advocate for petitioners

పద్యాలు - గేయాలు

శ్రీ వేంకటేశ మహాక్కరలు

వి. రాజగోపాలరావు

పెంచెదము శేషములను నిపై భక్తిఁ
బెంచలేక, మదిలోఁ బెరుగుచుండు
వాంఛలను మతమార్చుపెంగరక ఓ
ప్రభూ! ఇట్లు నిగలను చేదించెద,
మించుకయు కృతాపమములకై నిగ్గిలి
విద్వజ్జాలక, నమర్పించెదము
సంచితములు; మా కవితనాటకముల
నైపించి, నన్మార్గముఁ జూపవే!

చల్వకంటిజోడు ధరించువారికి
చక్కగ నితరుల నెంచిచూడ
వీలగును తమ చూపులో భావమ్ము,
వెఱవారకెఱుగని విరమున, అ
వీల నొక తిరువామమ్ముఁదాల్చి వ
రీక్షించెదవు మమ్ములను నికంట
బాలువారు భావంబులఁగనసిక,
దాల మనుడవె! ఓ వెంకటేశ!

ఇంత దుర్గమగిరి శృంగమున
నేల నివిలుఁగట్టితివి, స్వామి! అ
పంత కతము కానింపదు ఏ
వరు ప్రభూ! నీకుఁగిట్టనివారు? నీ
చెంత నెదురునిల్వ నే శత్రు
చిత్తమునకుఁగలదు దిటవు? నీ
దంతయు నొక వింతయై పొల్చె
నయ్య, ఓ తిరుమల సార్వభౌమ!

*

అలోచనాశ్వములు

కె. సభా

వికాంత హృదయాన
ఎన్ని అలోచనలు
తెఱిదావలేనట్టి
తెంగునిలిచిన వడవ
మక్కానిలేనట్టి
చెక్కమక్కల వడవ
దిక్కుమొక్కాలేక
దెనల వరుగిడు వడవ!
నా హృదయమీరేయి
నావావిధాలోయి!
కనుదెవ్వ లవిధార
మున మాతలిడుచుండ
మనసులో కోరికలు
మమతలీనుమనుండ
గుండెలో భావములు
కొండంతలగుచుండ
నాఎడద ఊరేయి
నానావిధాలోయి!

*

విషవలయం

వి. మస్తాన్‌రావు

అంతులేని విషంబులిగి
అమృత హృదయులమండూ
అమంతం మానగిస్తే
ఆశ్చర్యంగా వుండదూ!

కనులముందర 'పాగడ్త'ల
కాన్కలతో మురిపిస్తూ
చివుటెసక విద్రుకత్తులు
మోపుతుంటే వింతదాదూ!

స్వార్థమూ నల్పతనే
నమాజంలో పెచ్చరిల్లే
ఘనకీర్తి నాయకుల
పహింది ఊర్కోవాలా?

తల్లిని ప్రేమించలేని
దౌర్భాగ్యపు దీమంతుడు
దేశాన్ని ప్రేమిస్తానంటే
ధైర్యంగా నమ్మవచ్చా?

తన్ను తాపోషింపలేక
తల్లడిల్లే దీనులంతా
ప్రపంచాన్నే జయించాలని
ప్రయత్నిస్తే వింతకాదా!

*

సాగనంపు చెలీ...

బి. కృష్ణమూర్తి

కన్నుల నీరేల కలకంఠి నీకు
కళకళలాడెను నీదు నయనాలలో
శ్రావణ జ్యోత్స్నుల కాంతులు నింపి
విరునవ్వుతో నన్ను సాగనంపుమునఖియ

రణరంగమునకు నే కయమున చనవలె
రణభేరి వినిపింది వేళాయె దాల
శత్రులు కశార్ధనెడి వనితల చేమాని
ప్రళయ నృత్యమునె నే చేయించువాని

దిగులొంద వలదీవు నా ప్రాణచెలియ
నిలకడలేనిదీ చిత్ర నైజము–
ఐశ్వర్యంతను వలదిన నాదుహృదయమ్ము
ధరిమి సిరోడఁ గూడియుండగలేదు

దీవించి నను పంపు దిగులేల నీకు
విజయలక్ష్మిని వెంటగొనివచ్చెదను మరల.

*

ఊరూర వ్యాబ్యాలు

కె. రంగనాథం

గ్రామాలు దేశానికి ఆయువు
పట్టన్నారు మహానాయకులు,
కష్టమే గ్రామాలకు పెట్టని
భూషణాలన్నారు గ్రామదినాయకులు.
పవిత్రమైన ఓటును దుర్వినియోగం
చెయ్యొద్దన్నారు దేశభక్తులు,
ఓటును గిట్టుబాటు రేటుకు అమ్ము
కుంటే తప్పులేదన్నారు దేశభక్తులు.
ఎలెక్షన్లముందిచ్చే వాగ్దానాలు
వరహాల మూటలు,
కొంపింగు అయిన మరుక్షణమే
అవి నీటి మూటలు.
బ్లాకులంతా అల్లుకొనిపోయాయి
నమితుల కొట్లాటలు,
వీటికన్నా ఎంతో మేలనిపిస్తోంది
నవతుల కొట్లాటలు.
ఊరూరా వ్యాపించిపోయాయి
బితిమీరిన వ్యాబ్యాలు,
బాబోయ్! ఇవి వ్యాబ్యాలుకాదు
అగ్నికిపోసిన ఆజ్యాలు!

*

హోం సైన్సు గ్రాడ్యుయేటు

వి. రామమూర్తి

ఇంటిలో అన్నంబు వండుచే నామోషి
'ల్యాబ్'లో తవ్వుదు వండవలయు
ఇంటిలో గుడ్డలకు సబ్బువేయుటా! అప్పే
'ల్యాబ్'లో తవ్వుదు వుతకవలయు
పిల్లలను ఎత్తుకొని ఆడించుటే! అప్పే
'చైల్డు సైకాలజీ' చదువవలయు
గుడ్డలరు బొత్తాము రుట్టుటే! అప్పే
'సైలరింగ్ లేక 'హోం సైన్సు' లేదే!
హోం సైన్సులేక రాణించలేరు
కోటిగృహిణులెల్ల నిజమోకాదో!

*

తుఫానురాత్రి

పాలెపు నరసింహం

తుఫాను మునుపులో సాయంత్రం
మనకరాంది;
చీకటి మబ్బుల అంచుల్లోంది
వెలుతురు చారలు
ప్రళయరాత్రిని ఆహ్వానిస్తున్నాయి;
నెత్తుటిధారలమధ్య-గాయపడిన మృగరాజు
ఆక్రందనలా
అడివిచెట్లు గాలిలో భయంగా
మోషిస్తున్నాయి
చీకటి కుంతలాల్ని విరబోసుకుని–
రోదిస్తున్న అకాశం నిట్టూర్పుల్లో–
ఏకాంతాన్ని ఆవిలిషిస్తాను!
గాలివఱ్ఱంచలాల్లో పొణుకుతున్న
ప్రకృతి వీరత్వంలో
శాంతికోసం అన్వేషణ సాగిస్తాను!
(టాగూరు భావాలకు కృతజ్ఞతతో)

*

కొండపి బస్‌రూట్

టి. రామమూర్తి

శీతలగిరిపైన పాలిరి ఇండాను
చెప్పకొనుటకు గొప్పగాదు మనకు
కొండపి రూటులో వయసింది యొకసారి
మళ్ళిపడ్డినవాడె మందిమనుడు!

యెత్తియెత్తికొట్టు యర్రబండ్లఘోష
బిమ్మిందికొద్దెడి బిల్లకంప
కొల్లగానుండును కొరుకుఱిమలదండు
మరువశక్యంగాదు మనసులోన.

మునురుబట్టిందంబె మువ్వపరంనుండి
అడుగుదాటిరావు అన్నిబండ్లు
నటరాజ సర్వీస్ నాకు ప్రాప్తించెను
అగదాట్లు వడ్డాయి అడుసులోన.

తోవుగట్టినట్లు తోసేరు బస్సురు
కాలుమోపను కాస్త కాలినున్న
కొత్తసినిమారోజు కొన్నట్లు టిక్కెట్లు
చెనకముందులేక ఎక్కుతారు.

—

(3-వ పేజీ తొరవ)

ఇండియామీద ఎర్రచైనా దూకేనరికి
ఉభయులు సాయానికి రానేవద్దారు.
ఎవరి పరిమితిలో, సంగతినందర్భాలను
పురస్కరించుకుని, వారు సాయంచేశారు.
చేయకతప్పలేదు.

ఎర్రచైనా ప్రభావాన్ని అరికట్టడానికి
అదేవిధంగా ఉభయులు ఒప్పందానికి
రావలసియున్నది. కాంగోలో పిభత్సం,
ఎర్రచైనావలన ప్రేరణకు స్వేచ్ఛ విపరీతంగా వుండిన కారణాన్నేగదా, సంభవమైనది? ఎర్రచైనాను అణచవలెనని ఉభయులు తలచుకుంటే, అనేకరంగాలలో శాంతిలభిస్తుంది. జర్మన్ సమస్య మిగిలి వుంటుంది. దానిని జర్మన్లే వీడోఒకనాడు పరిష్కారం చేస్తారేమో?

ఇంతకూ చెప్పవచ్చిందేమిటుంటే, స్వార్థంతో సాధింపు నారంభించిన అగ్రరాజ్యాలకు, లోకోద్ధారక సీమలకు మైత్రితో ఎక్కువవని కలిగింది. నూత్నసంవత్సరాదిగా ఈ వెలుగు పెంపొందుగాక!

* * *

ద-పీత్‌నాంలో మిలిటరీ పరిష్కారం సాధ్యంకాదని, పొలిటికల్ సెటిల్మెంట్ తప్పదనీ మేమనేక పర్యాయములు నొక్కి వక్కాణించిన సంగతి పాఠకులకు విదితం. అమెరికాలో అలోచనావరులు అదారికే వస్తున్నారు. ద-పీత్‌నాంలో ఎదురు తిరిగిన సేనావతి ఈ మార్గదర్శకుడైనాడు!

కమ్యూనిజం, కలోనియలిజం–పీడవద్దు; ఒక విదేశీ మిలిటరీ ప్రయోజనార్థం ద-పీత్‌నాం ప్రజలు త్యాగాలుచేయజాలరు–ఈ వలురులు అసీమలోని గెరిల్లా దళనాయకులవికావు. అమెరికా విశ్వసించిన మిలిటరీవేత్తలవి. కొంపదీసి, ఒకనాటికి, కంబోడియా ధోరణిలోపడి, 'దయచేయండిక తమ స్వదేశానికి! మమ్ములను ఉద్ధరించిన మటుకు చాలును' అని భవిష్యత్తులో ద-పీత్‌నాంలో అధికార స్వీకారం చేయగల వారంటే అమెరికా పిండేస్తుంది? ఈ ప్రదనలోవడి అమెరికా పరిపాలకవర్గం, ఆలోచనాపరులు దిక్కుతోచకుండా వున్నారు. ద-పీత్‌నాంలో చిత్తశుద్ధిగల్గి దేశాన్ని రక్షించుకోవలెననే దీక్షగలవారు ప్రభుత్వంలోకి రాకూలకుండే, అమెరికా ఎంత సాయిపడినా, ఎవరికోసం ఆ ప్రయాస? జంగ్-కై-షేక్ దంపతులవంటి వారే చైనాను కాపాడుకోలేకపోయినారు– అమెరికా సహకారమనే కుంభవృష్టితో! ద-పీత్‌నాంలో నాల్గురోజులకొకవర్యాయం ప్రభుత్వాలనుమార్చే వారికది సాధ్యమవుతుందా?

ఈ పరిస్థితిలో అమెరికా ఆలోచన వివిధంగా పరిణమిస్తుందో చూదాం.

* * *

కాంగో రంగాన, ఐరాసద్వారా, రాజీ కుదరడం ముదావహం. రాజీ ప్రతిపాదనలో కొన్ని అంశాలను రష్యా ప్రతినిధి, కొన్ని అఫ్రికాసీమల ప్రతినిధుల పనువున, ఆక్షేపించినాడు. ఆచరణలో, ఆక్షేపించిన వారి భీతి తొలగిపోగలదని ఆశించాం.

అఫ్రికా ఐక్యనంస్థ (OAU) ద్వారానే పరిష్కారం సాధించవలెనని, ఐరాస కార్యదర్శి కార్యాలయానికి అందులో ప్రమేయం వుండరాదని ఆక్షేపించినవారి అభిప్రాయం. ఇది యివ్వబి కార్యదర్శిమీద కోపంతో అన్నమాటకాదు. అఫ్రికా సమస్యను అఫ్రికన్లే పరిష్కరించుకున్నారన్న ప్రతిష్ఠకోసం అట్టి అక్షేపణపద్ధివుండవచ్చును.

అమెరికా – బెల్జియా జోక్యంవలన, కాంగో విషయంలో, అఫ్రికాలో అతివాద శక్తులన్నీ ఈ రాజ్యాలకు విరుద్ధమైపోయిన పని అమెరికన్లు గ్రహించి, ఆ వంకరను దిద్దేయత్నంలో వడినారు.

ఇంకొక్కడుగు ముందుకువేసి, అమెరికా రష్యాతోకలిసి కాంగో ఉద్ధరణకు వహకం చేయవలెను. అది తవ్వనినరియై నెత్తిపిదకు వచ్చేలోవలనే, దూరచూపితో అమెరికా అవనిచేయవచ్చును.

కాంగోతోనే, ఇటీవలకాలంలో, అమెరికా–రష్యాల వైషమ్యం అధికమైనది. అది వ్యాప్తిజెంది ఆగ్నేయాసియాకు ప్రబలి, క్యూబాలో విజృంభించి, దద్దరింది. పిమ్మట, ఆగ్నేయాసియాలోరేగి, కాంగోలో కాష్ఠం మళ్ళీ తయారైనది. ఆ కాష్ఠాన్ని మళ్ళీ చల్లార్చడానికి ఐక్యప్రయత్నం జరగడం ముదావహం. ఇందులోనుంచివుట్టే సమైక్యభావం వ్యాపింది, ప్రపంచంలో రంగాలన్నింటా పరిస్థితిని చల్లబరచగలదని ఆశించాం.

—

పంచాంగం

సంక్రాంతి పండుగలు

జనవరి 13 లేది ధనుర్సంక్రాంతి, 14 లేది మకరసంక్రాంతి, 15 లేదిపశువులపండుగ.

నిర్దుష్ట సుదినము

జనవరి 15 లేది పుష్యశుద్ధ త్రయోదశి శుక్రవారము మృగశిర మహోత్కృష్ట దినము.

1965 జనవరి తిథులు

9 శని	షష్ఠి	ఉ.	9-42 గం వ.	
10 ఆది	సప్తమి	ఉ.	9-30 గం వ.	
11 సోమ	అష్టమి	ఉ.	8-50 గం వ.	
12 మంగళ	నవమి	ఉ.	7-43 గం వ.	
	దశమి	తె.	6-23 గం వ.	
13 బుధ	ఏకాదశి	తె.	4-57 గం వ.	
14 గురు	ద్వాదశి	రా.	2-23 గం వ.	
15 శుక్ర	త్రయోదశీ	రా.	12-06 గం వ.	

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.

—

చిత్రసమీక్ష

(9 వ పేజీ తరువాయి)

అవరించేవుంది. ఎన్నోరకవలకు, యెన్నో కళాఖండాలకు ఊటకి ఆనేది రూపకల్పన చేసినవ్యక్తియగా నిల్చివుంది. కనుక యీ శక్తివల్ల నాకు నమ్మకం లేకపోయినా, నాగయ్యగారి భక్త రామదాసును యెంతో సానుభూతితో,సహానుభూతితోనే చూశాడు జం. గో. రె.

రామదాసును తీయడంలో నాగయ్య గారు ప్రదర్శించిన అపారమైన చిత్తశుద్ధి చిత్రమంతటా ప్రధానంగా భాసిస్తున్నది. ఈ వొక్క అపురూపమైన విలువవల్లనే వారి రామదాసు కళాఖండంగా రూపొంద గలి గింది. డి. గోపాలాచార్యులుగారు వ్రాసిన రామదాసు నాటకాన్నే ఆధారం చేసుకొన్న ట్లున్నారు నాగయ్యగారు. చారిత్రకంగా రామదాసు, కబీరు వొకేకాలానికి చెంది నట్టుగా ఆధారాలేవీ లేకపోయినా, వారిద్దరి మధ్య గురుశిష్యబాంధవ్యం చరిత్రాంశంగా బహుళ ప్రశస్తిని పొందినదేగదా! (అట్లనే అక్బరు-మీరాబాయి వొకే కాలానికిచెందిన వారు కాకపోయినా మన పూర్వప్రసిద్ధ రచయితలు వారినిద్దరినీ కల్పినారుగదా!)

నాగయ్యగారి రామదాసును మెచ్చు కుంటున్నామంగదా మరి యే మి ట య్యా దాంట్లోని విశేషాలు- అనిఅడిగే హక్కు మీకుంది. అందుకే చెప్తున్నాను, వినండి: ప్రసాదానికి ప్రసాదం, తీర్థానికి తీర్థం అన్నట్లు మన సినీజాతివారు చారిత్రక పౌరాణిక యితివృత్తాలను తీసుకొని నానా చండాలంగా అర్థం పర్థంలేని గంగిరెద్దు గంతుల్లాంటి డ్యాన్సులు గీన్సులు పెట్టి, కర్ణ కఠోరమైన యుగళగీతాలు, సంగీతాలు దొప్పించి, కళను నిలువునా ఖూనీచేస్తూ అరాచకంగా సినిమాలు విడుదలచేస్తున్న యీ కలుషితమైన వాతావరణంలో-ఇతి వృత్తంపైన గౌరవం, వస్తుచిత్రీకరణ పట్ల సహానుభూతిమైన చిత్తశుద్ధి, చిత్రంలో గర్భీకృతమైవున్న సత్యాసత్యాలకు రససిద్ధి పుణచేసి, కళను గుణంగా ప్రదర్శించి వెలార్చాలనే దర్శకుని ప్రయత్నం, తపన సహస్రముఖాలుగా వ్యక్తమవుతూన్న యీ రామదాసు చిత్రం విడుదలైందంటే యెంత రిలీఫ్‌గావుంది నాబోటి ప్రేక్షకుడికి!

మరో అరుదైన విశేషం-ఏదో వున్నత మైన సందేశాన్ని విన్పించడంకోసంగా పాటుపడుతున్నాం; ఏదో సెల్యులాయిడ్ శక్తిరస సామ్రాజ్యాన్ని సృష్టిస్తున్నాం- అనేగుర్తింపు, అనుభూతి ప్రతి నటుణ్ణి వొకతాదాత్మ్య భావంతో అజ్ఞాతంగా నడి పించినట్లున్నది. లేకుంటే ప్రతి నటుడు కూడా తనకిచ్చిన పాత్రలో అంతగా జీవించినట్లు నటించడానికి సాధ్యమైవుండేది కాదు. ఇందులో ప్రతివొక్కరూ తమ శక్తి వంచనలేకుండా యెంతో బాగానటించారు. రామదాసు చిత్రంలో యిమిడివున్న మూల సౌందర్యాన్ని అభివ్యక్తీకరించడానికే వినియోగమయ్యేటట్లుగా వుపయోగించు కొన్నారు దర్శకులు. పాటపెట్టినా, డ్యాన్సు పెట్టినా మూలరసాన్ని దెబ్బతీయకుండా పైపెచ్చు మెరుగులు పెట్టినట్లుగా ప్రవేశ పెట్టారు. పాటలు, పద్యాలు అన్నీ కలుపు కొని మొత్తం యీరైదాక వున్నాయి. డ్యాన్సులు కూడా అరడజను దాక వున్నాయి. ఈ డ్యాన్సుల పేరుతో మరొకరైతే వెకిలిశృంగారాన్ని వొలకబోయించి, చూడిదుస్తులు, కట్ బాడీలు తొడిగించి అంగసౌష్టవ బాహుళ్యాన్ని బట్టబయలు చేయించి, ముగ్గ లేయించి వొంపులు-సొంపులు చూపించి, ప్రేక్షకులచేత యీలలేయించుకొని సయా పైసలు యేరుకొనివుండేవారు. శక్తిరసం గనుక మన మరుగుల్లా సినీ నగటు దర్శకులు దాన్ని మచారశక్తికిందమళ్ళించి రామదాసు దాంపత్య జీవితంలో యుగళ గీతాలు, శోకనపుగది గోడలమధ్య గుజా

లించే సీనులు దొప్పించి, రామదాసుచేత నానారకాల చిందులు వేయించివుండేవారు. నాగయ్యగారు యీజాతికి చెందినవాడు కాదుగనుక ప్రతిచిన్న సన్నివేశాన్ని పరిశుభ్రంగా, మెళకువగా తీర్చిదిద్దారు.

యీరైపాటలు, పద్యాలుంటే వొకటి రెండైనా బాగుండకపోతాయా అని గాకుండా, వొకటి రెండు మినహాయించి మిగతాయన్నీ చాలబాగున్నాయి. దిక్కు మొక్కులేని, డబ్బామోతల్లాంటి, గజిబిజి ఆర్కెస్ట్రా గలభాలేకుండా; పాటలకుగాని, పద్యాలకుగాని సాధ్యమైనంత పొదుపుగా ఆర్కెస్ట్రా నుపయోగించుకొని రాగ భావాన్ని, సన్నివేశ బలాన్ని నిరాడంబ రంగా, నైసర్గికంగా వెలువరించగలిగారు. భక్తిభావోద్దీపనను వెలార్చే పద్యాలు, పాటలతో సినిమా అంతా దట్టంగా వీనుల విందు చేశాయి. బాలమురళీకృష్ణగారు పాడిన కబీరుపద్యాలు, రఫీ పాడిన కబీరు పాటలు అద్భుతంగా వున్నాయి. నెల్లూరు పూర్వయుగం కళాప్రియులకు- కీ. శే. పర్వతరెడ్డి రామచంద్రారెడ్డిగారి కబీరు పాటలు విన్నవారికి రఫీ గీతాలు నచ్చక పోయినా గొప్పగానే వున్నాయనిచెప్పాలి. సరే రామదాసుగా నాగయ్యగారు పాడిన పాటలు, ప్రత్యేకంగా, విశిష్టంగా వున్నాయి. ఇతరపాటలు, డ్యాన్సుగీతాలు కూడా యెంతోచక్కగా యిమిడిపోయాయి యీ సినిమాలో, వొక్కచోటమాత్రం తైలు కావలాదార్లతో తానీషారాణి చెలికత్తె "డ్యాన్సు" చేస్తూ పాడినపాటను మినహాయిస్తే.

రామదాసు నటనగురించి ప్రత్యేకంగా చెప్పవల్సిన పనిలేదు. నాగయ్యగారు రామదాసుగా నటించలేదు, లీనమై, సంలీనమై జీవించారు. కబీరుగా గుమ్మడి మరువలేని నటనను ప్రదర్శించారు. తానీషాగా పసల సూర్యచంద్రరావుగారి నటన అద్భుతంగా వుందనే చెప్పాలి. ఆయన కంఠం, వుచ్చారణరీతిలో ఏదో వెలితివున్నట్లుఅన్పిందినా. మాదన్నగా ముదిగొండలింగమూర్తి మహా గంభీరంగా, పరుషంగా నటించారు. తానీషా వుద్యోగి నరసింహారెడ్డిగా గోవిందరాజుల సుబ్బారావు మూడుక్షణాల పాటే కనపడినా మర్చిపోలేని నటనను ప్రదర్శించారు. కొద్దిసేపే అయినా అల్లు రామలింగయ్య కళ్ళెంబిగించుకొని (అండే ర్‌ప్లేయిన్డ్‌గా) నటించాడు.

ఆఖరుగా వొక్క లోపం, ప్రధానమైన లోపం-ఈ పొదుపుయుగంలో నాగయ్య గారు పొదుపును పాటించకుండా చిత్రం నిడివిని పెంచుకుంటూపోయారనే చెప్పాల్సి వుంది. కేవలం నాలుగుగంటల నిడివి వుందనే యీమాట అనడంలేదు. సన్నివేశ కల్పనలో మరింత స్ఫుటతను పాటించివుంటే చిత్రం మరింత సుందరంగా, స్ఫుటంగా వుండేది.

మరోలోపం - నాగయ్య నటనలో 'ఒరిజినాలిటీ'వున్నా, నలిగిన బాటమ్మటే నడిచినట్లున్నారు నాగయ్యగారు. దర్శకుడుగా నాగయ్యగారి ఆధునికమైన మౌలికత చిత్రంలో యెక్కడా గోచరం కాకుండా కేవలం సహజ స్వభావశీలంగానే వుండిపోయిందేననే అసంతృప్తిమాత్రం భావుకులైన ప్రేక్షకులలో మిగిలిపోతుంది.

ప్రశ్నోత్తరావళి

(9 వ పేజీ తరువాయి)

బి. ప్రభాకరరావు — వెంకటగిరి

ప్ర: మీనాకుమారి నటించేటప్పుడు తనకు చిటికెనవ్రేళ్లు లేనట్లు కనిపెట్టినవారికి నూరురూపాయలు బహుమానము యిస్తుందట. మరి, 'దిల్ ఏక్ మందిర్' చిత్రంలో ఆమెకు చిటికెనవ్రేళ్లులేనట్లు నేను కనిపెట్టాను. మరి ఆ బహుమానం నాకు యిస్తుందా?

జ: బహుమానంయిచ్చేది నేను కాదుగా! ఆమెకే వ్రాసిచూడకూడదూ?

ఏ. నారాయణ — కావలి

ప్ర: 'వారసత్వం'లో రేలంగిఅమ్మ రామారావును కన్నకొడుకులాగ చూచుకుంటుంది. అలాంటప్పుడు రామారావు చెల్లెలును రేలంగిచేసుకోవడం తప్పు కాదా?

జ: 'కన్నకొడుకు'వలె చూచుకుందిగాని, కన్నకొడుకుగా కాదుగదా!

రఘునాథ్ — నెల్లూరు

ప్ర: నాగేశ్వరరావు, రామారావులలో ఆస్తిపరులెవరు?

జ: రామారావుకే యెక్కువ ఆస్తివుంది.

పి. ఎస్. వాసు — సంగం

ప్ర: 'ది సౌత్ ఇండియన్ ఫిలింవైరెక్టరి'లో సంధ్య 1952 లో జన్మించినట్లు వ్రాయబడివుంది. ఇది నిజమేనా?

జ: అచ్చు పొరపాటయి వుంటుందనుకోరాదా?

ఏ. సుధాకరరావు — నెల్లూరు

ప్ర: 'మూగమనసులు'లో నీటిలో పడ్డ పూవుకోసం నాగేశ్వరరావు నీళ్లలోకి దూకునపుడు ఒకపడవ, తిరిగి తెచ్చినపుడు మరొకపడవ కన్పిస్తవేమి?

జ: మన తెలుగుచిత్రాల్లో సహజంగావుండే చిన్నచిన్న కంటిన్యుటీ లోపాలు.

ఎం. శోభారాణి — వెంకటగిరి

ప్ర: సినీనటి నిర్మల రాజశ్రీకి అక్క అని 'చిత్ర'వ్రాస్తే, 'హిందూనేశన్' అమ్మ అన్నివ్రాసింది. ఇంతకూ ఏదినిజం?

జ: మరి నిజం నిర్మలకే తెలియాలి.

నగేష్ — కావలి

ప్ర: 'వారసత్వం'లో నరసింహం తనచేతికి చిక్కినబిడ్డను గొంతునులిమి మధ్యలో యే పొదలోనో పారవేయకుండా ఒక ప్రత్యేకస్థలానికి తీసుకొనివెళ్ళి అచ్చట పడుకోబెట్టి పెద్దబండతీసుకొని చంప ప్రయత్నిస్తాడు. అది అతని మూర్ఖత్వమా లేక హీరోచేత బిడ్డనురక్షించేందుకు దర్శకుడుతీసుకున్న అవకాశమా?

జ: మీరు బాగా కనిపెట్టారు అసలు విషయాన్ని.

పి. కమల, అహల్య — తిరుపతి

ప్ర: 1964 సం.లో తానునటించిన చిత్రాల వల్ల దాదాపు ఒక కోటిరూపాయల వ్యాపారము జరిగిందని రామారావు ఒకపత్రిక ఇంటర్వ్యూలో చెప్పడంపై మీ వుద్దేశ్యం?

జ: అందులో ఆశ్చర్యమేమీలేదు.

నాగేశ్వరరావు — రాజుపాళెం

ప్ర: గుమ్మడి సినిమాల్లో చేరకముందు రేడియోషాపు పెట్టివుండినారా?

జ: అవును.

యం. మంజూర్ — నెల్లూరు

ప్ర: 'షెహనాయి'లో చివరన నిరూపరాయ్ చనిపోయినట్లు మద్రాసులో చూపబడింది. కాని నెల్లూరులో బ్రతికినట్లు చూపబడిందేమిటి?

జ: మద్రాసులో మరణించి, నెల్లూరులో పునర్జన్మ యెత్తిందేమో!

మహబూబ్‌హుసేన్ — కోట

ప్ర: 'ప్రేమించిచూడు'లో హీరో – హీరోయిన్లెవరు?

జ: నాగేశ్వరరావు, రాజశ్రీ; జగ్గయ్య, కాంచన.

వి. రామమూర్తి — నెల్లటూరు

ప్ర: 'భక్తపోతన'లో శ్రీనాథుడుగా నటించినదెవరు?

జ: స్వర్గీయ గౌరీనాథశాస్త్రి.

కుమార్‌చౌదరి — శాఖవరం

ప్ర: లలితాశివజ్యోతివారి 'రహస్యం' ఎంతవరకువచ్చింది? ఎక్కడ నిర్మిస్తున్నారు? నటీనటులెవరు?

జ: చిత్రాన్ని యింతవరకు నిర్మించలేదు. తీయబోయేచిత్రం హైదరాబాద్‌లోనే. నాగేశ్వరరావు హీరో. ఇంకా యితర వివరాలు బయటపడలేదు.

ఒంగోలు

(5 వ పేజీతరువాయి)

జమ్మలపాలెం స్వస్థానమై, తనపేరు బెజవాడ అంజమ్మకాగా, తనపేరు దానర్థ సౌభాగ్యమ్మని, తనది టంగుటూరని అబద్ధం చెప్పినందుకు అంజమ్మకు రూ 500 లు జరిమానాలు విధిస్తూ, ఒంగోలు అడిషనల్ జిల్లా మునిసిఫ్ మేజస్ట్రేటు శ్రీ టి. జయశంకరంగారు తీర్పుచెప్పారు. ఫుడ్ఇన్‌స్పెక్టరు శ్రీ కె. రాధాకృష్ణమూర్తి ఈ విషయంలో శ్రద్ధ తీసుకొని కేసు పెట్టారు.

అట్లనే, పెళ్లూరుకు చెందిన తిరిపాలు అనువ్యక్తి శాంపిల్ తీసుకోనివ్వకుండా నిరోధించాడని, ఫుడ్ఇన్‌స్పెక్టర్ శ్రీ ఇ. పూర్ణచంద్రరావు కేసుపెట్టగా, శ్రీ జయశంకరం గారు, తిరిపాలుకు రూ 100 లు జరిమానా విధించారు.

* * *

ఏ. బి. మార్కు నెయ్యిని అమ్మే లక్ష్మీదాస్ ప్రేంజీ ఒంగోలు బ్రాంచి ఆఫీసు మీద శానిటరీ ఇన్‌స్పెక్టరు శ్రీ కె. రాధాకృష్ణమూర్తి తన సిబ్బందితో అకస్మాత్తుగా దాడిచేసి, 126 డబ్బాల నేతిని పట్టుకొని, నాలుగు నాట్లలో శాంపిల్ తీసికొని, డబ్బాలను సీల్‌చేసి, పరీక్షనిమిత్తం హైదరాబాదుకు పంపారు. ఫలితం తేలినతర్వాత కేసు పెట్టబడుతుంది. ఈలోగా అనేతిని అమ్మకుండా చేశారు.

మదనపల్లి డిస్ట్రిక్టు మునసబ్ కోర్టులో

O. S. No. 402 of 1962. E. P. No. 492 of 1964.

P. శ్రీనివాసులునాయుడు ... —వాది.

గంగసాని కృష్ణారెడ్డి ... —ప్రతివాది.

నోటీసు:- యీ క్రింద వివరించిన షెడ్యూలు దాఖలా ఆస్తి పై కోర్టులో 28-1-65 తేదిన పగలు 11 గంటలనుండి యేలము వేయబడును. కొనదలచినవారు సదరు తేదిన పై కోర్టుకు హాజరై సవాలుచేయవచ్చును.

షెడ్యూలు:- చిత్తూరు డిస్ట్రిక్టు, పుంగనూరు సబ్ డిస్ట్రిక్టు పుంగనూరు తాలూకా, లద్దిగం గ్రామము దాఖలా:-

(1) తరి చింతకొమ్మమడి సర్వే నె. 131/1 రు, య 0-30 సెంట్లు.

(2) తరి చింతకొమ్మమడి సర్వే నె. 131/3 రు, య 0-11 సెంట్లు.

యిందుకు చెక్కుబంది:- రాజకాల్వకు వుత్తరం, పూదర్ల నారాయణరెడ్డి మడికి పడమట, గం. మునిరామన్న మడికి తూర్పు, వెంకటప్ప మడికి దక్షణం. యీ మధ్యయుండే జమీను. యిందులోవుండు ఫలవృక్షములుసహా. యిందులో యుండు యిటిక, గరిసెబావిలో $\frac{1}{4}$ భాగము.

(3) తరి బేడుకానమడి సర్వే నె. 131/8 రు, య 0-73 సెంట్లు పైకి య 0-46 సెంట్లు:- రాజకాల్వకు దక్షణం, పడమట బండ్లపల్లి, పెద్ద చంగప్ప మడికి వుత్తరం, పూ. నారాయణరెడ్డి మడికి తూర్పు. యీమధ్య జమీను.

(4) భటవర్తి యినాం, కెంకాయతోపుమడి సర్వే నె. 118/9 రు, య 0-65 సెంట్లు పైకి య 0-18 సెంట్లు:- గం. రామిరెడ్డి మడికి తూర్పు, వుత్తరం, సామిరెడ్డిగారి సుబ్బన్నమడికి దక్షణం, ఎ. మునస్వామిమడికి పడమట.

(5) సర్కారుపుంజ మర్రిమడి, సర్వే నె. 88/4 రు, య 1-30 సెంట్లు పైకి య 0-16 సెంట్లు:- గం. మునిరామన్న మడికి తూర్పు, గం. వెంకటప్ప మడికి దక్షణం, గం. రామిరెడ్డి మడికి పడమట, గం. మునిరామన్న మడికి వుత్తరం. యీమధ్య జమీనున్ను, బావిగడ్డపైయున్న చింతచెట్లులో $\frac{1}{4}$ భాగము.

(6) సర్కారుపుంజ, రాళ్ళచేను సర్వే నె. 91/1 రు, య 1-44 సెంట్లు పైకి య 1-00 సెంట్లు:- మునిరామిరెడ్డి జమీనుకు పడమట, వంకకు దక్షణం, సామిరెడ్డిగారి సుబ్బిరెడ్డి జమీనుకు తూర్పు, మునసామిరెడ్డి జమీనుకు వుత్తరము. యీ మధ్య యుండే జమీను.

(7) కరణం యినాం, పుంజ సర్వే నె. 53/2 రు, య 1-79 సెంట్లు పైకి య 0-38 సెంట్లు:- కరణం నంజమ్మ జమీనుకు తూర్పు, పూదర్ల ముద్దప్పరెడ్డి జమీనుకు దక్షణం, గం. వెంకటరెడ్డి జమీనుకు పడమట, గం. రామిరెడ్డి జమీనుకు వుత్తరము. యీ మధ్య యుండే జమీను. యిందులో యుండు చింతచెట్టులో $\frac{1}{4}$ భాగము.

(8) సర్కారుపుంజ, చెర్వువారచేను, సర్వే నె. 85/15 రు, య 0-75 సెంట్లు, పైకి య 0-25 సెంట్లు:- గం. రామిరెడ్డి జమీనుకు తూర్పు - దక్షణం, వెంకట్రెడ్డి కుమార్డు నారాయణరెడ్డిచేనికి పడమట, వుత్తరం ఈమధ్య జమీను.

(9) రెడ్డియినాం పుంజ, సర్వే నె. 52/2 రు, య 0-25 ట్లు } పైకి
(10) డిటో డిటో నె. 52/12 రు, య 0-07 ట్లు }

య 0-25 సెంట్లు:- పూదర్ల నారాయణరెడ్డి జమీనుకు దక్షణం-పడమట-తూర్పు, నంజమ్మ జమీనుకు వుత్తరము. యీ మధ్య జమీను.

(11) పుంజ సర్వే నె. 23/3 రు, య 2-44 సెంట్లు పైకి య 1-25 సెంట్లు:- రాజకాల్వకు దక్షణం, మాదిగ యిండ్లకు తూర్పు, వెన్నా చిన్నవెంకటయ్య జమీనుకు వుత్తరం, చిన్నమునెప్ప జమీనుకు పడమట. యిందులోని ఫలవృక్షములు, బావులు, వగయిరాలు సహా.

E. C. No. 542 of 1964. / 1-1-52 to 15-11-1964 } పై కనిన ఆస్తులు లద్దిగం గ్రామములో యుండే వప్ప రామిరెడ్డికి ప్రతివాది 29-4-58 తేదిన రూ. 500/- లకు 100-కి నెల 1-కి రూ. 1-00 ప్రకారము వడ్డితో వ్రాయించి, యిందుకని మాపుదాయకము వుంచివుండే బాకీ షుమారు రూ. 650/- లకు లోబడి వేలము కావలెను. మతింపు రూ. 500/- లు.

యీలము కావలసిన మొత్తం విస్తీర్ణం:-

1, 2	బటములు తరి	విస్తీర్ణం	య 0-41 ట్లు	6	బటం పుంజ	విస్తీర్ణం	య 1-00 ట్లు
3	డిటో	డిటో	య 0-46 ట్లు	7	డిటో	డిటో	య 0-38 ట్లు
4	డిటో	డిటో	య 0-18 ట్లు	8	డిటో	డిటో	య 0-25 ట్లు
5	డిటో	డిటో	య 0-16 ట్లు	9, 10	డిటో	డిటో	య 0-25 ట్లు
				11	డిటో	డిటో	య 1-25 ట్లు
		—కుల్లా:-	య 1-21 ట్లు			—కుల్లా:-	య 3-13 ట్లు

మొత్తము విస్తీర్ణము:- య 4—34 సెంట్లు.

—ఆర్. సుబ్రహ్మణ్యశాస్త్రి. - వాదివకీలు.

★★ కూనిరాగాలు ★★

(5 వ పేజీ తరువాయి)

ముందుగా:-

"అర్సుపెడితే పండుగ
కూడపెడితే పండుగ"
"ఉన్నప్పుడే కొంతదాచ కేయువారు
లేనపుడు చింతలేక మనగలరు"
"పొదుపుచేయరా!
అదే మనుపునికురా!!"
"ఆదునులోన అంతోయింతో
పదిలపరచరా!!!"

ఇది శివారెడ్డి గ్రీటింగ్సు పద్యం అను కొంటున్నారుకదూ! కాదండీ, కాదు. కలె క్టరు పంపిన నూతనసంవత్సరం గ్రీటింగ్సు. థ్యాంక్సు, కలెక్టరుగారూ! మీ గ్రీటింగ్సు చాల నావెల్‌గా వున్నయ్.

ఈసంవత్సరం గ్రీటింగ్సులో ముఖ్యంగా చెప్పుకోతగింది, కొనియాడతగింది, మెచ్చుకోతగింది, పదిలపర్చుకోతగింది, వాకాడు విద్యాసంస్థల తరపున శ్రీ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి పంపిన గ్రీటింగ్సు చాల గొప్పగా వున్నాయి. 22 సెంటిమీటర్ల పొడవూ, 10 సెంటిమీటర్ల వెడల్పూకలిగి 8 పేజీల అర్టుపేపరు పుస్తకంపై అందంగా, చిత్రంగా గ్రీటింగ్సు ముద్రించిపంపారు. వాకాడు విద్యాసంస్థల నీడల్లో విప్పారిన వదనాలతో కేరింతలు కొడుతున్నట్టుగా వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థుల నవ్వులు కనపడుతూ పేజీ త్రిప్పగానే, 50 సెంటిమీటర్లపొడుగు పేజీలో వేలాది చిన్నారి బాలబాలికలబృందం- భవిష్యత్తులో ఆశా పూరిత జీవితాన్ని అవలోకిస్తున్నట్టుగా- దర్శనమిస్తుంది. మళ్లీ పేజీ త్రిప్పగానే పచ్చ వాతావరణంమధ్య ఆకాశంలో నిలబడ్డ వాకాడు విద్యాసంస్థల రజతోత్సవ చిహ్నిత కీర్తి స్తంభం కనపడుతూవుంది. ఇంత అందంగా, అర్థవంతంగా వచ్చిన గ్రీటింగ్సు చూసినప్పుడు అక్కడ త్వరలోనే వాకకళా శాల అవిర్భవించి, వాకాడు వొక విస్తృత విద్యాసంస్కృతి కేంద్రంగా రూపొందితే ఎంత బాగుణ్ణు అని యెవరికైనా అని పిస్తుంది. అది యీ 65 నూతన సంవత్స రంలోనే సాధ్యమవబోతున్నదనే సంకేత ప్రాయంగాకూడా వుంది.

వాకాడు విద్యాసంస్థల యువనిర్వాహ కుడు శ్రీ జనార్దనరెడ్డి తాళపత్రాలమీద శుభాకాంక్షలు వ్రాసిపంపారు, అందంగా, అదునాతనంగా. సైజులో చిన్నదైనా స్వరూపంలో సుందరంగావుంది.

ఇక సైజులో పెద్దదిగాను, 'అరిస్టాక్రా టిక్' గాను పెళ్లేటి గోపాలకృష్ణారెడ్డిగారి దంపతులు వసుపురంగు అర్టుబోర్డుమీద పంపారు. చలువబద్దరు వస్త్రధారి ప్రైం, చిత్రంగా, నీటుగా కడుకు తనకారునుకూడా అతినున్నగా వుంచుకొనే 'పెలిప్సవాణి' పత్తి నరసింహులు తెల్లటిరాయంచరంగు కార్డుమీద పంపారు. జిల్లాలో కంట్రాక్టు సోదర్లు దండిగానేవున్నా, వొక్క నీలేరు అప్పుడ్దీపుడు, మినగల్లు అల్లూరు రామ రెడ్డిగారొక్కరే జ్ఞాపకంగా పంపారు. మిగతా కంట్రాక్టరువర్యులు అజోలికే వెళ్ళి నట్టు లేదెందువల్లనో!

సినిమా కళాకారుల్లో - వొక్క ఎస్.వి. రంగారావుగారే పంపారు గ్రీటింగ్సు. ఉమర్ ఖయ్యాంరుబాయిత్‌ను, దమ్మిరి పాత్రలు చేస్తున్నట్టుగాసృష్టికర్త జీవరాసు లను సృష్టిస్తున్నట్టుండేభావాన్ని స్ఫురింప జేసేచిత్రాన్ని ముద్రించి, కాలత్వాన్ని తెలిపే ఒక అంగ్లగేయాన్నికూడా వేసి మరీ పంపారు.

మొన్న జరిగిన శాసనమండలి ఎన్ని కల్లో గెల్చిన బాంబాలు పంపకపోయినా ఓడిపోయిన ఇద్దరుమిత్రులు మరువకుండా పంపడం ఆశ్చర్యంగానేవుంది. పట్టభద్రుల స్థానంలో నిలిచి ఓడిపోయినా మనజిల్లా గ్రాడ్యుయేట్ల హృదయాలను తన దీక్షైన వ్యక్తిత్వంతో అకట్టుకొన్న డి. శ్రీకృష్ణగారు హైద్రాబాద్‌నుంచి పంపారు గ్రీటింగ్సు; టీచర్సు తరపుననిల్చి సింగరాజుతో వోడి పోయిన సాత్వికుడు, అమాయకుడు అయిన శ్రీ కమలనాదజ వల్లి ఇజాల్యాండ్ కవరులో సైపుచేసి మరీ పంపారు. ఐతే తిరుపతి విశ్వవిద్యాలయంలో వుంటున్నారు గనుక తిరుపతి దేవునిపై తనకున్న భక్తిని కాస్త రంగరించి మరీ పంపారు.

ఇక అధికారవర్గం: క్షయాసుపత్రి సూపరింటెండెంట్, సేవాభావాన్ని గుర్తె రిగి సహజసౌమ్యశీలిగావుండే కలువగోలు డాక్టరు శ్రీ ఎ. రామచంద్రారెడ్డి సర కంగా పంపారు. స్పెషల్ డిప్యూటీ కాసి ల్దారు శ్రీ పి. వి. సుబ్బారెడ్డి, సెకండ్ క్లాస్‌మేజిస్ట్రేటు, మా నెయిబర్ శ్రీ పి. వెంక టేశ్వరరావు సాదారంగుకార్డులలో నూటిగా పంపారు. జిల్లాలో చాలమంది హెడ్‌మాస్టర్లున్నా ఒక్క చినచెరుకూరు హెడ్మాస్టరు, మేఘగంభీరస్వరకారులు, శ్రీ ఎ. మల్లికార్జునయ్యగారొక్కరికే గ్రీటింగ్సుపంపే అల వాటున్నట్లున్నది.

నెల్లూరు మాంసాహార ప్రియులకు నరి కొత్త మజిలీగావున్న హోటల్ మంజు గారు సాదాగా గ్రీటింగ్సు కార్డుపంపారు. కొత్తకరుకు కాదుగదా!

ఇక అంధ్రాబ్యాంకువారిది అందంగా అర్టుపేపరులోవున్నా వారిది గజిబిజిగా చిన్న క్యాలెండరు, తెలవులపట్టికనుకూడా ముద్రించి మచ్చి పర్సన్‌గా పంపారు.

అమెరికా ఇజావర్ మేషజ సర్విన్ కార్యా లయంవారు దక్షిణాది భాషాసంచికల సంపాదకులన్యదస్మారీలతో ఒక గ్రీటింగ్సు పంపారు. ఈ ప్రచార అచారాలను చక్క గానే పాటించే సోవియట్ భూమివారెందు వల్లనో యింకా పంపినట్టులేదు.

అఖరుగా మా గూడూరు విలేఖరి కుమా రుడు, వి. అర్. కాలేజి విద్యార్థి, మరియు శిష్యప్రాయుడూ వొక గ్రీటింగ్సుకార్డు పంపాడు భక్తిగా. ఇవీ మాకు చేరిన గ్రీటింగ్సు కార్డులు. ఇంకా పోస్టులో చేర కుండావుండేవీ, ఫోనులో చెప్పినవీ లేక పోలేదనుకోండి. ఒక పెద్దవ్యక్తి మాకు గ్రీటింగ్సు నేరుగా తెలుపుటకు సంకోచించి కాపోలు టెలిఫోనులో పలుకరించి ఉత్సాహజనకంగా శుభాకాంక్షలంద చేసారు. అవ్యాజమైన వారి అభిమానం విలువ యింత అంత అని చెప్పలేము. వారందరికీ ఇవే మా ప్రత్యభివందనలు.

ఇంతకూ యీ గ్రీటింగ్సునుగురించి నేనెందుకు యింత విపులంగా వ్రాయాల్సి వచ్చిందంటే - యిదొక పచ్చి అచారమే అయినా-మనలో జన్మదినాలు జరుపు కోవడం, శుభాకాంక్షలు తెల్పుకోవడం వొక సంప్రదాయంగా నిలిచివున్నట్టులేదు. తద్దినాలుమాత్రం విధిగా జరుపుకొంటారు గాని వీటిని మనవారెందువల్లజరుపుకోరా? అని నాకో అనుమానం. జీవితాన్ని ప్రేమించ డమనేదానికి ఇది ఒక చిన్న సంకేతంగా, స్నేహసంపదను గౌరవించే చిన్న వ్యక్తి యుగా దీనిని నేనభిమానిస్తానని చెప్పడం కోసమే.

* * *

మంత్రులు నెల్లూరొచ్చారంటే వెలికపాముసైజుపూలమాలలనుంచి పీనుగు తొండంసైజు మాలలదాకా వేయబడుతూ, వొక్క నెల్లూరులోనేగాకుండా అటు దగ్గ రలోవున్న మ్యునిసిపాలిటీలో కూడా పూలదండ లకు కొంత గిరాకీ పెరిగిపోతున్న యీ రోజుల్లో -- మంత్రికి గుమాస్తాల పూల మాలలా? -- అనేమాటకు అర్థమేమయినా వుందా అని మీరు అడుగుతున్నారుగదూ! గుమాస్తాలకబ్బుతోతెచ్చిన పూలమాలలతో మంత్రులమెడలను అలంకరింపజేసే ఔచి త్యం మననాయకులకు ప్రాప్తించడమేమిటి, లోకజ్ఞానకేమయినా మతి చలించిందా యేమిటని అనుమానం ప్రకటిస్తున్నారు గదూ?

కాని ఈ నేనుచెప్పబోయేవార్తమాత్రం నిజం, అక్షరాలా నిజం! జనవరి 1 తేది రివెన్యూమంత్రి నూకల రామచంద్రారెడ్డి గారు నెల్లూరు వచ్చినవిషయం మీకెల్లరు యెరిగినదేగదా! అట్లనే ప్రతియేడూ జన వరి 1 నాడు చిన్నగుమాస్తాంమొదలు పెద్ద గుమాస్తాలదాక అందరూకల్సి కలెక్టరు లాంటిముఖ్యఅధికారులను, అధికార నాయ కులనుకల్సి పూలమాలలువేసి, ఆపిల్ పండ్లో, ఆరంజిపండ్లో సమర్పించి నూతన సంవత్సర భారాన్ని వదిలించికో చూసు కొనే అచారం మనకు బ్రిటిష్‌వారినుండి సంక్రమించింది.

ఆరోజు జి. వ. గుమాస్తాలంతా జి. వ. ఛే. యింటికెళ్లి వరసపెట్టి పూలమాలలు వేశారు. పూలమాలలన్నీ గుట్టదయి- వేసే వారు వేస్తుంటే, ఛే. గారి మెడవంగి పోతూ తీసేస్తుంటే- ఈపూలమాలగుట్టల్ని యేంచేద్దామా అనే అలోచన వారికి రావ డం సహజమేగదా! వెంటనే రెవిన్యూ మంత్రి రైలు దిగబోతున్నారని స్ఫురించ డమూ సహజమేగదా! అంతే గుమాస్తాలు కొనుక్కొచ్చి వేసిన పూలమాలలన్నీ గుట్టుగా నెల్లూరు రైలుస్టేషనుకు ఎగుమతి అయి, ఒక్కనిమిషం వేమారిచూచేటప్ప టికి, ఆ మాలలన్నీ మంత్రిగారిమెడకెక్కి వున్నాయి! పొదుపునుగూర్చి అందరూ వుపన్యాసాలు ధంచుతారు; మన జి. వ. పొదుపుచేసి చూపిందంటే, అభినంద నీయమేగదా!

స్వాతంత్ర్యం వచ్చినా, ఈ జనవరి 1 నాడు పూల, ఫల, వస్త్రాదులతో అధి కారులను, అధికారనాయకులను దర్శించే సంప్రదాయం యిప్పట్లోపోదా? ఆ సంప్ర దాయాన్ని పాటిస్తూ పవిత్రమైన పూల, ఫల, వస్త్రాదులను అగౌరవపర్చడమా? అనిమాత్రమేఅడుగుతున్నానునేను. అంతే.

ఈ వారం విశేషాలు


(2 వ పేజీ తరువాయి)

చెప్పకపోతే వారిస్థితి యేంకావాలి? వారు మాత్రం మనుషులుకారా? వారుచేసేది వుద్యోగాలుకావా? అని మరికొందరు వాది స్తున్నారు. ఎవరివాదాలు వారివి. ప్రభుత్వం దారి ప్రభుత్వానిదిగదా అని మరికొంద రంటున్నారు.

* * *

కొండనుత్రవ్వి యెలుకను పట్టినట్టు న్నారు మన కేంద్రమంత్రివర్గ వుపసంఘం నభ్యులు! అసలు వారు జరుపుతున్న తతం గంవల్లనే బాగాఅర్థమైంది వారిదోరణి, వారివ్యవహారం. లేకుంటే ఒరిస్సా జంట నాయకులపై వచ్చిన ఆరోపణలపై ఆ మంత్రివర్గసంఘంవారి అభిప్రాయం ఏమిటో తెలుసా? ఆ, యేదో పరిపాలనా వ్యవహారమైనలోపాలు కొన్నివున్నా, వ్యక్తిగతమైన అవినీతి దుశ్చర్యలులేవు పొమ్మన్నారట. పాపం నందాగారు దీనిపై యింకా యేదో రిపోర్టు ప్రధానికిస్తారట! ప్రధాని వీటన్నిటిపై యేదో నిర్ణయం యివ్వాలిమరి. ఈ దుర్గపూర్ కాంగ్రెస్ సమావేశంలో దీనిపై చర్చ జరుగుతుం దేమొ.

నాయకులంతా ఇప్పుడు దుర్గపూర్ చేరుకున్నారు, కాంగ్రెస్ మహాసభ సమా వేశాలకు.



(5 వ పేజీ తరువాయి)

పదిహేనురోజులనుండి పూర్తిగాలేరు. అందో ళనకరంగావున్న అహారపరిస్థితిని కలెక్టరు, ఆర్. డి. ఓ. గార్ల దృష్టికితెస్తూ పంచా యితీ అధ్యక్షుడు తంతులిచ్చారు. వెంటనే బియ్యంరాకపోతే, పరిస్థితి భగ్గుమంటుంది!

* * *

శ్రీ వర్మా వెంకయ్యనాయుడు గారి అధ్యక్షతన జరిగిన సమితి సర్వసభ్య సమావేశం బడ్జెటును ఆమోదించింది.

కోడిగుంపలలో ప్రస్తుతంవున్న ఆస్పత్రి స్థానే, రూరల్ డిస్పెన్సరీని ఏర్పాటుచేయా లనే తీర్మానం ఓటింగువరకువచ్చింది. అను కూలంగా 28 ఓట్లు, ప్రతికూలంగా 8 ఓట్లు వచ్చి, తీర్మానం నెగ్గింది.

ఉన్నఆస్పత్రిని పూడ్చేరికి, ఇంకో దాన్ని నెలకొల్పవలసిన అవసరం ఏమిటా అని; ఈ తీర్మానం ఓటింగువరకు ఎందుకు వచ్చిందా అని విచారిస్తే; వున్నఆస్పత్రిని తీసివేసినందువల్ల సమితిమీద వ్యయభారం పోతుందని, ఆ గ్రామప్రజలకుకూడా వైద్య సౌకర్యం తగ్గుతుందని; పెట్టబోయే ఆస్పత్రి వ్యయాన్ని జిల్లా పరిషత్తు భరిస్తుందని; తమకు అన్యాయం జరుగుతుందికాబట్టి ఆ గ్రామ ప్రెసిడెంటు, మరికొందరు ఆతీర్మా నాన్ని వ్యతిరేకించారని తెలిసింది. అద నపు సౌకర్యం చేకూర్చడందలు, వున్న వసతినికూడా తీసివేస్తామంటే అడ్డపెట్ట డం అన్యాయమేమో కాదేమో! —ఒ.వి.

ఈ తరుణం మీదే కావచ్చునని యత్నింపుడు!

నూతన సంవత్సర తొలికానుక!! అపూర్వ అవకాశము!!

ఈ తరుణము మీదేనని యత్నింపుడు !!

1013 బహుమతుల గ్యారంటీ నగదు మొత్తం రు. 4,47,535 లు.

బారాబతి రాఫిల్

10-వ "డ్రా" 21-2-1965 తేది.

టిక్కెట్టు ఒకటి రూ. 1/- — 18 టిక్కెట్లు రూ. 12/-

2 (రెండు) మొదటి ప్రైజులు ఒక్కొక్కటి రూ. 1,10,000/- చొప్పున.

3 (మూడు) రెండవ ప్రైజులు ఒక్కొక్కటి రూ. 27,500/- లు చొప్పున.

3 (మూడు) మూడవప్రైజులు ఒక్కొక్కటి రూ. 13,750/- లు చొప్పున

ఇవిగాక ఇంకనూ రూ. 5,500/- లు మొదలు కనీసము రూ. 55/- లు వరకు వివిధ తరగతుల గ్యారంటీ ప్రైజులు పొందు అవకాశములు గలవు.

ఏజంట్లకు (వసూలుచేయు వారలకు) గొప్ప అవకాశములు.

ఆకర్షణీయమైన కమీషన్ - తమద్వారా ప్రైజులు.

పొందిన బహుమతులకు పొందగల అవకాశములుగలవు.

వివరములకు - ఆథరైజ్డ్ డిస్ట్రిబ్యూటరు - Code No. 123.

N. V. ఆచారి - "శ్రీనివాస్‌టుస్ట్"

[బొగ్గుపోలు దక్షిణపుగేటు ఎదుట]

ట్రంకురోడ్డు — నెల్లూరు.

**** త్వరలో ****

నిర్మల

DELUXE

కాఫీపొడి

అసలు నీలగిరి గుండు కాఫీగింజలతో తయారుచేయబడును.

Edited, printed and published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nelore. (A P)